: fb.com/vaartha
epaper.vaartha.com
WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

రాజమహేంద్రవరం
14-3-2023
మంగళవారం
సంపుటి : 29
సంచిక : 42,
పేజీలు : 12
వెల : 6.50

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

తెలుగు పాట ఖ్యాతి ఖండాంతరాలను దాటింది. కళలకు ఎల్లలు లేవని నిరూపించింది. ఆర్ఆర్ఆర్‌లోని 'నాటు నాటు' పాటకు ఆస్కార్ పురస్కారం భారతీయ చలన చిత్ర చరిత్రలో సరికొత్త అధ్యాయం. 95వ ఆస్కార్ పురస్కారానికి మొత్తం ఐదు పాటలు నామినేట్ కాగా, వాటిలో నాటు నాటు పాట మాత్రమే ఎంపిక కావడం ఒక విశేషమైతే, ఈ అత్యున్నత అవార్డు మరో భారతీయ డాక్యుమెంటరీ చిత్రానికి కూడా లభించడం మరో విశేషం.




తెలుగు పాట ఇప్పుడు ప్రపంచవ్యాప్తమైంది.
-రాష్ట్రపతి ద్రౌపది ముర్ము


ప్రతిష్టాత్మక గౌరవం అందుకున్న ఆర్ఆర్ఆర్ టీమ్‌కు అభినందనలు.
-ప్రధాని నరేంద్ర మోడీ


తెలుగుపాటకు అంతర్జాతీయ గుర్తింపుతో మనసు ఉప్పొంగిపోతోంది
-ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి

ఈ విజయం ఆర్ఆర్ఆర్ చిత్రానికే కాదు.. మొత్తం దేశానికి లభించిన అరుదైన గౌరవం.
-రాజమౌళి







# తెలుగు పాటకు పట్టాభిషేకం

## ఆస్కార్ అందుకున్న 'నాటు.. నాటు'

ప్రపంచ గౌరవం సాధించిన 'ఆర్ఆర్ఆర్'

లాస్‌ఏంజెల్స్‌లోని డాల్బీ వేదికపై ఆనందడోలికల్లో రాజమౌళి, కీరవాణి, చంద్రబోస్ ఎన్టీఆర్, రామ్‌చరణ్

కోట్లాది అభిమానుల జేజేలు అందుకున్న ట్రిబుల్ఆర్ టీమ్

'ది ఎలిఫెంట్ విష్పరర్స్' డ్యాక్యుమెంటరీ చిత్రానికీ ఆస్కార్

అభినందనలు తెలిపిన ప్రధాని, సిఎంలు కెసిఆర్, జగన్ ఇతర ప్రముఖులు

మరికొన్ని వార్తలు 2,5 పేజీల్లో

**లాస్‌ఏంజెల్స్, మార్చి 13:** ప్రపంచం మొత్తం యావత్తుఎదురుచూసిన ఆస్కార్ అవార్డుల వేడుక అట్టహాసంగా కొనసాగింది. లాస్‌ఏంజెల్స్‌లోని డాల్బీ థియేటర్స్‌లో సోమవారం ఉదయం ఐదున్నర గంటలకు ప్రారంభం అయిన ఈ వేడుకల్లో ఆర్ఆర్ ఆర్ చిత్రం పాట నాటునాటు ఇపుడు విశ్వవ్యాప్తం అయింది. అందరి ఆశలు అంచనాలకు తగినట్లుగానే ఆర్ఆర్ఆర్ ఆస్కార్ విజేతగా నిలిచింది. ఒరిజినల్ సాంగ్‌కేటగిరీలో నాటునాటు పాటకు ఈ అవార్డు రావడంపై సర్వత్రా హర్షం వ్యక్తం అయింది. ఎనిమిది దశాబ్దాలు దాటిన తెలుగు సినీ చరిత్రలో ఇప్పటివరకూ ఏ తెలుగు సినిమాకు రాని ప్రపంచస్థాయి గుర్తింపు ఇది. దీనిపై యావత్ తెలుగుప్రజలు సంతోషం వ్యక్తంచేసారు. ఆర్ఆర్ఆర్ టీమ్‌కి అభిమానులతోపాటు సినీ సెలబ్రిటీలు రాజకీయ నాయకులు అభినందనలు తెలిపారు. ఆస్కార్ అవార్డు ఫస్ట్ ఇండియన్ ఫీచర్‌ఫిలిమ్‌కూడా ఆర్ఆర్ఆర్ కావడమే విశేషం. ఒరిజినల్‌సాంగ్‌కేటగిరీలో ఆర్ఆర్ఆర్ పాటకు అవార్డు దక్కింది. పాటకు సంగీతం అందించిన కీరవాణి, పాటను రాసిన రచయిత చంద్రబోస్ స్టేజ్ ఎక్కి అవార్డును అందుకున్నారు. స్టేజిపై కీరవాణి యావత్‌భారత అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. 95వ అకాడమీ అవార్డుల్లో ఒరిజినల్ సాంగ్ కేటగిరీలో 81 పాటలు పోటీపడ్డాయి. అందులో 15 పాటలను క్రోడీకరించారు. వాటినుంచి ఐదు పాటలను నామినేట్‌చేసారు. ఫిక్షనల్ పీరియాడిక్ మూవీగా ≫2


# వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ చర్యలు


ముస్లిం మత పెద్దలతో సిఎం జగన్

ముస్లిం ఖాజీల పదవీకాలం పదేళ్లు పొడిగింపు

విజయవాడలో హౌజ్‌హౌస్ నిర్మాణం: సిఎం జగన్

**విజయవాడ,మార్చి13,ప్రభాతవార్తప్రతినిధి:** వక్ఫ్‌బోర్డు ఆస్తులను రక్షించే దిశగా పటిష్టమైన కార్యచరణను చేపడుతున్నట్లు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. విజయవాడలో హాజ్‌హౌస్‌ను నిర్మించాలన్న ముస్లిము మత పెద్దల విజ్ఞప్తి మేరకు అందుకు అనుగుణంగా చర్యలను చేపడుతున్నట్లు తెలిపారు. ఇందుకు అవసరమైన స్థల సేకరణకు అధికారులకు ఆదేశాలిచ్చినట్లు తెలిపారు. ముస్లిం ఖాజీల పదవి కాలాన్ని మూడేళ్ల నుంచి 10 ఏళ్లకు పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి జగన్ ప్రకటించారు. కర్నూలులో ఉర్దూ విశ్వవిద్యాలయాల భవనాలను వేగవంతంగా పూర్తి చేస్తామని స్పష్టం చేసారు. సయ్యద్ కార్పొరేషన్ ఏర్పాటుకు ఆమోదించామన్నారు. సోమవారం తన వ్యక్తిగత కార్యాలయంలో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి హాజరైన ముస్లిం సంఘాల ప్రతినిధులతో సిఎం జగన్ సమావేశమయ్యారు., ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకుని వెళ్లారు. వక్ఫ్‌బోర్డు ఆస్తులు అన్యాక్రాంతమవుతున్న విషయాన్ని సిఎం దృష్టిలో వారుపెట్టారు. వక్ఫ్‌బోర్డు ఆస్తుల పరిరక్షణ, మదరసాలలో విద్యావాలంటీర్ల జీతాల చెల్లింపు, ముస్లింల అభ్యున్నతికి సలహదారుల నియామకం వంటి అంశాలను వారు సీఎం జగన్‌కు తెలిపారు. కడపలో అసంపూర్తిగా ఉన్న హౌజ్ నిర్మాణం చేపట్టాలని సిఎం జగన్ ముస్లిమ్ మత పెద్దల విజ్ఞప్తి మేరకు ఆదేశించారు. అన్ని మతాల భూముల ఆస్తులు పరిరక్షణకు జిల్లా స్థాయిలో ప్రత్యేక కమిటీని ≫2



# నేటినుండి అసెంబ్లీ

సమావేశాలకు ముందు మంత్రి మండలి భేటీ

తొలిరోజే గవర్నర్ ప్రసంగం

**విజయవాడ,మార్చి13, ,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి అసెంబ్లీ సమావేశాలు నేటినుంచి జరుగునున్నాయి. సభ ప్రారంభం రోజునే ఉదయం 10గంటల ప్రాంతంలో ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ అహ్మద్ నజీర్ ప్రసంగిస్తారు. ఆమరుసటి రోజు నుంచి వివిధ బిల్లులపై చర్చలు జరుగుతాయి, మార్చి17వ తేదిన ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. దాదాపు రూ. 2.60 లక్షల కోట్లతో రాష్ట్ర బడ్జెట్ ఉండే అవకాశముందని సమాచారం. ఇప్పటికే బడ్జెట్‌పై అన్ని శాఖ కసరత్తు దాదాపు పూర్తియింది. ఈ పర్యాయం బడ్జెట్‌లో విద్య, వైద్యరంగాలకు ఈ బడ్జెట్లో అధిక ప్రాధాన్యమివ్వాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. వ్యవసాయం, పాడి పరిశ్రమపై దృష్టి పెడుతున్నట్లు అధికార వర్గాల సమాచారం. ఈ సమావేశాల్లో బడ్జెట్‌పైనే కాకుండా కొన్ని అంశాలపైనా ప్రభుత్వం దృష్టి సారించింది. కొన్ని ముఖ్య ≫2

# ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్

**విజయవాడ,మార్చి13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎంఎల్‌సీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఒక్కటి, రెండు చోట్ల తప్పించి పోలింగ్ ప్రశాంతంగా ముగిసినట్లు పోలీసులు చెప్పుకుని వస్తే, అధికార పార్టీ ఈ ఎన్నికల్లో భారీగా అక్రమాలకు పాల్పడిందని విపక్షాలు ఆరోపించాయి. టిడిపి నేత చంద్రబాబు ఏకంగా ఎన్నికల జరిగిన తీరు అక్రమాలపై ఎన్నికల కమీషనర్‌కు లేఖ రాసారు. అయితే అనేక ప్రాంతాల్లో టిడిపి, వామపక్షాలు ఉద్దేశపూర్వకంగా గొడవలు సృష్టించినట్లు అధికార పార్టీ నేతలు ఆరోపించారు. ఎపిలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ మూడు గ్రాడ్యుయేట్, రెండు ఉపాధ్యాయ, నాలుగు స్థానిక సంస్థల నియోజక వర్గాల నుంచి జరిగింది. సోమవారం రాష్ట్రంలో మొత్తం తొమ్మిది ఎమ్మెల్సీ స్థానాలకు సంబంధించి 1,538 పోలింగ్ స్లేషన్లులో పోలింగ్ జరిగింది. మొత్తం 10,59,420 మంది ఓటర్లుగా ఉన్నారు. లభించిన సమాచారాన్ని అనుసరించి పట్టభద్రుల నియోజకవర్గాల్లో పోలింగ్ మందకొండిగా సాగింది. మొత్తం తొమ్మిది నియోజకవర్గాల్లో కడపటి సమాచారాన్ని అనుసరించి 70శాతానికిపైగా పోలింగ్ జరిగింది.

శ్రీకాకుళం - విజయనగరం - విశాఖపట్టణం, ప్రకాశం- నెల్లూరు- చిత్తూరు, కడప- అనంతపురం- కర్నూల్ మూడు పట్టభద్రుల నియోజకవర్గ స్థానాలకు, ప్రకాశం- నెల్లూరు- చిత్తూరు, కడప- అనంతపురం - కర్నూలు రెండు ఉపాధ్యాయ నియోజకవర్గ స్థానాలకు, శ్రీకాకుళం, పశ్చిమ గోదావరి, కర్నూలు స్థానిక సంస్థల నియోజకవర్గ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. అనంతపురం, కడప, నెల్లూరు. తూర్పుగోదావరి, చిత్తూరు స్థానిక సంస్థల నియోజకవర్గ స్థానాలకు అధికార వైకాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఎదురుగా ఎవ్వరు పోటీ చేయకపోవడంతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, మొత్తం రేపు ఎన్నికలు జరిగే మొత్తం 9 స్థానాల్లో మూడు పట్టభద్రుల స్థానాలకు 1,172 పోలింగ్ స్టేషన్లు, 2 ఉపాధ్యాయ ≫2



# గవర్నర్‌తో పవన్ భేటీ

## తమ పార్టీ విధానాలను గవర్నర్‌కు వివరించిన జనసేన అధినేత

**విజయవాడ, మార్చి 13, ప్రభాతవార్త:** గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను జెఎస్పీ నేత పవన్ కల్యాణ్ సోమవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. జనసేన పార్టీ కార్యాలయం నుంచి బయలు దేరిన పవన్ కల్యాణ్ రాజ్‌భవన్‌కు చేరుకున్నారు. ముందుగా గవర్నర్‌ను కలుసుకునేందుకు అనుమతి తీసుకున్న పవన్‌కు రాజ్‌భవన్‌లో సిబ్బంది సాదర స్వాగతం పలికారు. పవన్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో కొద్ది సేపు భేటీ అయ్యారు. రాష్ట్ర గవర్నర్‌గా ఆయన దేశ అత్యున్నత న్యాయస్థానం న్యాయమూర్తిగా పనిచేసిన అనంతరం రావడం ఆనందదాయకమని పవన్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను అభినందించారు. తమ పార్టీ నేపథ్యం, ఆలోచనా విధానాలు తదితరంశాలను పవన్ ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నశీర్‌కు వివరించారు. వర్తమాన రాజకీయాలు, రాష్ట్ర పరిస్థితులు, తాజా పరిణామాలపై పవన్ గవర్నర్‌తో చర్చించారు. పవన్‌తో కలిసి జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జి గవర్నర్‌ను కలుసుకున్నారు. గవర్నర్‌ను కలిసిన అనంతరం పవన్ తిరిగి తన పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. ఆయన అక్కడ పార్టీ ముఖ్యనేతలు, కార్యకర్తలతో పలు అంశాలపై మాట్లాడారు.

**నేడు మచిలీపట్టణంలో జనసేన పార్టీ 10వ ఆవిర్భావసభ**

జనసేన పార్టీ ఆవిర్భావ సభ ఈ నెల 14న మచిలీపట్టణంలో జరుగుతుంది. ఈ సభకు విజయవాడ నుంచి పవన్‌కల్యాణ్ తన రాజకీయ ప్రచార యాత్ర కోసం సిద్ధం చేసుకున్న వారాహి వాహనంపై తొలిసారిగా బందరు చేరుకుంటారు. ఇందుకోసం జెఎస్పీ రూపొందించిన రూట్‌మ్యాప్‌కు పోలీసులు కొద్దిపాటి మార్పులతో అనుమతినిచ్చారు. ఇక మచిలీపట్టణంలో జనసేన ఆవిర్భావసభకు అనుమతి ఉందని, సభకు ర్యాలీలుగా, ఇతరత్రా హంగామాలు చేసేందుకుఅనుమతి లేదని ≫2

# అవినాష్ అరెస్టుపై సర్వత్రా ఉత్కంఠ

సునీతారెడ్డి వేసిన ఇంప్లీడ్ పిటీషన్‌పై హైకోర్టులో ముగిసిన వాదనలు

నేడు తీర్పు వెలువడే అవకాశం

**కడప క్రైం, మార్చి 13, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వైఎస్. వివేకా హత్య కేసులో మొదటి నుంచి కుట్ర, సూత్రదారులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న కడప ఎంపి అవినాష్‌రెడ్డి అరెస్టు విషయంలో జిల్లాలో ఉత్కంఠ నెలకొంది. ఆయన్ను సిబిఐ అధికారులు అరెస్టు చేస్తారా లేక సాక్షిగా పరిగణిస్తారా అన్న అంశంపై పలు రకాల ఆరోపణలు, విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కేసులో ఎంపీ అవినాష్‌రెడ్డి, ఆయన తండ్రి భాస్కర్‌రెడ్డిలను మొదటి నుంచి సిబిఐ కుట్రదారులుగా ఆరోపిస్తూ తమ విచారణను కొనసాగించింది. ఇప్పటికే సునీల్‌యాదవ్‌తో పాటు గజ్జల ఉమాశంకర్‌రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి, ఎర్రగంగిరెడ్డి, దస్తగిరిలను నిందితులుగా పరిగణించిన సిబిఐ తాజాగా కేసు తుది దశకు తీసుకొచ్చే తరుణంలో అవినాష్‌రెడ్డిని, ఆయన తండ్రిని విచా ≫2




| అందవలసిన మొత్తం ప్రీమియం | ఆలస్య రుసుములో రాయితీ శాతం | గరిష్ఠ రాయితీ పరిమితి |
|---|---|---|
| ₹1,00,000 వరకు | 25% | ₹2,500 |
| ₹1,00,001 నుంచి ₹3,00,000 వరకు | 25% | ₹3,000 |
| ₹3,00,001 మరియు అంతకు మించి | 30% | ₹3,500 |

*ప్లాన్ షరతుల ప్రకారం, పాలిసీలను మొదటి చెల్లించని ప్రీమియం తేదీనుండి, 5 ఏళ్ళలోగా పునరుద్ధరించుకోవచ్చు

ప్రత్యేకమైన ఆఫర్: ఈ క్యాంపెయిన్‌లో పునరుద్ధరించబడిన అన్ని అర్హతగల NACH మరియు బిల్ పే రిజిస్టర్డ్ పాలిసీలపైన ₹5.00 (GST మినహాయించుకుని)ల ఫ్లాట్ రేటుగా లేటు ఫీజు విధించబడుతుంది.

కనెక్ట్ అయి ఉండండి. ఎల్ఐసితో మీ మొబైల్ నంబర్, ఈమెయిల్ ఐడి మరియు ప్యాన్ వివరాలను అప్ డేట్ చేసుకోండి.

డౌన్‌లోడ్ చేసుకోండి ఎల్ఐసి మొబైల్ యాప్ 'ఎల్ఐసి డిజిటల్'
కాల్ సెంటర్ సర్వీసు (022) 6827 6827
సందర్శించండి: licindia.in
8976862090 'Hi' చెప్పండి
వివరాలకై, మీ ఏజెంటుని/ దగ్గరలో ఉన్న ఎల్ఐసి బ్రాంచిని సంప్రదించండి లేదా మీ నగరం పేరుని 56767474కి SMS చెయ్యండి.
LIC India Forever IRDAI Regn No.: 512
నకిలీ ఫోన్ కాల్స్ మరియు కల్పితమైన/మోసంతోకూడిన ఆఫర్ల గురించి జాగ్రత్తగా ఉండండి.
Azadi Ka Amrit Mahotsav
LIC
లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
LIFE INSURANCE CORPORATION OF INDIA
ప్రతి క్షణం మీకు తోడుగా
LIC/M1/2022-23/28/Tel

# మా సంతోషానికి అవధుల్లేవు..


ఈ అవార్డు మొత్తం భారత దేశానికే గుర్తింపు!

జూనియర్ ఎన్టీఆర్, రామ్‌చరణ్



లాస్‌ఏంజెల్స్‌లో రాజమౌళి, ఎన్టీఆర్, రామ్‌చరణ్ తదితరులు

**లాస్‌ఏంజెల్స్,మార్చి 13:** ఎస్ఎస్ రాజమౌళి తెరకెక్కించిన ట్రిపుల్ ఆర్ చిత్రంలోని నాటునాటు పాటకు ఆస్కార్ రావడంతో ఇపుడు ఆపాట ప్రపంచదేశాల్లో మారుమోగుతోంది. అవార్డుల ప్రధానోత్సవానికి హాజరయిన ఆ చిత్రంలోని హీరో జూనియర్ ఎన్టీరామారావు మాట్లాడుతూ సంతోషంతో తనకు మాటలు రావడంలేదన్నాడు. కేవలం విజయం మాత్రమేకాదని, ఆర్ఆర్ఆర్ చిత్రానికే కాదని, మొత్తం భారత దేశానికి లభించిన అరుదైన గౌరవమని పేర్కొన్నారు. ఇది కేవలం ఆరంభం మాత్రమేనని భవిష్యత్తులోభారతీయ సినిమా మరింత దూరం వెళ్లగలదని ఆయన ఆకాంక్షించారు. కీరవాణి, చంద్రబోస్‌లకు ఈసందర్భంగా జూనియర్ ఎన్టీఆర్ అభినందనలు తెలిపారు. అలాగే డాక్యుమెంటరీ ఫిలిం యూనిట్ కీర్తి గోన్సాల్వెజ్ ఇతర బృందానికి ఆయన అభినందనలు తెలిపారు. ఆర్ఆర్ఆర్‌నటుడు రామ్‌చరణ్ కూడా తాను పాల్గొన్న పాటకు అవార్డు రావడంపై హర్షం ప్రకటించారు. ఇందుకు ఆర్ఆర్ఆర్ టీమ్‌ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మా టీమ్ విజయం సాధించిందని, భారతీయ సినిమాగా ఆస్కార్ గెలిచామని భారత దేశం మొత్తానికి ఈ ఆస్కార్ వర్తిస్తుందని ఆయన పేర్కొన్నారు. మాజీవితాల్లోట్రిపుల్ ఆర్ సినిమా అత్యంత ప్రత్యేకమైనదని, అలాగే భారతీయ చలనచిత్రరంగంలోకూడా ప్రత్యేకతను సంతరించుకున్నదన్నారు. చలనచిత్రరంగంలో కోహినూర్ వజ్రం లాంటివారు ఎస్ఎస్ రాజమౌళి, ఎంఎంకీరవాణిలని వారి కృషివల్లనే ఆస్కార్‌కు తెలుగు చలనచిత్రం చేరువ అయిందన్నారు.




సోమవారం లాస్‌ఏంజెల్స్‌లోని డాల్బీ థియేటర్‌లో ఆస్కార్ వేదికపై నాటునాటు పాట ఆలపిస్తున్న దృశ్యం

# తెలుగు పాటకు పట్టాభిషేకం

≫ రాజమౌళి దర్శకత్వంలోరూపొందిన ఆర్ఆర్ఆర్ సినిమాలోని నాటునాటు పాటలో ఎన్టీఆర్, రామ్‌చరణ్‌కలిసి డాన్స్‌చేయడం విశేషం. ఈ పాటను రాజమౌళి 17 రోజులపాటు చిత్రీకరించారు. వారంరోజులపాటు పాటను నృత్యదర్శకుడు ప్రేమ్‌రక్షిత్ రిహార్సల్స్ చేయించిన తర్వాత షూట్‌చేసారు. 150 మంది నర్తకులు, 200 మంది యూనిట్ సభ్యులతో ఈ పాట చిత్రీకరణ అంతా సందడిగా సాగింది. కీరవాణి సంగీత సార్థ్యం వహించిన ఈపాటను చంద్రబోస్ రాయగా రాహుల్‌సిప్లిగంజ్, కాలభైరవలు పాడిన సంగతి తెలిసిందే.

**ఆస్కార్ అవార్డు పొందిన భారత డాక్యుమెంటరీ**

ఆస్కార్ 95వ అవార్డుల ప్రధానోత్సవంలో భారతీయ చిత్రం తొలి అవార్డును సొంతంచేసుకుంది. బెస్ట్ డాక్యుమెంటరీ షార్ట్‌ఫిలిమ్‌విభాగంలో భారత్‌నుంచి నామినేట్ అయిన ది ఎలిఫెంట్ విస్పరర్స్ ఆస్కార్‌ను దక్కించుకుంది. ఈ మేరకు దర్శకురాలు కార్తికి గోన్సాల్వెజ్, నిర్మాత గునీత్ మోగ్నలు అవార్డులు అందుకున్నారు. తమ శ్రమను గుర్తించి ప్రతిష్ఠాత్మక అవార్డును అందించిన అకాడమీబృందానికి ధన్యవాదాలుచెప్పారు. ఈడార్యుమెంటరి ఒటిటి నెట్‌ఫ్లిక్స్‌లో ప్రసారం అవుతోంది. రఘు, అమ్ము అనే రెండు అనాథ ఏనుగు పిల్లలు వాటిని ఆదరించిన దంపతుల కథను చిత్రంగామలిచారు. 42 నిమిషాల నిడిఉన్న ఈచిత్రం కనిపించేది ఇద్దరు వ్యక్తులు, రెండు ఏనుగు పిల్లలే. కానీ దీనికోసం 450 గంటల ఫుటేజిని చిత్రీకరించి ప్రపంచం దృష్టిని ఆకర్షించి నేడు ఆస్కార్ వేదికపై అవార్డును సొంతంచేసుకున్నారు. దర్శకురాలు కార్తికి గోన్సాల్వెస్ దర్శకురాలిగా తొలిప్రయత్నంలోనే ప్రతిష్టాత్మక అకాడమీ పురస్కారాన్ని సొంతంచేసుకున్న కార్తికి తన సినిమాపై వివరాలను అందించారు.



'ది ఎలిఫెంట్ విష్పరర్స్' డ్యాక్యుమెంటరీకి ఆస్కార్ అందుకుంటున్న దృశ్యం

# వారం - వర్జ్యం

14-3-2023 మంగళవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఫాల్గుణ మాసం, కృష్ణ పక్షం, కార్తి పూర్వాభాద్ర
సప్తమి సా.04-59; జ్యేష్ఠ తె.04-32
వర్జ్యం ఉ.10-52 ల 12-24
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

# వార్తాఫలం

**మేషం:** సామాన్య ధన లాభం. ప్రత్యర్థుల వ్యూహాల వల్ల కార్య హాని.

**వృషభం:** ముఖ్యమైన పనుల్లో ఆటంకాలుంటాయి, ఓర్పుతో వుండండి.

**మిథునం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**కర్కాటకం:** ప్రయత్నాలు ఫలిస్తాయి. వృద్ధులను దర్శిస్తారు.

**సింహం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. విద్యార్థులకు శుభయోగం.

**కన్య:** వృత్తి వ్యాపారులకు లాభం. ఇతరులకు ఆర్థికంగా బాగుంటుంది.

**తుల:** మిత్రులను కలుసుకుంటారు. దంపతుల మధ్య అన్యోన్యత ఏర్పడుతుంది.

**వృశ్చికం:** వ్యాపారులు ఋణాలు చేయాల్సి వస్తుంది.

**ధనుస్సు:** వాహన యోగం. ఉద్యోగులు సంయమనంతో వుండడం మంచిది.

**మకరం:** కోర్టు వ్యవహారాలు అనుకూలం. సమస్యలు పరిష్కారమవుతాయి.

**కుంభం:** కొత్త ఋణాలు చేసి పాత ఋణాలు తీరుస్తారు.

**మీనం:** జాయింటు వ్యవహారాలు పరిష్కారమవుతాయి. శుభ యోగం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# విశాఖలో ఎన్నికల నిబంధనల ఉల్లంఘన

## రాష్ట్ర ఎన్నికల అధికారికి చంద్రబాబు ఫిర్యాదు

**విజయవాడ, మార్చి 13, ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖలో ఎమ్మెల్సీ ఎన్నికల నిబంధనలను వైకాపా నేత వైవి సుబ్బారెడ్డి ఉల్లంఘిస్తున్నారని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి టిడిపి అధినేత, మాజీ సిఎం చంద్రబాబు నాయుడు ఫిర్యాదు చేశారు.. ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో సానికేతరుడైన వైవి సుబ్బారెడ్డి విశాఖలోపర్యటిస్తున్నారని ఎపి చీఫ్ ఎలక్టోరల్ అధికారికి చంద్రబాబు ఫిర్యాదు చేశారు.. స్థానికేతరుడైన వైవి సుబ్బారెడ్డి పట్టణంలోని బూత్‌లలో పర్యటించి ఓటర్లను ప్రభావితం చేస్తున్నారని చంద్రబాబు ఫిర్యాదులో పేర్కొన్నారు. విశాఖజిల్లాలో స్థానికేతరుడైనప్పటికీ వైఎస్సార్సీ నేత వైవి విశాఖ నగరంలోనే ఉన్నారన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పోలింగ్ బూత్‌ల వద్ద తిరుగుతున్న సుబ్బారెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:13/03/23

| DAY - SINGAM SERIES Dr No:178 | DAY - KUIL SERIES Dr No:178 |
|---|---|
| 1st Prize Rs.100000/- 687114 | 1st Prize Rs.100000/- 271543 |
| 2nd Prize Rs.7000/- 12356 | 2nd Prize Rs.7000/- 71594 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06150 07119 24929 28819 39478 | 20017 21093 26185 33252 42713 |
| 44447 46088 54839 55676 94487 | 49959 52989 67722 87775 90845 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2585 2614 3028 3717 4192 6028 7235 | 1386 2662 3083 3139 3184 3529 4792 |
| 7614 8620 8902 | 6104 7799 8353 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0900 2173 2279 3488 3954 5373 6099 | 0121 0434 0774 2899 6409 6687 7312 |
| 6413 7365 7833 | 8042 8286 8563 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0116 2189 2951 4353 5724 7248 8987 | 0548 2582 4453 5862 6886 8213 9224 |
| 0228 2224 2999 4387 5741 7526 9042 | 0848 2657 4563 5887 6903 8407 9227 |
| 0388 2280 3018 4499 5805 7576 9064 | 1114 2664 4600 6008 7270 8445 9250 |
| 0513 2296 3411 4546 5824 7733 9182 | 1414 2867 4722 6070 7542 8461 9251 |
| 0539 2318 3430 4570 5941 7772 9238 | 1452 3175 4723 6136 7724 8474 9500 |
| 0575 2417 3471 4696 5949 7875 9247 | 1508 3213 4808 6174 7729 8605 9540 |
| 0729 2442 3478 4956 5968 8003 9411 | 1660 3387 4885 6394 7801 8607 9679 |
| 0856 2454 3680 5262 6017 8073 9456 | 1676 3395 5090 6473 7906 8664 9814 |
| 0891 2460 3789 5282 6061 8278 9651 | 1689 3755 5113 6525 7920 8686 9827 |
| 1005 2566 3851 5303 6301 8332 9801 | 1836 3851 5346 6596 7945 8735 9907 |
| 1008 2647 3898 5343 6384 8469 | 1893 4041 5461 6614 7995 8808 |
| 1035 2717 3999 5379 6581 8625 | 1918 4180 5528 6631 8036 8936 |
| 1267 2848 4043 5524 6644 8736 | 2292 4251 5621 6809 8081 8949 |
| 1957 2857 4213 5540 6744 8905 | 2466 4302 5673 6823 8189 9112 |
| 2005 2876 4214 5550 6884 8933 | 2492 4325 5721 6837 8192 9211 |

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:13/03/23

| DAY - ROSA SERIES Dr No:178 | DAY - DEAR SERIES Dr No:178 |
|---|---|
| 1st Prize Rs.100000/- 384867 | 1st Prize Rs.100000/- 744935 |
| 2nd Prize Rs.7000/- 98267 | 2nd Prize Rs.7000/- 70045 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03023 06778 26930 28152 40185 | 11411 28327 33487 38953 51429 |
| 40562 56198 56797 76789 92923 | 68007 81465 83814 91168 98536 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1916 3908 4255 4603 5829 6074 6773 | 1363 2051 2535 3691 4310 6074 6493 |
| 6954 8533 9645 | 7273 7828 8040 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0189 0853 1418 1552 2430 4332 4641 | 0407 0795 1183 1824 2380 5111 5958 |
| 7564 8385 9549 | 8053 8075 9649 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0108 1690 3478 4990 6509 7324 9101 | 0330 1790 3496 5080 6840 7643 8799 |
| 0115 1804 3532 4997 6538 7428 9138 | 0359 1819 3517 5222 6864 7763 8846 |
| 0222 1874 3544 5024 6628 7462 9189 | 0380 2015 3634 5465 6876 7764 9013 |
| 0260 1936 3726 5025 6629 7533 9194 | 0758 2027 3811 5488 6899 7805 9072 |
| 0342 2041 3743 5042 6699 7602 9246 | 0780 2035 4069 5716 6952 7857 9221 |
| 0362 2179 3991 5263 6943 7791 9326 | 0785 2102 4073 5736 6994 8197 9366 |
| 0439 2320 4094 5274 6945 7794 9400 | 0819 2321 4150 5779 7067 8246 9435 |
| 0613 2443 4204 5283 7009 8007 9430 | 1007 2323 4349 5849 7117 8262 9723 |
| 0714 2668 4621 5394 7018 8125 9441 | 1153 2339 4399 6081 7169 8302 9908 |
| 1133 2691 4816 5447 7058 8130 9451 | 1284 2501 4432 6113 7279 8322 9998 |
| 1245 2701 4833 5600 7174 8192 | 1329 2558 4851 6146 7288 8384 |
| 1324 2806 4884 6155 7186 8207 | 1355 2563 4864 6157 7292 8457 |
| 1369 2893 4887 6216 7187 8291 | 1468 2576 4908 6233 7354 8643 |
| 1518 3215 4936 6295 7211 8349 | 1476 2668 4986 6342 7414 8698 |
| 1557 3435 4969 6484 7315 8651 | 1641 2707 4991 6482 7437 8710 |

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:13/03/23

| DAY - THANGAM SERIES Dr No:178 | DAY - VAIRAM SERIES Dr No:37 |
|---|---|
| 1st Prize Rs.100000/- 528629 | 1st Prize Rs.50000/- 469873 |
| 2nd Prize Rs.7000/- 40198 | 2nd Prize Rs.7000/- 12777 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05714 14960 22103 29538 35921 | 05383 19575 19978 20221 23742 |
| 47591 51778 71984 76763 81428 | 41084 61297 63631 77743 91304 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0100 1124 1736 2142 2155 6173 6456 | 2659 3008 3164 3202 4114 5841 6412 |
| 6699 7933 8930 | 6415 6630 9865 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0780 1800 2106 2273 2328 4942 5282 | 0430 1291 2733 4052 4306 4492 8597 |
| 5539 7716 7997 | 8956 9268 9853 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0054 1714 3100 4170 6383 7926 9083 | 0033 1348 2903 4538 6172 7426 8779 |
| 0187 1834 3289 4351 6397 7951 9181 | 0175 1551 2963 4771 6316 7696 8867 |
| 0395 1944 3332 4509 6560 7999 9184 | 0247 1621 3025 4789 6325 7774 9038 |
| 0425 2075 3560 4623 6584 8247 9285 | 0312 1670 3311 5034 6368 7784 9051 |
| 0761 2094 3576 4707 6836 8317 9412 | 0341 1775 3434 5290 6423 7840 9078 |
| 0775 2162 3631 4969 6996 8387 9452 | 0450 1855 3598 5324 6446 7885 9448 |
| 0993 2248 3653 5070 7047 8395 9525 | 0476 1891 3604 5408 6474 8005 9532 |
| 1044 2329 3682 5167 7076 8423 9633 | 0516 1949 3704 5435 6573 8019 9701 |
| 1045 2334 3716 5253 7104 8531 9755 | 0590 2257 3736 5457 6636 8065 9800 |
| 1282 2343 3958 5273 7187 8539 9774 | 0659 2440 3771 5526 6697 8104 9937 |
| 1294 2373 3991 5453 7274 8758 | 0701 2575 3851 5778 7084 8184 |
| 1364 2604 4042 5683 7801 8780 | 0716 2580 3865 5882 7104 8322 |
| 1467 2768 4068 6061 7843 8865 | 1087 2610 3942 5997 7182 8340 |
| 1518 2821 4070 6255 7884 9023 | 1180 2657 4204 6052 7326 8497 |
| 1587 2969 4088 6336 7910 9042 | 1313 2728 4464 6062 7363 8592 |

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:13/03/23

| DAY - NALLANERAM SERIES Dr No:178 | DAY - MANI SERIES Dr No:37 |
|---|---|
| 1st Prize Rs.50000/- 386845 | 1st Prize Rs.50000/- 194187 |
| 2nd Prize Rs.7000/- 26370 | 2nd Prize Rs.7000/- 39071 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11169 11318 17346 22992 28211 | 06424 10151 19134 44374 46079 |
| 34816 39561 50779 51545 85397 | 47512 47832 51245 54880 80363 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0782 1356 1484 2164 4152 4598 5095 | 0479 1548 1560 2153 2935 3314 4418 |
| 5806 6858 7047 | 6199 6266 6394 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0107 0153 3559 4120 4447 5307 7336 | 1059 1623 2612 2900 3036 4678 4765 |
| 7513 8319 8455 | 4835 5162 7747 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0168 1409 2925 4410 5797 7816 9085 | 0021 0852 2530 3994 5585 7215 8957 |
| 0201 1428 3118 4517 5882 7969 9226 | 0046 0894 2571 4042 5632 7246 9078 |
| 0221 1561 3163 4708 5973 8009 9289 | 0093 0939 2644 4491 5713 7372 9234 |
| 0250 1817 3184 4731 6159 8254 9534 | 0159 1182 2688 4760 5766 7697 9471 |
| 0394 1889 3338 4732 6338 8313 9577 | 0218 1183 2762 4807 6059 7746 9673 |
| 0412 2095 3359 4792 6385 8328 9581 | 0240 1344 2771 4853 6076 7924 9702 |
| 0515 2179 3701 4927 6517 8384 9643 | 0255 1355 2799 4973 6087 8052 9704 |
| 0587 2280 3715 4954 6696 8433 9676 | 0303 1400 2851 5001 6499 8109 9706 |
| 0651 2377 3877 4972 7032 8562 9852 | 0471 1473 2984 5010 6782 8330 9836 |
| 0907 2557 3951 5198 7384 8572 9869 | 0598 1526 3015 5157 6794 8568 9903 |
| 0926 2583 4043 5427 7403 8650 | 0635 1937 3271 5204 6870 8626 |
| 1089 2644 4065 5476 7619 8756 | 0713 1956 3337 5422 6917 8763 |
| 1201 2707 4096 5494 7624 8911 | 0797 1964 3401 5495 6982 8773 |
| 1266 2775 4113 5498 7741 8975 | 0821 2161 3572 5496 6993 8854 |
| 1301 2914 4374 5579 7807 8981 | 0840 2494 3943 5504 7047 8937 |

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:13/03/23

| DAY - KUMARAN SERIES Dr No:178 | DAY - VISHNU SERIES Dr No:178 |
|---|---|
| 1st Prize Rs.50000/- 768723 | 1st Prize Rs.50000/- 237856 |
| 2nd Prize Rs.7000/- 82823 | 2nd Prize Rs.7000/- 57678 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13422 14332 20111 50486 61135 | 03734 07685 16496 17592 32265 |
| 61755 63296 65883 66287 90848 | 47388 64540 80004 93301 99851 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2963 3339 3375 4011 5181 6179 7275 | 0135 0401 1318 2888 2985 3155 3176 |
| 8721 9381 9387 | 3268 4478 9191 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2153 4981 5932 6803 6968 8028 8108 | 0189 3154 3385 3623 5066 5679 6718 |
| 8281 9296 9319 | 6871 6957 7438 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0345 1827 3667 4549 6137 8167 9469 | 0011 1597 2994 4778 6203 7364 8977 |
| 0375 2007 3692 4719 6243 8256 9477 | 0087 1917 3004 4826 6289 7552 9172 |
| 0413 2431 3813 4800 6317 8295 9521 | 0119 2079 3085 4947 6477 7622 9210 |
| 0593 2557 3899 5084 6524 8345 9651 | 0152 2097 3223 4948 6516 7723 9215 |
| 0736 2645 3950 5144 6615 8357 9654 | 0303 2278 3369 5027 6566 7849 9318 |
| 0809 2906 3998 5187 6729 8624 9716 | 0498 2380 3379 5088 6601 7982 9622 |
| 0879 2965 4045 5250 6825 8857 9771 | 0559 2462 3596 5177 6710 8151 9653 |
| 0888 3063 4062 5290 6839 8868 9778 | 0619 2492 3867 5242 6810 8158 9749 |
| 1137 3092 4089 5337 7058 9024 9781 | 0766 2510 3881 5442 6813 8216 9856 |
| 1211 3209 4144 5469 7342 9161 9837 | 0794 2546 3904 5546 6852 8424 9923 |
| 1244 3224 4155 5611 7367 9180 | 0865 2598 4024 5689 6947 8464 |
| 1273 3230 4163 5792 7423 9363 | 0904 2651 4036 6096 7045 8699 |
| 1294 3256 4319 5808 7789 9393 | 1213 2737 4391 6127 7070 8733 |
| 1672 3380 4414 5881 7819 9417 | 1336 2860 4394 6162 7280 8903 |
| 1757 3424 4440 5983 7998 9432 | 1356 2863 4518 6168 7354 8907 |

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:13/03/23

| DAY - SWARNALAXMI SERIES Dr No:178 | DAY - LION SERIES Dr No:37 |
|---|---|
| 1st Prize Rs.50000/- 449841 | 1st Prize Rs.50000/- 672958 |
| 2nd Prize Rs.7000/- 16827 | 2nd Prize Rs.7000/- 39574 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13970 25496 35762 44789 49823 | 18464 18578 23480 24584 38267 |
| 57069 71946 75215 84212 93632 | 55784 58334 63687 93642 97354 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1667 2274 3165 4908 4960 5419 6414 | 0332 2655 4268 4384 5654 6535 7454 |
| 6674 9155 9872 | 7496 8226 8927 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0078 0615 2429 3862 3980 4322 4848 | 0987 1930 2950 4427 4550 5100 5972 |
| 8971 9053 9395 | 6134 7871 9926 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0043 1248 3219 4647 6180 7440 9118 | 0030 1805 3132 4515 6503 8301 9328 |
| 0073 1583 3371 4702 6195 7559 9196 | 0032 1839 3256 4529 6537 8414 9362 |
| 0109 1608 3562 4759 6250 7564 9346 | 0528 1892 3280 4951 7208 8476 9373 |
| 0157 1632 3568 4817 6267 7621 9642 | 0606 1946 3415 5371 7266 8486 9519 |
| 0245 1642 3801 4936 6311 7629 9709 | 0651 1996 3477 5398 7370 8525 9529 |
| 0425 1687 3955 5168 6382 7685 9716 | 0842 2216 3498 5464 7468 8559 9634 |
| 0523 1854 3998 5226 6404 7743 9793 | 0927 2243 3541 5509 7633 8830 9770 |
| 0662 2094 4072 5305 6639 7917 9805 | 1023 2265 3563 5568 7729 8858 9822 |
| 0754 2130 4153 5430 6748 7933 9852 | 1147 2418 3741 5693 7771 8860 9828 |
| 0784 2268 4161 5550 6751 8070 9896 | 1160 2464 3813 5702 7905 8889 9920 |
| 0832 2275 4205 5633 6845 8246 | 1224 2631 3911 5781 8049 8947 |
| 0918 2744 4282 5671 6919 8462 | 1262 2665 4006 5913 8127 9068 |
| 0952 2818 4463 5714 6975 8476 | 1275 2668 4060 6056 8209 9224 |
| 1189 2867 4509 6153 7274 8730 | 1573 2763 4063 6301 8210 9241 |
| 1237 3091 4616 6165 7348 8990 | 1611 2831 4492 6368 8295 9290 |

# నేటినుండి అసెంబ్లీ

≫ మైన బిల్లులు ప్రవేశపెట్టే అవకాశముంది.వీటిలో ముఖ్యంగా మూడు రాజధానుల బిల్లులను గత అసెంబ్లీలో ప్రస్తావించే అవకాశం ఉంది.ఈ బిల్లులను సమగ్రంగా రూపొందించి అసెంబ్లీలో ప్రవేశపెడాతామని గతంలో ప్రభుత్వం ప్రకటించింది.ఈ బిల్లులను ప్రభుత్వం ఈ సమావేశంలో పెట్టే అవకాశాలపైన ఆసక్తి కలుగుతుంది. ఈ బిల్లు మాట ఏలా ఉన్నా సిఎం జగన్ తన మజిలీ కార్యాలయాన్ని విశాఖకు మార్చే అవకాశం ఉంది,దీనిపైన సభలో చర్చించి నిర్ణయం తీసుకుంటారు.వారు/సచివాలయం ఉద్యోగులకు చట్టబద్దత కల్పించే అంశంపై నిర్ణయం తీసుకుంటారు.దీని వలన 1.34లక్షల మంది శాశ్వత ఉద్యోగులుగా మారే అవకాశాలున్నాయి.వీటితో పాటు ప్రభుత్వం ఉద్యోగులకు సంబంధించిన వివిధ బిల్లుల చెల్లింపు ఓటీఎస్‌తో ఇతర అంశాలు సమావేశంలో చర్చకు రానున్నాయంటున్నారు. అసెంబ్లీల్లో ప్రవేశపెట్టే కీలక బిల్లులపై ఈ నెల 14వ తేదిన ఉదయం జరిగే మంత్రిమండలి సమావేశంలో చర్చించి ఆమోదించే అవకాశం ఉంది.ఈ సమావేశానికి హాజరయ్యే దిశలోనే టిడిపి పక్షం ఆలోచన చేస్తోంది.ఆ పార్టీ శాసనసభా పక్షనేత చంద్రబాబు మినహా ఇతర నేతలు ఈ సమావేశాలకు హాజరవుతారు.సభలో గతంలో టీడీపీ వ్యవహరించిన తీరును దృష్టి ఉంచుకుని ముందస్తుగానే వారిని గట్టిగా ఎదుర్కొనే వ్యూహంలో అధికార పక్షం ఉంది.సభలు ఈ నెల26వ తేది వరకు జరుగుతాయని భావిస్తున్నా,బీఏసీలో తీసుకునే నిర్ణయాన్ని బట్టి ఎన్ని రోజులు జరిగేది స్పష్టమవుతుంది.

# వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ చర్యలు

≫ నియమించాలని సీఎం జగన్ ఆదేశించారు.జిల్లా స్థాయిలో ఈ కమిటీల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. కలెక్టర్ ఆధ్వర్యంలో జేసీ,ఎస్పీలతో ఒక కమిటీ వేసి,జిల్లా స్థాయిలో ఒక సమన్వయకమిటీ ఏర్పాటు చేయాలన్నారు.గత తెలుగుదేశం ప్రభుత్వ హాయంలో ఖాజీల పదవీ కాలం మూడేళ్లుగా నిర్ణయించిందన్నారు.ఖాజీల రెన్యువల్ కోసం ఇబ్బంది పడుతున్న విషయాన్ని ముస్లిం మతపెద్దలు సీఎం జగన్‌కు వివరించారు.గత తెలుగుదేశం ప్రభుత్వం హాయంలో ఖాజీల పదవీ కాలం మూడేళ్లుగా నిర్ణయించిందని సిఎం దృష్టికి ముస్లిం మత పెద్దలు తీసుకుని వచ్చారు.ఖాజీల పదవీ కాలాన్ని పెంచడంతో పాటు రెన్యూవల్ విధానాన్ని సులభతరం చేయాలని సీఎం జగన్ కోరారు.వారి వినతిపై సీఎం జగన్ స్పందించి వెంటనే ఆదేశాలు ఇచ్చారు.గ్రామ,వార్డు సచివాలయాల స్థాయిలో సులభతరమైన రెన్యువల్ విధానాన్ని ప్రవేశపెట్టాలని అధికారులను ఆదేశించారు.మదరసాలల్లో పనిచేస్తున్న విద్యా వాలంటీర్ల జీతాల సమస్యను వెంటనే పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.

తన వద్దకు వచ్చిన ముస్లిం పెద్దలందరికి ఆయన పేరు,పేరునా కృతజ్ఞతలు తెలిపారు. భగవంతుడి దయ వలన,మీ అందరి ఆశీర్వాదం వలన,ప్రజల చల్లని దీవెనలు, సహాయ, సహకారాలతో తమ ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ఇది మనందరి ప్రభుత్వం అన్న విషయం మనసులో పెట్టుకోవాలన్నారు. ఇవాళ మిమ్మల్ని పిలిచామన్నారు. మీరు చెప్పిన అన్ని అంశాలను యుద్ధ ప్రతిపాదికన పరిష్కరిస్తామన్నారు.మీరు చెప్పిన అన్ని సమస్యలను పరిష్కరించడంతో పాటుగా అవసరమైన నిధులను కేటాయిస్తామన్నారు.అన్ని సమస్యలకు సానుకూలమైన పరిష్కారం ఇదన్నారు.ముస్లిం మైనార్టీలకు తమ ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు.వారికి తమ ప్రభుత్వం ఇచ్చినన్ని పదవులు ఏ ప్రభుత్వం ఇవ్వలేదన్నారు.డిప్యూటీ సీఎం,శాసనమండలి డిప్యూటీ చైర్మన్, ఎమ్మెల్సీలు,ఎమ్మెల్యేలతో పాటు కార్పోరేషన్ చైర్మన్ పదవులు అందించామన్నారు.ఈ దపా మన లక్ష్యం 175 స్థానాలకు 175 స్థానాలు గెలవడం,కచ్చితంగా దాన్ని సాధిస్తామన్నారు. ప్రతి ఇంటికి, ప్రతి గడపకు మంచి చేసామన్నారు. దేవుడి దయతో ఇదంతా చేయగలిగానన్నారు.ఇక్కడికి వచ్చిన మీ అందరికి ధన్యవాదాలన్నారు.

# పవన్ భేటీ

≫ కృష్ణాజిల్లా ఎస్పీ జోసెప్ ప్రకటించారు.దీనిపై జెఎస్పీ కార్యకర్తలు అభ్యంతరాలు వ్యక్తం చేసారు.పార్టీ నాయకులు ఎస్పీతో మాట్లాడి కొన్ని ఆంక్షల నుంచి కొన్ని సడలింపులు పొందినట్లు సమాచారం! ఆవిర్భావ సభ కోసం నాలుగు రోజులుగా విజయవాడలోనే పార్టీ ప్రధాన కార్యాలయంలో కేంద్రీకరించి పవన్ పలు సన్నాహక కార్యక్రమాలు చేపట్టారు.బీసీలు,కాపుల సదస్సులు నిర్వహించారు.మచిలీ పట్టణంలో నిర్వహించే ఆవిర్భావ సభలో పవన్ పార్టీ స్టాండ్,ఎన్నికల సందర్భంగా అనుసరించనున్న వ్యూహన్ని ప్రకటించనున్నారు.

# ఎమ్మెల్సీ పోలింగ్

≫ స్థానాల ఎన్నికకు 351 పోలింగ్ స్టేషన్లు,మూడు స్థానిక సంస్థల స్థానాల ఎన్నికలకు 15 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసారు.మొత్తం ఎంఎల్‌సీ ఎన్నికలు జరిగే స్థానాల్లోని 1,538 పోలింగ్ స్టేషనుల్లో 584 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మకమైనవిగా గుర్తించిన గ్రామాల్లో ఎన్నికల సందర్భంగా భారీ పోలీసు బందోబస్తుతో పాటు పోలింగ్ కేంద్రాలకు వెలుపల కుడా వీడియో గ్రఫీని చేసేందుకు ఏర్పాట్లు చేసారు.ఎన్నికలు సందర్భంగా తిరుపతి,నంద్యాల,ఒంగోలు తదితర ప్రాంతాల్లో వైకాంగ్రెస్.టీడీపీ శ్రేణులు నడమ తోపులాటలు జరిగాయి.పోలీసులు ఇరు వర్గాలను అదుపు చేసారు.

# అవినాష్ అరెస్టుపై సర్వత్రా ఉత్కంఠ

≫రించే క్రమం వేగవంతం చేసింది. ఇందులో భాగంగా ఈ ఏడాది జనవరి 28న అవినాష్‌రెడ్డిని సిబిఐ హైదరాబాదు కోఠీలోని సిబిఐ కార్యాలయంలో మొదటి సారి విచారించింది. ఫిబ్రవరి 24న 2వ సారి విచారించి గూగుల్ టేకౌట్ ఆధారంగా ఆయనపై పలు రకాల ప్రశ్నల వర్షం కురిపించింది. తాజాగా మార్చి 10న ఆయన్ను 3వ సారి సిబిఐ విచారించింది. అప్పట్లో సిబిఐ అధికారులు 160 సీఆర్‌పీసీ మేరకు ఆయన్ను ముద్దాయిగా పరిగణించి అరెస్టు చేస్తారన్న ఆరోపణలు బలంగా వినిపించాయి. అయితే అవినాష్‌రెడ్డి తనను, తన కుటుంబాన్ని సీబీఐ వేధిస్తోందని ఏకపక్షంగా విచారణ కొనసాగిస్తూ తాను చెప్పే వాంగ్మూలాన్ని వీడియో, ఆడియోల ద్వారా రికార్డు చేసే విషయం తనకు తెలపలేదని అంతేకాకుండా విచారణాధికారి మధ్య మధ్యలో టైపిస్ట్ వద్ద నుంచి మౌస్ తీసుకొని కొన్ని మార్పులు, చేర్పులు రికార్డు సమయంలో చేశారని ఆయన తెలంగాణ హైకోర్టులో 10న పిటీషన్ దాఖలు చేశారు. ఆయన పిటీషన్‌ను పరిశీలించిన న్యాయ స్థానం అవినాష్‌రెడ్డికి సంబంధించిన విచారణలో భాగంగా నమోదు చేసిన ఆడియో, వీడియోల షీల్డ్ కవర్లను తమకు అందజేయాలని కోర్టు ఆదేశించడంతో ఎట్టకేలకు కోర్టు ఆదేశాల మేరకు సోమవారం సిబిఐ షీల్డ్ కవర్‌లో ఆ వివరాలను కోర్టుకు అందజేసింది. అయితే వివేకా కుమార్తె సునీతారెడ్డి అదే రోజు 10వ తేదీ ఈ కేసులో తాను కూడా ఇంప్లీడ్ అవుతున్నట్లు హైకోర్టులో తన న్యాయవాది ద్వారా మరో పిటీషన్ దాఖలు చేసింది.

అవినాష్‌రెడ్డి, ఆయన తండ్రి భాస్కర్‌రెడ్డిలు ఉద్దేశపూర్వకంగా తన తండ్రిపై కుట్రపన్ని సునీల్‌యాదవ్, దస్తగిరి మరికొందరి ద్వారా తన తండ్రిని హత్య చేయించారని అంతే కాకుండా ఈ హత్యకు సంబంధించిన రూ.40కోట్లను కూడా అవినాష్‌రెడ్డి ద్వారా నిందితులకు అందినట్లు ఆమె తన పిటీషన్‌లో పేర్కొంది.

ఈ కేసులో సాక్షిగా ఉన్న సింహాద్రిపురానికి చెందిన మృతుడు గంగాధర్‌రెడ్డిని ఈ హత్య తానే చేసినట్లు నేరం అంగీకరిస్తే రూ.10కోట్లు గంగాధర్‌రెడ్డికి అవినాష్ ఇచ్చేలా ఒప్పందం చేసుకున్నాడని గూగుల్‌టేకౌట్ వివరాల్లో కూడా హత్య జరగడానికి ముందు, తరువాత నిందితులందరూ సునీల్ యాదవ్‌తో పాటు మరికొందరు అవినాష్‌రెడ్డి ఇంటి వద్దనే ఉన్నట్లు సిబిఐ వెల్లడించిందని అయితే కేవలం ఉద్దేశపూర్వకంగా ఆధారాలు లేని ఆరోపణలు తనపై తన భర్తపై అవినాష్‌రెడ్డి తామే చేయించినట్లు కోర్టు చుట్టూ తిరుగుతున్నాడని అవినాష్‌రెడ్డిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించకుండా ఉండేలా ఉత్తర్వులు జారీ చేయాలని సునీతారెడ్డి పిటీషన్‌లో పేర్కొంది.

ఈ మేరకు ఆమె తరుపు న్యాయవాది 13న తన వాదనలు వినిపించారు. సునీతారెడ్డి న్యాయవాది వాదనలు ముగిసిన తరువాత ఈ పిటీషన్‌లో ఉత్తర్వులను మంగళవారం మధ్యాహ్నంకు రిజర్వు చేసింది. మంగళవారం మధ్యాహ్నం తరువాత తీర్పు వెలువడనుంది. అయితే ఈ తరుణంలో 14న సిబిఐ మరో సారి అవినాష్‌రెడ్డిని విచారించే అవకాశాలు ఉండడంతో ఆయన్ను విచారణ పేరుతో పిలిపించి అరెస్టు చేస్తారా.. లేక కోర్టు ఉత్తర్వులు వెలువడాక మరో పర్యాయం పిలిపించి అరెస్టు చేస్తారా అనే విషయాలు తెలియాల్సి ఉంది. సిబిఐ అవినాష్‌రెడ్డితో పాటు ఆయన తండ్రిని కూడా అరెస్టు చేసేందుకు ఫిబ్రవరి 24న తాము నిర్ణయించిన గతంలో ఈనెల 10వ తేదీ హైకోర్టుకు విన్నవించిన నేపథ్యంలో సిబిఐ చెప్పిన వివరాల మేరకు అవినాష్‌రెడ్డి అరెస్టు తప్పనిసరి అని తెలియడంతో ఆయన అరెస్టుపై సర్వత్రా ఉత్కంఠత నెలకొంది.

# శ్రీకాళహస్తి ఎంఎల్‌సి ఎన్నికల్లో ఉద్రిక్తం



శ్రీకాళహస్తిలో తెలుగుయువత నాయకుని కారుధ్వంసం చేసిన దృశ్యం

## టిడిపి నాయకుని కారు ధ్వంసం

### కనీస సదుపాయాల కల్పనలో అధికారులు విఫలం

**శ్రీకాళహస్తి,మార్చి 13 ప్రభాతవార్త:** పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎంఎల్‌సి ఎన్నికలు ఉద్రిక్తత కల్గించాయి. పలు చోట్ల దొంగ ఓట్ల పోలింగ్‌ను అడ్డుకోవటానికి ప్రయత్నించిన దేశం నాయకులకు భంగపాటు తప్పలేదు. నియోజక వర్గంలోని ఏర్పేడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో సిఐ,మండల అధికార పార్టీ ఇన్‌చార్జి పర్యవేక్షణలో బోగస్ ఓటర్లతో ఓట్లు వేయిస్తున్నారనే సమాచారం అందిన వెంటనే అక్క డకు వెళ్లిన దేశం నియోజకవర్గం ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి,మాజీ మార్కెటింగ్ కమిటి చైర్మెన్ చెంచయ్యనాయుడులతో వివాదాలు చోటు చేసుకున్నాయి. కాగా పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నతపాఠశాలవద్ద ఉద్రిక్తత చోటు చేసుకోగా ఇక్కడ మండలానికి చెందిన పెద్దలు కలుగజేసుకొని ఇరువర్గాలను, పోలీసులను సర్దుబాటు చేసారు.

**శ్రీకాళహస్తిలో పరస్పర ఘర్షణలు: కారుఅద్దాలు ధ్వంసం:**
శ్రీకాళహస్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశలలో సోమవారం మధ్యాహ్నం పోలింగ్ కేంద్రంలో దొంగఓట్లు వేస్తున్నారనే సమాచారం అందుకోవటంతో దేశం మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ చెంచయ్యనాయుడు మాజీ సింగిల్ విండో చైర్మెన్ తాటిపర్తి రవీంద్రరెడ్డి వారి అనుచరులు లోపలకు వెళ్లారు.దాంతో ఇరువర్గాల మధ్య మాటా మాటా పెరిగింది. ఘర్షణకు దారి తీసింది. పరస్పర ఘర్షణలకు పాల్పడ్డారు. దాంతో డివైయస్‌పి విశ్వనాథం,సిఐ అంజూయాదవ్,ఎస్‌ఐ తిమ్మయ్య వారి సిబ్బంది రచ్చ పెరగకుండా ఇరు వర్గాలను సర్దుబాటు చేసారు.అయితే పాఠశాల బయట నియోజకవర్గంకు చెందిన తెలుగు యువత తిరుపతి పార్లమెంట్ తెలుగుయువత అధ్యక్షుడు ఇన్‌చార్జి డాక్టర్ కృష్ణయాదవ్ కారు అద్దాలను గుర్తు తెలియని వ్యక్తులు పగుల గొట్టారు.

**పోలీసుల సమయస్ఫూర్తి:**
శ్రీకాళహస్తి పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల వద్ద సాయంత్రం చోటు చేసుకున్న సంఘటనలో ఇరు వర్గాలు బయటకు వచ్చి రోడ్డుపై బైఠాయించుటకు ప్రయత్నించారు. అయితే పోలీసులు ఎవ్వరిని కూర్చొనివ్వకుండా ఇరు వర్గాలను చెదర గొట్టడానికి తమ లాఠీలకు పని చెప్పారు. దాంతో ఎవరికి వారు పలాయనం చిత్తగించారు.లేకుంటే పెద్ద సీను చోటు చేసుకునేది.

**పట్టభద్రులు 77 శాతం: ఉపాధ్యాయులు 97 శాతం పోలింగ్**
శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్‌లోని 8 మండలాల పరిధిలో పట్టభద్రులు 15,043 మందికి ఓట్లున్నాయి. ఉపాధ్యాయులు 811 మంది ఉన్నారు. వీరిలో పట్టభద్రులు 11,683 మంది ఓటు హక్కును వినియోగించుకొని 77.66 శాతం మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు అధికారులు తెలిపారు. అయితే ఉపాధ్యాయులు 97.4 శాతం అంటే 811 మందికి గాను 768 మంది ఉపాధ్యాయులు తమఓటుహక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల ప్రక్రియను శ్రీకాళహస్తి ఆర్‌డిఓ రామారావు, తహశీల్దార్ జరీనాలు పర్యవేక్షించారు. ఎన్నికల నిర్వహణకు డివిజన్ పరిధిలో మొత్తం 25 పోలింగ్ స్టేషన్లను శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు,రేణిగుంట, నాగలాపురం, నారాయణవనం, కెవిబిపురం, పిచ్చాటూరు మండలాల్లో ఏర్పాటు చేసారు.

శ్రీకాళహస్తిలో ఎంఎల్‌సి ఎన్నికల నిర్వహణను అధికారులు మొక్కుబడిగా నిర్వహించారని చెప్పవచ్చు. ఏ పోలింగ్ బూత్ వద్ద కూడా ఓటర్లు మండుటెండల్లోనే నిలబడి ఓట్లు వేయాల్సి వచ్చింది. ఇక మహిళలు పురుషులకు ఒకే క్యూలైన్‌ను ఏర్పాటు చేయటంతో మహిళలు పురుషులతో కలసి వెళ్లటానికి ఇబ్బంది పడ్డారు.



## చెన్నై పద్మావతి అమ్మవారి ఆలయంలో 17న మహాకుంభాభిషేకం

**తిరుమల,మార్చి 13ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని తమిళనాడు చెన్నై జిఎన్ చెట్టివీధిలో నిర్మితమైన పద్మావతి అమ్మవారిఆలయంలో విగ్రహప్రతిష్ట, మహా కుంబాభిషేకం మహోత్సవ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరగనున్నాయి. ఈరెండు వేదోక్త కార్యక్రమాల్లో భాగంగా సోమవారం ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు వాస్తు హోమం, పర్యాగ్నికరణం, అగ్నిమథనం, చతుష్టానార్చన, అగ్నిప్రతిష్ట, మూర్తిహోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు ఆలయ అర్చకులు పాంచరాత్ర ఆగమం ప్రకారం నిర్వహించారు.

చెన్నైవాసులకు పద్మావతి అమ్మవారి ఆలయం నూతనంగా నిర్మించిన విషయం విదితమే. తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో జరిగే రీతిలోనే చెన్నై ఆలయంలోనూ నిత్య కైంకర్యాలు, సేవలు నిర్వహిస్తారు. భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరుగు తుండటంతో భక్తులకు మరింతగా పద్మావతి అమ్మవారి దర్శనం కల్పించేందుకు ఏర్పాట్లు చేప ట్టారు. ఈ ఆలయం నిర్మాణం పూర్తవ్వడంతో ప్రస్తుతం అమ్మవారి విగ్రహప్రతిష్టలో భాగంగా మహా కుంబాభిషేకం, ప్రాణప్రతిష్టచేస్తున్నారు. సోమ వారం సాయంత్రం 5.30 గంటల నుంచి రాత్రి 9గంటల వరకు చతుష్టానార్చన మూర్తి హోమం, ప్రాయశ్చిత్తం, పూర్ణాహుతి, విమానాధి వాసం కార్యక్రమాలు జరిపించారు. ఈ కార్యక్ర మాల్లో చెన్నై స్థానిక సలహామండలి అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి, టిటిడి సిఇ నాగేశ్వరరావు, ఎలక్ట్రికల్ ఎస్ఇ వేంకటేశ్వర్లు, ఇఇ మనోహారం, విజిఒ మనోహర్, ఆలయ డిప్యూటీ ఇఒలు గుణభూషణ్‌రెడ్డి, విజయకుమార్ పాల్గొన్నారు.



## వెంకన్న ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి

### అహోబిల మఠం పీఠాధిపతి రంగనాథయతీంద్ర

**తిరుమల, మార్చి 13ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో దేశ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, స్వామివారి కరుణాకటాక్షాలు కలగాలని ప్రార్థించినట్లు అహోబిలం మఠం 46వ పీఠాధిపతి రంగనాథ యతీంద్ర మహాదేశికన్ తెలిపారు. సోమవారం ఉదయం శిష్యులతో కలసి తిరుమల ఆలయం వద్దకు వచ్చిన రంగనాథయతీంద్రస్వామికి టిటిడి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ఆలయ మర్యాదలతో ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికి వెంకన్న దర్శనం ఏర్పాట్లు చేశారు.

## ట్రిపుల్ ఆర్ చిత్ర బృందానికి గవర్నర్ అబ్దుల్ నజీర్ అభినందనలు

**విజయవాడ,మార్చి13,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు చలన చిత్రం ట్రిపుల్ ఆర్‌కు ఒరిజనల్ సాంగ్ విభాగంలో ఆస్కార్ అవార్డు లభించడం పట్ల గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆనందాన్ని వ్యక్తం చేసారు.ఈ చిత్ర బృందాన్ని ఆయన అభినందించారు. నాటు,నాటు పాటకు ఆస్కార్ దక్కడం నిజంగా చారిత్రత్మక అంశంగా అభివర్ణించారు. రాజ్‌భవన్‌నుంచి విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన ట్రిపుల్ ఆర్‌కి లభించిన అవార్డుతో తెలుగు సినిమాకు అత్యంత గౌరవం లభించిందన్నారు.చిత్ర దర్శకుడు రాజ్‌మౌళి, అవార్డు అందుకున్న సంగీత దర్శకుడు కీరవాణి,గీత రచయిత చంద్రబోస్‌ను ఆయన అభినందించారు.ఈ పాటను ఎంతో ఉద్వేగంగాను,రాగయుక్తంగా పాటిన రాహుల్ సిప్లిగంజ్, కాలభైరవను ఆయన అభినందించారు.ఈ గీతానికి అద్భుతంగా నర్తించిన నటులు రామ్‌చరణ్,ఎన్టీఆర్‌లను అభినందించారు.

**సిఎం జగన్ అభినందనలు**
ట్రిపుల్ ఆర్ సినిమాలోని "నాటు,నాటు" పాటకుగాను సంగీత ధర్శకుడు ఎంఎం కీరవాణి, గీత రచయిత చంద్రబోస్‌కు అవార్డులు రావడం పట్ల సిఎం జగన్ అభినందనలు తెలిపారు.తెలుగు జాతి ఖ్యాతిని విశ్వవ్యాప్తంగా గుర్తింపును తీసుకుని వచ్చే రీతిలో ట్రిపుల్ ఆర్ సినిమాను రూపొందించిన రాజమౌళికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.తెలుగు జాతి చరిత్రలో ఇదొక చిరస్మరణీయం అంశంగా నిలిచిపోతుందన్నారు.తెలుగు పాటకు అంతర్జాతీయంగా గుర్తింపు రావడం పట్ల గర్వంతోఉప్పొంగిపోతున్నట్లు జగన్ చెప్పారు. దర్శకుడు రాజమౌళి, నటులు రామ్‌చరణ్, ఎన్టీఆర్, సంగీత దర్శకుడు కీరవాణి,గీత రచయిత చంద్రబోస్ గాయకులు కాలభైరవ, రాహుల్ సిప్లిగంజ్ సహా చిత్ర బృందాన్ని ఆయన అభినందించారు.తనతో సహా కోట్లాది తెలుగు ప్రజలు భారతీయులు గర్వపడేలాచేసారని జగన్ కొనియాడారు.కోరియో గ్రాఫర్‌ను అభినందించారు,

**చంద్రబాబు అభినందన**
ఆస్కార్ పోటీలో తెలుగువారు ప్రపంచానికి టార్చ్‌బేరర్‌లా నిలవటం గర్వకారణమని టిడిపి అధినేత చంద్రబాబు అన్నారు.96 యేళ్ల ఆస్కార్ చరిత్రలో 'నాటు,నాటు' పాట చరిత్ర సృష్టించిందన్నారు.తెలుగునేలను పులకరింతకు గురిచేసిందన్నారు.ట్రిపుల్ ఆర్ సినిమా దర్శకుడు రాజమౌళి,సంగీత దర్శకులు కీరవాణి,గీత రచయిత చంద్రబోస్ తదితరులకు అభినందనలు తెలిపారు.ట్రిపుల్ ఆర్ టీమ్ లీడర్ రాజమౌళి,రామచరణ్ ఎన్టీఆర్, ప్రేమ్ రక్షిత్,కాలభైరవ అంతా కలిసి మంచి చరిత్రను సృష్టించారన్నారు.

## టిడిపి ఎంఎల్‌సి అభ్యర్థిగా పంచుమర్తి అనురాధ

**విజయవాడ,మార్చి13,ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి ఎంఎల్‌సీ అభ్యర్థిగా ఆ పార్టీ నేత పంచుమర్తి అనురాధ నామినేషన్ వేసారు. అనురాధ టిడిపి ఎఎంఎల్‌లు గోరంట్ల బుచ్చయ్య చౌదరి. మాజీ మంత్రి నిమ్మకాయల చిన రాజప్ప, ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాన తదితరులు వెంటరాగా అసెంబ్లీ ప్రాంగణానికి చేరుకుని నామినేషన్ వేసారు.

## ముస్లిం సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడివుంది

### జగ్గయ్యపేట ఎంఎల్ఎ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, మార్చి 13, ప్రభాతవార్త :** ఎపి ప్రభుత్వం ముస్లిల సంక్షేమానికి అన్ని విధాలుగా కట్టుబడివుందని, వక్ఫ్‌బోర్డు ద్వారా, సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలు విశేషంగా కొనసాగుతాయని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా వక్ఫ్‌బోర్డు కార్యదర్శిగా నియమితులైన జగ్గయ్యపేటకు చెందిన జుబేర్ నియామకం కాగా ఈమేరకు సోమవారం ఉత్తర్వును ఆయన జుబేర్‌కు అందజేశారు. ఈసందర్భంగా ప్రసంగిస్తూ పదవిని పొందటంతోపాటే వక్ఫ్‌బోర్డు అభివృద్ధికికూడా కృషిచెయ్యాలని సూచించారు. తనపై నమ్మకంతో ఉన్నత పదవిని కల్పించిన సిఎం వైఎస్ జగన్, విప్ ఉదయ భానులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ తన వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించి ప్రభుత్వానికి మంచిపేరు తెచ్చేందుకు శ్రమిస్తానని జుబేర్ అన్నారు.

## వ్యర్థాల పొగతో విద్యార్థులకు అస్వస్థత

### ఏరియా ఆస్పత్రిలో చికిత్స

### పరామర్శించిన జిల్లా కలెక్టర్



చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శిస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

**అమలాపురం రూరల్,మార్చి 13, ప్రభాతవార్త:** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ మండలం బండారులంక విజ్‌డమ్ ప్రైవేటు పాఠశాల విద్యార్థులు సోమవారం తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఆ పాఠశాల ప్రక్కన అంటించిన ప్లాస్టిక్ వ్యర్థాలనుండి వచ్చిన దట్టమైన పొగ కారణంగా 40 మంది విద్యార్థులు ఊపిరాడక ఇబ్బందులు పడ్డారు.దాంతో అప్రమత్తమైన పాఠశాల యాజమాన్యం,స్థానికులు హుటాహుటిన స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంనకు విద్యార్థులను తరలించారు.అక్కడ కొంతమంది విద్యార్థులు కోలుకోగా,మిగిలిన విద్యార్థులను మెరుగైన చికిత్స కోసం 108 వాహనాల ద్వారా అమలాపురం ఏరియా ఆస్పత్రికి తరలించారు.జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశాలతో అప్రమత్తమైన అధికార యంత్రాంగం, వైద్య సిబ్బంది విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలందించారు.దీంతో విద్యార్థులు కోలుకున్నారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.బండారులంక విజ్‌డమ్ ప్రైవేటు పాఠశాలలో ఎల్‌కేజీ నుండి పదవ తరగతి వరకు సుమారు 392 మంది విద్యార్థులు చదువుతున్నారు.ఈ పాఠశాలకు ఆనుకుని బిళ్ళ వేంకటేశ్వరరావు (బిళ్ళబ్బాయి) కిరాణా,కూల్‌డ్రింక్స్,హోటల్‌కు సంబంధించిన ప్లాస్టిక్ వ్యర్థాలను పాఠశాల ప్రక్కనే వేసి అంటించారు.ఈ వ్యర్థాల నుండి వచ్చిన దట్టమైన పొగ గాలి ద్వారా పాఠశాలలోకి వెళ్లిందని స్థానికులు తెలిపారు.దాంతో పాఠశాలలోని విద్యార్థులు పొగ పీల్చడంతో ఊపిరాడక ఇబ్బందులు పడ్డారన్నారు. ఐదవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న 40 మంది విద్యార్థులు ఈ పొగను పీల్చడంతో తీవ్ర అస్వస్థకు గురయ్యారని తెలిపారు. అమలాపురం ఏరియా ఆస్పత్రిలో విద్యార్థులు చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా హుటాహుటిన ఏరియా ఆస్పత్రికి చేరుకున్నారు.దాంతో ఆస్పత్రి యంత్రాంగం అప్రమత్తమై మెరుగైన వైద్యంను అందించింది.రాష్ట్ర రవాణా శాఖామంత్రి పినిపే విశ్వరూప్ విద్యార్థుల పరిస్థితిని ఫోన్‌లో అడిగి తెలుసుకున్నారు.నిర్లక్ష్యంగా ప్లాస్టిక్ వ్యర్థాలను అంటించిన బిళ్ళబ్బాయిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

**ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులు**
సరెళ్ళ జాస్మిని,మామిడిశెట్టి గుణేశ్వరి దుర్గ,బళ్ల సాయిరామ్, ఉందుర్తి సమీర్,నాగాబత్తుల లాస్య,గొల్ల మాధురి,గుత్తుల ప్రణవి,కుదుపూడి సాయి నిఖిత,గుత్తుల భవ్య నాగశ్రీ,బళ్ళ చంద్రశేఖర్,సంసాని నిఖిత,దంగేటి గౌతం గణేష్,అంకం ప్రవల్లిక,అరిగెల లక్ష్మీదుర్గ అనురాధలు.



## మే 1న సిపిఎస్‌పై ఉద్యోగుల ఉప్పెన

**తిరుమల, మార్చి 13 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతిపక్షంలో ఉన్నపుడు ప్రజాసంకల్పయాత్ర చేపట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఉద్యోగులకు ఇచ్చిన హామీని నెరవేర్చకపోవడంతో మే 1న సిపిఎస్ ఉద్యోగుల ఉప్పెన కార్యక్రమం చేపడుతున్నట్లు రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగుల అసోసియేషన్ ఉపాధ్యక్షుడు చీర్ల కిరణ్ తెలిపారు. మే 1న భారీ ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు ఉప్పెన కార్యక్రమానికి హాజరై సిపిఎస్ రద్దుపై నినదించడం జరుగుతుందన్నారు. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో ఉద్యోగులకు సిపిఎస్ రద్దుచేస్తామని చెప్పిన జగన్ ఇప్పుడు జిపిఎస్,బిపిఎస్ అని ఉద్యోగులను మోసం చేశారని విమర్శించారు. సిపిఎస్ ఉద్యోగులను మోసం చేసి ప్రయత్నం ప్రభుత్వం మానుకోవాలన్నారు. ఉద్యోగుల పక్షాన నిలబడి, సిపిఎస్‌ను రద్దుచేసి పాత ఫెన్షన్‌ను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తున్నట్లు కిరణ్ తెలిపారు.

## ఇటు నిత్య కళ్యాణం, అటు మృత్యుంజయ అభిషేకాలు

### కా ని భక్తులతో కళకళలాడిన శ్రీకాళహస్తీశ్వరాలయం



మృత్యుంజయస్వామికి అభిషేకాలు నిర్వహిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి, మార్చి 13 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లాలోని శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిటకిట లాడింది. ఆలయంలో సోమవారం శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు.దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు.కాగా ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓవైపు స్వామి అమ్మ వార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయ స్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది.

**నిత్యకళ్యాణంకు విశేష స్పందన:**
శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహత్యామో ఆలయంలోని కంచు గడపదాటితే ఇక బయటి ప్రపంచంగుర్తుకురాదు. ఆధ్యాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటుచేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమూలు నిర్వహించారు.

**మృత్యుంజయునికి షోడషాభిషేకాలు:**
శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమవారం ప్రత్యేకా భిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదోఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈనేపధ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు.ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆలయంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్నపుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించే వారు.ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు నివృత్తి కోసం పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజుకాబట్టి షోడషాభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది,పచ్చకర్పూరంతో అభిషేకాలు నిర్వహించారు.ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. అనం తరం పలురకాల సుగంధ పరిమళపుష్పాలు,గజమాలలు, వెండి నాగాభరణలతో శోభాయమానంగా అలంకరించి ధూప,దీపనైవేద్యాలను మహా మంగళ హారతు లిచ్చారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ

నెం.17/టిఓ/2022-23 **ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన** తేదీ:09.03.2023

పనిపేరు: కాకినాడలోని II అదనపు జూనియర్ సివిల్ జడ్జి యొక్క క్వార్టరు నెం.B-3 కి అత్యవసర మరమ్మతులు. అంచనా విలువ: రూ.4.70 లక్షలు. బిడ్ డాక్యుమెంటు డౌన్‌లోడ్ మరియు స్వీకరణ తేదీలు:17.03.2023న @ ఉ.10.30 గం.ల నుండి 31.03.2023న మ.3.30గం.లు. తదుపరి వివరములకు: www.eprocurement.gov.in. ఫోన్ నెం.0884-2367626.

సం/-.ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (R&B),R&B డివిజను, కాకినాడ.

DIPR.No.8055/CL/Advt/1/1/2022-23 తేదీ: 13.03.2023

Ref: B1/93/2023, date: 12-03-2023

స్పెషల్ కలెక్టర్ ( భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు
రాజమహేంద్రవరం

ఫారం - సి
(10 ఎ మినహాయింపు ఇచ్చినప్పుడు చట్టంలోని 11వ విభాగం క్రింద)
(6/12 నియమం చూడండి)
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, అల్లూరి సీతారామరాజు జిల్లా.

క్రింద చూపిన విధముగా, ప్రజా ప్రయోజనం అంటే పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద ముంపునకు గురగుచు భూమిని కోల్పోయి నిర్వాసితులు అవుతున్న వర రామచంద్రపురం మండలం, కొటారుగొమ్ము గ్రామం లోని గిరిజన రైతులకు భూమిని కేటాయించు నిమిత్తము భూమి స్థల సేకరణ నిమిత్తం ఏటపాక మండలం, రామగోపాలపురము గ్రామము నందు ఎ. 9.34 సెంట్లు భూమి అవసరమని స్పెషల్ కలెక్టరు (భూ సేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు భావిస్తున్నారు.

మండలం: ఏటపాక — షెడ్యూల్ — గ్రామం: రామగోపాలపురము

| క్రమ సంఖ్య | సర్వే నెం సబ్ డివిజన్ నెం | పూర్తి విస్తీర్ణం ఎకరాలు | భూ సేకరణకు సేకరించిన విస్తీర్ణం ఎకరాలు | భూ స్వభావం | యజమాని / పట్టాదారుని పేరు లేదా అనుభవదారునిపేరు | దిక్కులువివరములు: ఉత్తరం | తూర్పు | దక్షిణం | పడమర | భూమి పై వున్న భవనములు లేదా మొక్కలు లేదా ఇతరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10) | (11) |
| 1 | 111 | 9.34 | 9.34 | జిరాయితీ పుంజ | నలజాల శ్యాంప్రసాద్ తండ్రి సత్యనారాయణ | సర్వే నెం 109 | సర్వేనెం. 111 | సర్వేనెం. చిన్న నల్లకుంట | సర్వే నెం. 110 | జామాయిల్ |
| మొత్తం: | | 9.34 | 9.34 | | | | | | | |

పని గంటల సమయంలో ఏదేని పని రోజున పని గంటలలో(సమయంలో) స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి కార్యాలయంలో భూమి యొక్క ప్లాన్ ను పరిశీలించవచ్చు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఏటపాక యూనిట్-1, చింతూరు వారు మరియు వారి సిబ్బంది భూమిలోకి ప్రవేశించి సర్వే చేయడానికి, ఏదైనా భూమి మట్టాలను తీసుకోవడానికి, భూమి క్రింద పొరను త్రవ్వడానికి లేదా తొలచడానికి మరియు వారి పనిని సరిగ్గా అమలు చేయడానికి అవసరమైన అన్నీ ఇతర చర్యలను చేయడానికి స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు అధికారాన్ని ఇవ్వడమైనది.

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి యొక్క ముందస్తు అనుమతి లేకుండా ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి ఏ విధమైన లావా దేవీలు చేయకూడదు లేదా అటువంటి భూమి పై ఏ విధమైన ఋణ భారములను సృష్టించరాదు.

భూసేకరణకు ఏవైనా అభ్యంతరాలు వుంటే, మరియు నష్ట పరిహారం సంప్రదింపుల ద్వారా పరిష్కారం కోసం ఆసక్తి ఉన్న/ప్రభావిత వ్యక్తులందరి క్లెయిములను ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 15(పదిహేను) రోజులు లోపు భూమిపై ప్రయోజనం వున్న వ్యక్తి దాఖలు చేయవచ్చును.

సం//- సి.వి. ప్రవీణ్ ఆదిత్య, ఐ.ఏ.యస్
స్పెషల్ కలెక్టర్, ( భూసేకరణ) (FAC)
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

Ref: B1/99/2023, date: 11 -03-2023

స్పెషల్ కలెక్టర్ ( భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

ఫారం - సి
ప్రకటన ద్వారా పబ్లిక్ నోటీసు
(10 ఎ మినహాయింపు ఇచ్చినప్పుడు చట్టంలోని 11 వ విభాగం క్రింద),
(6/12 నియమం చూడండి) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, అల్లూరి సీతారామరాజు జిల్లా

క్రింది చూపిన విధముగా ప్రజా ప్రయోజనం అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద ముంపునకు గురగుచు భూమిని కోల్పోయి నిర్వాసితులు అవుతున్న వర రామచంద్ర పురం మండలం, ములకలపల్లి మరియు ఇప్పూరు గ్రామం లోని గిరిజన రైతులకు భూమిని కేటాయించు నిమిత్తము భూమి స్థలసేకరణ నిమిత్తం ఏటపాక మండలం, మడిమేరు గ్రామము నందు ఎ .9.75 సెంట్లు భూమి అవసరమని స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు. రాజమహేంద్రవరం వారు భావిస్తున్నారు.

మండలం: ఏటపాక — షెడ్యూలు — గ్రామం: మడిమేరు

| క్రమ సంఖ్య | సర్వే నెం సబ్ డివిజన్ నెం | పూర్తి విస్తీర్ణం ఎకరాలు | భూ సేకరణకు సేకరించిన విస్తీర్ణం ఎకరాలు | భూ స్వభావం | యజమాని/ పట్టాదారుని పేరు లేదా అనుభవదారుని పేరు | దిక్కులు వివరములు: ఉత్తరం | తూర్పు | దక్షిణం | పడమర | భూమి పై వున్న భవనములు లేదా మొక్కలు లేదా ఇతరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10) | (11) |
| 1 | 3/2 | 1.05 | 1.05 | జిరాయితీ పుంజ | పాకల శ్రీలత భర్త కాంతారావు | సర్వే నెం 3/1 | సర్వే నెం తెలంగాణా | సర్వే నెం 3 వాగు | సర్వే నెం 1 వాగు | జామాయిల్ |
| 2 | 3/4 | 5.00 | 5.00 | జిరాయితీ పుంజ | పాకల శ్రీలత భర్త కాంతారావు | సర్వే నెం 3/3 వాగు | సర్వే నెం8 కన్నాయి గుడెం | సర్వే నెం 3/5 | సర్వే నెం 1&2 వాగు | జామాయిల్ |
| 3 | 4/1 | 3.70 | 3.70 | జిరాయితీ పుంజ | పాకల శ్రీలత భర్త కాంతారావు | సర్వే నెం 3 | సర్వే నెం 9 | సర్వే నెం 4/2 | సర్వే నెం 5 వాగు | జామాయిల్ |
| మొత్తం | | 9.75 | 9.75 | | | | | | | |

పని గంటల సమయంలో ఏదేని పని రోజున పని గంటలలో (సమయంలో) స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి కార్యాలయంలో భూమి యొక్క ప్లాన్ ను పరిశీలించవచ్చు. స్పెషల్: డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఏటపాక యూనిట్-1, చింతూరు వారు మరియు వారి సిబ్బంది భూమిలోకి ప్రవేశించి సర్వే చేయడానికి, ఏదైనా భూమి మట్టాలను తీసుకోవడానికి, భూమి క్రింద పొరను త్రవ్వడానికి లేదా తొలచడానికి మరియు వారి పనిని సరిగ్గా అమలు చేయడానికి అవసరమైన అన్నీ ఇతర చర్యలను చేయడానికి స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు అధికారాన్ని ఇవ్వడమైనది.

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి యొక్క ముందస్తు అనుమతి లేకుండా ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి ఏ విధమైన లావా దేవీలు చేయకూడదు లేదా అటువంటి భూమి పై ఏ విధమైన ఋణ భారములను సృష్టించరాదు. భూసేకరణకు ఏవైనా అభ్యంతరాలు వుంటే, మరియు నష్ట పరిహారం సంప్రదింపుల ద్వారా పరిష్కారం కోసం. ఆసక్తి ఉన్న/ప్రభావిత వ్యక్తులందరి క్లెయిములను ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 15(పదిహేను రోజులు లోపు భూమిపై ప్రయోజనం వున్న వ్యక్తి దాఖలు చేయవచ్చును.

సం//- సి.వి. ప్రవీణ్ ఆదిత్య, ఐ.ఏ.యస్
స్పెషల్ కలెక్టర్, ( భూసేకరణ) (FAC)
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

వార్త

సముద్ర తీరాన్ని దాటిపోయేవారు భిన్న ప్రదేశాలను మారుస్తారే కాని, తమ అభీష్టాన్ని మాత్రం మార్చుకోరు.

-హోరేస్

# తెలుగు పాటకు విశ్వఖ్యాతి

కళలకు ఎల్లలు లేవు. తెలుగు చలన చిత్రంలోని పాట ఆస్కార్ పురస్కారం అందుకోవడంతో ఈ విషయం మరోసారి నిరూపితమైంది. రాజమౌళి దర్శకత్వంలో రూపొందిన 'ఆర్ ఆర్ ఆర్' చిత్రంలోని 'నాటు నాటు' పాటకు 'బెస్ట్ ఒరిజినల్ సాంగ్' కేటగిరిలో పురస్కారం లభించడం నిజంగానే చరిత్రాత్మకం. అదేవిధంగా 'ది ఎలిఫెంట్ విస్పరర్స్' డాక్యుమెంటరీ చిత్రానికి కూడా ఆస్కార్ లభించడం విశేషం. అంటే ఈసారి ఆస్కార్ పురస్కారాలు రెండు భారతీయ చిత్రాలకు లభించాయన్నమాట. ఆర్‌ఆర్‌ఆర్ చిత్రంలోని పాట ఇప్పటికే ఎంతో జనాదరణ పొందడమేగాక అంతర్జాతీయ ప్రశంసలు, అవార్డులు కూడా అందుకొంది. గత సంవత్సరం విడుదలైన ఈ చిత్రం రాజమౌళి దర్శకత్వం వహించిన మిగిలిన చిత్రాలకంటె ఎక్కువ వసూళ్లు చేసినట్లుగా చెబుతారు. అలా ఆర్థికంగానే గాక, అత్యున్నతమైన ఆస్కార్ పురస్కారం కూడా అందుకొని ఈ చిత్రం అంతర్జాతీయంగా కూడా పేరు ప్రతిష్టలు సాధించిందని చెప్పవచ్చు. 'నాటు నాటు' పాటకు చిత్రంలో అభినయించిన జూనియర్ ఎన్టీఆర్, రామ్‌చరణ్‌లకు కూడా విశేష ప్రశంసలు లభించాయి. ముఖ్యంగా సంగీతాన్ని అందించిన కీరవాణి, గీతరచన చేసిన చంద్రబోస్‌లకు దేశవిదేశాల్లోని అభిమానులందరు బ్రహ్మరథం పట్టారు. పాటను ఆలపించిన యువ నేపథ్య గాయకులు రాహుల్ సిప్లిగంజ్, కాలభైరవలకు కూడా విశేషమైన ప్రశంసలు లభించాయి. ఈ పాట ఆస్కార్‌కు నామినేట్ అయినప్పటి నుంచే పురస్కారం లభించవచ్చనే ఊహాగానాలు కూడా పెరిగాయి. ఆస్కార్ అవార్డు గెలుపొందడానికి అవసరమైన అన్ని అర్హతలు గల పాటగా కూడా ప్రచారం జరిగింది. ఒక తెలుగు పాట ఆస్కార్‌కు నామినేట్ అయిందన్నప్పుడే 'ఆర్ ఆర్ ఆర్' చిత్రం చరిత్ర సృష్టించినట్లు భావించారు. గతంలో శంకరాభరణం వంటి సంగీత ప్రధాన చిత్రాలకు ఈ గౌరవం కోసం ప్రయత్నాలు జరిగినా అవి ఆశించిన ఫలితాన్ని అందించలేకపోయాయి. ఓ తెలుగు చిత్రం ఆస్కార్‌కు నామినేట్ కావడం కూడా ఇదే మొదటిసారి. నామినేట్ అయినా చాలా చిత్రాలు అవార్డును చేరుకోలేక పోతాయి. కానీ నాటు నాటు పాట మాత్రం నామినేషన్ నుంచి పురస్కారం పొందడం దాకా వెళ్లి భారతీయ చలన చిత్ర చరిత్రలోనే సరికొత్త రికార్డు సృష్టించింది. పాశ్చాత్య దేశాలకు చెందిన 105 మంది జ్యూరీ సభ్యులు పోటీపడిన అయిదు పాటల్లో 'నాటు నాటు'ను ఎంపిక చేయడంలోనే ఆ పాటలోని ప్రత్యేకత స్పష్టమవుతోంది. కోట్ల మంది హృదయాలను కొల్లగొట్టిన పాటగా ఆస్కార్ న్యాయనిర్ణేతల బృందం ఈ పాటను అభివర్ణించడం గమనించవలసిన అంశం. లేడీగాగా, టేలర్‌స్విఫ్ట్, రెహనా వంటి ప్రపంచ ప్రఖ్యాత గాయనీమణుల పాటను కూడా వెనక్కునెట్టి గోల్డెన్‌గ్లోబ్ అవార్డును కైవసం చేసుకున్నప్పుడే ఈ పాటలోని గొప్పతనం అందరికీ అర్థమైంది. మొత్తానికి తెలుగుదనంతో ఆస్కార్ మెట్లెక్కిన ఈ పాట పురస్కారం కైవసం చేసుకుని జేజేలు అందుకుంది. వివిధ భారతీయ భాషలలో గతంలోనే కొన్ని ఆస్కార్ పురస్కారాలు లభించినా, దక్షిణాది నుంచి ఒక చిత్రానికి లభించడం కూడా ఇదే మొదటిసారి. 1982లో విడుదలైన 'గాంధీ' సినిమాకు ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్‌గా భానుఅథయ్యా తొలిసారి ఆస్కార్ అందుకుని చరిత్ర సృష్టించారు. తర్వాత ప్రముఖ దర్శకుడు సత్యజిత్‌రే సినీరంగానికి చేసిన విశేష సేవలకు గాను 1992లో ఆస్కార్ కమిటీ గౌరవ పురస్కారాన్ని అందజేసింది. ఆ తర్వాత 81వ ఆస్కార్ (2009)వేడుకల్లో 'స్లమ్‌డాగ్ మిలియనీర్' చిత్రానికి రెండు అవార్డులు లభించాయి. ఉత్తమ ఒరిజినల్ సాంగ్, ఉత్తమ ఒరిజినల్ స్కోర్ విభాగాల్లో రెండు అవార్డులూ ప్రముఖ సంగీత దర్శకుడు ఎఆర్ రెహ్మాన్‌కే లభించడం అప్పట్లో ప్రపంచమంతా సంచలనం కలిగించింది. అలాగే బెస్ట్ సౌండింగ్ మిక్సింగ్ విభాగంలో రసూల్, బెస్ట్ ఒరిజినల్ సాంగ్ విభాగంలో రచయిత గుల్జార్ ఆస్కార్ అందుకున్నారు. అయితే స్లమ్‌డాగ్ మిలియనీర్ కూడా ఆంగ్ల చిత్రమే. ఆ తర్వాత వివిధ చిత్రాలు ఆస్కార్ కోసం పోటీపడినా, 2019లో ఉత్తమ డాక్యుమెంటరీ చిత్రంగా 'పీరియడ్ ఎండ్ ఆఫ్ ఎ సెంటెన్స్' మాత్రమే ఈ పురస్కారం అందుకోగలిగింది. అమెరికా లాస్‌ఏంజెల్స్‌లోని డోల్బీ థియేటర్‌లో జరిగిన 95వ వేడుకల్లో 'బెస్ట్ ఒరిజినల్ సాంగ్' కేటగిరిలో 'నాటు నాటు' పాటతో పాటు ఇతర దేశాలకు చెందిన మరో నాలుగు పాటలు కూడా పోటీ పడ్డాయి. చివరి వడపోతలో 'నాటు నాటు' ఎంపికయింది. అలాగే మరో రెండు భారతీయ చిత్రాలు ఈ యేడాది ఆస్కార్ బరిలో నిలిచాయి. ప్రముఖ దర్శకురాలు కార్తీకి గోన్సాల్వేస్ రూపొందించిన 'ది ఎలిఫెంట్ విస్పరర్స్' బెస్ట్ డాక్యుమెంటరీ షార్ట్ సబ్జెక్ట్ విభాగంలో నామినేషన్ దక్కించుకుంది. శౌనక్‌సేన్ దర్శకత్వం వహించిన 'ఆల్‌దట్‌బ్రీత్స్' బెస్ట్ డాక్యుమెంటరీ ఫీచర్ ఫిల్మ్ విభాగంలో నామినేట్ అయింది. వాటిలో 'ది ఎలిఫెంట్ విస్పరర్స్' ఒక్కటే చివరికి ఆస్కార్‌కు చేరువయింది. ఈ 95వ ఆస్కార్ వేడుకల్లో పది నామినేషన్స్ దక్కించుకుని, ఏడు కేటగిరీల్లో ఒక అమెరికన్ కామెడీ సినిమా కొత్త చరిత్ర సృష్టించింది. అలాగే 'ఆల్ దట్ బ్రీత్స్' చిన్న సినిమా తృటిలో అవార్డు కోల్పోయింది. ఎన్నో రోజులుగా, అందరిలో ఎంతో ఉత్సుకతను పెంచుతూ, ఆశలు పెంచుతూ 'ఆర్ ఆర్ ఆర్' సినిమా ఆస్కార్ అవార్డులకు నామినేట్ కావడమేగాక అవార్డు కూడా అందుకోవడంతో తెలుగు సినిమా ఖ్యాతి మరోసారి ఖండాంతరాలకు వ్యాపించింది. సంగీత దర్శకుడు కీరవాణి, గీతరచయిత చంద్రబోస్ ఆస్కార్ వేదికపై నిలుచుని పురస్కారం అందుకొంటుండగా ప్రతి తెలుగు హృదయమేగాక భారతీయులందరు కూడా ఎంతో ఆనందాన్ని పొందారు. ప్రపంచంలో అత్యున్నతమైన ఈ సినిమా పురస్కారాన్ని ముందు ముందు మరిన్ని భారతీయ చిత్రాలు ముఖ్యంగా మరిన్ని తెలుగు చిత్రాలు అందుకోవాలని ఆకాంక్షిద్దాం.

చెప్పదలచిన దానిని గురించి పూర్తిగా ఆలోచించు గాని, ఆలోచించిందంతా చెప్పకు. ఆలోచనలన్నీ నీవే అయినా, నీ మాటలన్నీ నీవిగా మిగలవు.



డెలాని

చిన్న చిన్న గౌరవమర్యాదలు, ఆదరాభిమానాలు సామాజిక జీవితంలో కనబరచడం ద్వారా మన స్వభావానికి నిండుదనం వస్తుంది.



కెల్లీ

## ప్రజావాక్కు



### వలంటీర్‌లకు ఎవరు జీతాలివ్వాలి?

రాష్ట్రంలో వలంటీర్ల అధికారిక విధులేంటని న్యాయస్థానం ప్రశ్నిస్తోంది. ముఖ్యమంత్రి ఇప్పటికే వారు ఉద్యోగులే కాదని స్పష్టంగా చెప్పారు. అయితే పలువురు మంత్రులు, అధికార పార్టీ శాసనసభ్యులు వలంటీర్లను అధికార పార్టీ కోసం పని చేయాలని సమావేశాలు పెట్టి మరీ ఆదేశిస్తున్నారు. వారు అధికార పార్టీ ప్రయోజనాల కోసమే నియమించబడ్డారు అనేది సుస్పష్టం. అలాగే నియమితులైన వలంటీర్లు అందరూ అధికార పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులే. మరి వారికి నెలనెలా వేతనాలు ప్రభుత్వం చెల్లించడమేమిటి? వారి వేతనాలు పార్టీ చెల్లించాలి కానీ ప్రభుత్వం కాదు కదా? రాష్ట్ర గవర్నర్ ఈ మేరకు ప్రభుత్వానికి స్పష్టంగా ఆదేశించాలి. ఇప్పటి వరకు చెల్లించిన మొత్తాన్ని అధికార పార్టీ నుంచి రాబట్టాలి.

-ఉప్పలపాటి రాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### టిఆర్టీ నోటిఫికేషన్ కోసం ఎదురుచూపులు!

ఎనభైవేల ఉద్యోగాల్లో భాగంగా ఇప్పటికే వివిధ ఉద్యోగాలకి ఆర్థికశాఖ అనుమతి ఇవ్వడం నోటిఫికేషన్లు జారీ కావడం జరుగుతుంది. కానీ టెట్‌ముగిసి 10నెలలవుతున్నా ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి టిఆర్టీ నోటిఫికేషన్ జారీకి ఆర్థికశాఖ అనుమతి ఇవ్వకపోవడంవల్ల నాలుగు లక్షల మంది అభ్యర్థులు నిరాశలో ఉన్నారు. టీచర్ల పదోన్నతులు బదిలీల ప్రక్రియ హై కోర్టులో చిక్కువీడితే రాబోయే ఏప్రిల్, మే నెలలో ఈ ప్రక్రియ పూర్తి చేసినతర్వాత మళ్లీకొత్తగా టీచర్ల ఖాళీలు 9600నుండి 15వేల వరకు టీచర్‌పోస్టుల ఖాళీలవివరాలు వెల్లడి అవుతాయి. కొత్త ఖాళీలకు మే లేదాజూన్‌లో ఆర్థికశాఖ అనుమతి ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తే అప్పుడు టెట్ నిర్వహిస్తే జులై, ఆగస్టు తర్వాతనే టిఆర్టీ నోటిఫికేషన్ జారీ అయ్యే అవకాశం ఎక్కువ ఉంది. మళ్లీటెట్‌అవసరం లేదనుకుంటేఉపాధ్యాయ ఖాళీలభర్తీకి టిఆర్టీ నోటిఫికేషన్ జూన్‌లో జారీ అయ్యే అవకాశం ఉంది.

-రావుల రామ్మోహన్‌రెడ్డి, హైదరాబాద్

### క్రిమినల్ చర్యలు తీసుకోవాలి

రాష్ట్రంలో శాసనమండలి ఓటర్ల నమోదులో అనేక అక్రమాలు చోటుచేసుకోవడం, కొంతమంది అధికారులు నిబంధనలకు విరుద్ధంగా అధికార పార్టీ అభ్యర్థులకు అనుకూలంగా సమావేశాలు నిర్వహించడంపై వివిధ రాజకీయ పక్షాలు ఆధారాలతోసహా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఎన్నికల సంఘం ఫిర్యాదులపై తక్షణం దర్యాప్తు జరిపి నిజానిజాలను నిగ్గు తేల్చాలి. తప్పులు జరిగితే చట్టప్రకారం క్రిమినల్ ప్రాసిక్యూషన్ చర్యలు తీసుకొని దోషులను కఠినంగా శిక్షించాలి.

-జి.భారతీదేవి, ఏలూరుజిల్లా

### పొలాల బీడు దేనికి సంకేతం?

రాష్ట్రంలో రబీ సాగు విస్తీర్ణం 10 లక్షల ఎకరాలు తగ్గిందన్న వార్త వ్యవసాయ రంగం దుస్థితికి అద్దంపడుతున్నది. వర్షాలు సమృద్ధిగా పడినా పొలాలు బీడు పెడుతున్నారంటే పాలకులు వాస్తవ పరిస్థితి మదింపు చేసుకోవాలి. మరోవైపు ఊళ్లకు ఊళ్లే బతుకుతెరువు కోసం వలస బాటపడుతున్నాయి. రుణాల ఊబిలో చిక్కుకున్న రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. రాష్ట్రంలో కరవు మాటే లేదన్న ముఖ్యమంత్రికి ఈ నిజాలు తెలియవా? 70శాతం ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడిన రాష్ట్రంలో ఇలాంటి దౌర్భాగ్య స్థితిలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమవుతుంది. పాలకులు మోసపూరిత మాటలు కట్టిపెట్టి వ్యవసాయం లాభసాటి వృత్తిగా కొనసాగడానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలి. రైతు సంఘాల సమావేశాలు ఏర్పాటు చేసి వారి సలహా, సూచనల మేరకు సత్వర నిర్ణయాలు తీసుకుని వ్యవసాయ రంగాన్ని గాడిన పెట్టాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### బస్సులలో వికలాంగుల సీట్లు

తెలంగాణ రాష్ట్రంలోని ఆర్టీసీ బస్సులలో వికలాంగుల కోసం కేటాయించిన సీట్లలో వికలాంగులకు కూర్చునేఅవకాశం ఇవ్వాలి. కానీ అలా జరగడం లేదు. ఇతరులు ఆ సీట్లో కూర్చొని వికలాంగులకు సీటు ఇవ్వడం లేదు. వికలాంగులు ఇబ్బందులు పడుతున్నారు. డ్రైవర్, కండాక్టర్ తప్పనిసరిగావారికి కేటాయించిన సీట్లలో వారే కూర్చునే విధంగా చూడాలి. ఇతరులు కూర్చుంటే 500రూపాయల ఫైన్ వేసేవిధంగా ప్రభుత్వం నిబంధనలనురూపొందించాలి. వికలాంగులులేకపోతేవృద్ధులు, బాలింతలు, మహిళలు కూర్చునే విధంగా తగిన చర్యలు తీసుకోవాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

### వినియోగదారులకు న్యాయం జరిగేనా?

వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం 1986 ప్రకారం తమ అవసరార్థం వస్తువులు లేదా సేవలు కొనుగోలు చేసేవారు వినియోగదారులు. కొనుగోలుదారు అనుమతితో ఆ వస్తువులు, సేవలు వినియోగించుకునేవారు సైతం వినియోగదారులే. ఈ నిర్వచనం ప్రకారం మన అందరం ఏదో ఒకరకంగా వినియోగదారులమే. టెక్నాలజీ కొత్త పుంతలు తొక్కుతున్న తరుణంలో నకిలీ వస్తువులు కూడా అధికమవుతున్నాయి. నకిలీ వస్తువులు, ఎమ్మార్పీ కన్నా అధికంగా విక్రయించడం లాంటి వాటిని అరికట్టేందుకు వినియోగదారుల సమాచార కేంద్రం కృషి నామమాత్రంగా ఉంటే న్యాయం ఎలా జరుగుతుంది.

-దాసండ్ల పోషమల్లయ్య, జగిత్యాలజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మహిళా బిల్లుకు మోక్షమెప్పుడు?

*కేంద్రంలోని ప్రభుత్వం అధి కారంలోకి వచ్చి తొమ్మిది సంవత్సరాలు పూర్తి కావస్తున్నా ఇంకా బిల్లు ముందుకు కదలలేదు. ప్రస్తుతం లోక్‌సభలో 14 శాతం, రాజ్యసభలో 11శాతం మాత్రమే మహిళా సభ్యులు ఉన్నారు. దీనిని బట్టి మహిళా రిజర్వేషన్ బిల్లు అవశ్యకత తెలుసుకోవచ్చు. మహిళలకు రాజకీయాల్లో భాగస్వామ్యం కావాలంటే 33 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందవలసి ఉంది. కేంద్రంలో పూర్తి స్థాయి మెజార్టీలో ఉన్న బిజెపి ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించి చట్టంగా తీసుకురావాల్సిన అవసరం ఉంది. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టం చేయాలనే ఆలోచనకు మూలం గ్రామ పంచాయతీల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తూ చేసిన రాజ్యాంగ సవరణ. గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవుల్లో మూడింట ఒక వంతు (33 శాతం) మహిళలకు కేటాయిస్తూ 1993లో జరిగిన రాజ్యాంగ సవరణ ఈ బిల్లుకు మూలం.*

**డా.జొన్నకూటి ప్రమోద్‌కుమార్**

మూడు దశాబ్దాలుగా కేంద్రంలోని ప్రభుత్వాలు మహిళా రిజర్వేషన్ బిల్లుపై నాన్చుడు ధోరణి అవలంభిస్తున్నాయి. రాజకీయ సామాజిక ఆర్థిక రంగాల్లో మహిళలకు సరైన ప్రాతినిధ్యం లభించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుంది. మహిళా రిజర్వేషన్ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందినప్పటికీ లోక్‌సభ ఆమోదం పొందలేదు. సోమవారం నుండి జరిగే రెండో విడత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించి మహిళల రుణం తీర్చుకోవాల్సిన అవసరం ఉంది. 2014,2019 ఎన్నికల సమయంలో బిజెపి తన మేనిఫెస్టోలో మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతు తెలిపి పార్లమెంటులో ఆమోదిస్తామని హామీ ఇచ్చారు. కేంద్రంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది సంవత్సరాలు పూర్తి కావస్తున్నా ఇంకా బిల్లు ముందుకు కదలలేదు. ప్రస్తుతం లోక్‌సభలో 14 శాతం, రాజ్యసభలో 11శాతం మాత్రమే మహిళా సభ్యులు ఉన్నారు. దీనిని బట్టి మహిళా రిజర్వేషన్ బిల్లు అవశ్యకత తెలుసుకోవచ్చు. మహిళలకు రాజకీయాల్లో భాగస్వామ్యం కావాలంటే 33 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందవలసి ఉంది. కేంద్రంలో పూర్తి స్థాయి మెజార్టీలో ఉన్న బిజెపి ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించి చట్టంగా తీసుకురావాల్సిన అవసరం ఉంది. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టం చేయాలనే ఆలోచనకు మూలం గ్రామ పంచాయతీల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తూ చేసిన రాజ్యాంగ సవరణ. గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవుల్లో మూడింట ఒక వంతు (33 శాతం) మహిళలకు కేటాయిస్తూ 1993లో జరిగిన రాజ్యాంగ సవరణ ఈ బిల్లుకు మూలం. మహిళా రిజర్వేషన్ బిల్లును 1996 సెప్టెంబరు 12న అప్పటి ప్రధాన మంత్రి హెచ్‌డి దేవెగౌడ నేతృత్వంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం మొదటిసారి లోక్‌సభలో ప్రవేశపెట్టింది. అయితే ఇప్పటికీ ఇది చట్టరూపం దాల్చలేదు. లోక్‌సభ, శాసనసభ స్థానాల్లో 33శాతం స్థానాలను మహిళలకు కేటాయించాలని, చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచాలని, వారి ప్రతిభాపాటవాలను దేశం కోసం, ప్రజల కోసం వినియోగించుకోవాలనే లక్ష్యంతో ఈ బిల్లును ప్రవేశపెట్టారు. మూడు సార్వత్రిక ఎన్నికల్లో రొటేషన్ ప్రాతిపదికపై ఈ రిజర్వేషన్లను అమలు చేయవలసి ఉంటుంది. అంటే మూడు సార్వత్రిక ఎన్నికల్లో ఒకసారి మాత్రమే ఒక నియోజకవర్గాన్ని మహిళలకు కేటాయిస్తారు. మహిళా రిజర్వేషన్ బిల్లును 1996 సెప్టెంబరు 12న అప్పటి ప్రధాన మంత్రి హెచ్‌డి దేవగౌడ నేతృత్వంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం మొదటిసారి లోక్‌సభలో ప్రవేశపెట్టింది. కానీ దీనికి ఆమోదం లభించలేదు. గీతాముఖర్జీ నేతృత్వంలోని సంయుక్త పార్లమెంటరీ కమిటీకి ఈ బిల్లును నివేదించింది. ఈ



కమిటీ తన నివేదికను 1996 డిసెంబరు 9న లోక్‌సభకు సమర్పించింది. 1998 జులై 13న ఈ బిల్లును ప్రవేశపెట్టేందుకు అప్పటి న్యాయశాఖ మంత్రి ఎం తంబిదురై (ఎన్డీయే ప్రభుత్వం) సమాయత్తమవుతుండగా, ఆర్జేడి ఎంపి సురేంద్రప్రసాద్ యాదవ్ సభ వెల్‌లోకి వెళ్లి స్పీకర్ జిఎంసి బాలయోగి వద్దనున్న ఈ బిల్లు ప్రతులను లాక్కొని చింపేశారు. ఈ బిల్లును 1999లో ఎన్డీయే ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. కానీ ఆమోదం లభించలేదు. 2002లో మరోసారి ప్రవేశపెట్టింది. దీనికి మద్దతిస్తామని కాంగ్రెస్, వామపక్షాలు హామీ ఇచ్చాయి. 2003లో అప్పటి ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి నేతృత్వంలోని ప్రభుత్వం రెండుసార్లు ఈ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టింది. ఏకాభిప్రాయం కుదరకపోయినా ఈ బిల్లుకు ఆమోదం పొందాలనుకుంటున్నామని బిజెపి అప్పట్లో ప్రకటించింది. అదే సంవత్సరం మే నెలలో ప్రతిపక్ష ఎంపిలు లోక్‌సభ వెల్‌లోకి దూసుకెళ్లి, ఈ బిల్లును ప్రస్తుత రూపంలో అనుమతించబోమని స్పష్టం చేశారు. 2004లో లోక్‌సభ ఎన్నికలకు కాస్త ముందు వాజ్‌పేయి మాట్లాడుతూ ఈ బిల్లు నిలిచిపోవడానికి కారణం కాంగ్రెస్ పార్టీయేనని ఆరోపించారు. 2004 సార్వత్రిక ఎన్నికల్లో యూపిఏ కనీస ఉమ్మడి కార్యక్రమంలో ఈ బిల్లు గురించి ప్రస్తావించారు. తాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే లోక్‌సభ, శాసనసభల్లో మూడింట ఒక వంతు స్థానాలను మహిళలకు కేటాయిస్తూ చట్టం చేసేందుకు నాయకత్వం వహిస్తామని తెలిపింది. 2005లో బిజెపి ఈ బిల్లుకు సంపూర్ణ మద్దతు ప్రకటించింది. అయితే మహిళలకు కోటాలో కోటా కులం ప్రాతిపదికపై ఉండాలని బిజెపి నేతలు కొందరు డిమాండ్ చేశారు. ఈ బిల్లుకు కాలదోషం పట్టకూడదనే ఉద్దేశంతో 2008లో రాజ్యసభలో ప్రవేశపెట్టారు. రాజ్యాంగం (నూట ఎనిమిదవ సవరణ) బిల్లు, 2008 లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలలో మహిళలకు మొత్తం సీట్లలో మూడింట ఒక వంతు రిజర్వ్ చేయాలని కోరింది. ఈ బిల్లులోని అంశాలు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు రిజర్వు చేయబడిన మొత్తం సీట్లలో మూడింట ఒకవంతు ఆ సమూహాల మహిళలకు లోక్‌సభ, శాసనసభలలో రిజర్వు చేయబడుతుంది. రాష్ట్రం లేదా కేంద్రపాలిత ప్రాంతంలోని వివిధ నియోజకవర్గాలకు రొటేషన్ ద్వారా రిజర్వ్డు సీట్లను కేటాయించవచ్చు. ఈ సవరణ చట్టం ప్రారంభమైన 15 సంవత్సరాల తర్వాత మహిళలకు సీట్ల రిజర్వేషన్లు నిలిచిపోతాయి. 2010 మార్చి 9న ఈ బిల్లును రాజ్యసభ ఆమోదించింది. సమాజ్‌వాది పార్టీ, లాలూ ప్రసాద్ యాదవ్ నేతృత్వంలోని ఆర్జేడి ఈ బిల్లును గట్టిగా వ్యతిరేకించాయి. వెనుకబడిన కులాలకు చెందిన మహిళలకు మహిళా రిజర్వేషన్లలో ప్రత్యేక రిజర్వేషన్లు ఉండాలని ఈ పార్టీలు పట్టుబట్టాయి. ఈ బిల్లుకు మోక్షం కలగాలంటే లోక్‌సభ కూడా ఆమోదించవలసి ఉంది. లోక్‌సభలో ఆధిక్యత గల పార్టీ ప్రస్తుత అధికార బిజెపి దీనిని ఆమోదించే విధంగా పరిస్థితులను చక్కదిద్దగలుగుతుంది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, కేంద్రహోంశాఖ మంత్రి అమిత్‌షా తల్చుకుంటే మహిళా రిజర్వేషన్ల బిల్లును కూడా ఆమోదింపచేసి, ప్రజాదరణను సొంతం చేసుకోగలుగుతారు. ●

# యువతపై చెడు ప్రభావాన్ని చూపుతున్న మొబైల్‌ఫోన్లు!

**కోట దామోదర్**

మానవ మేధస్సును ఉపయోగించి ఎప్పటికప్పుడు అనేక కొత్త యంత్రాలు, సాంకేతికతలు ఆవిష్కరింపబడుతున్నప్పటికీ అవి మనిషిపై మంచి, చెడు ప్రభావాలను చూపడం సహజమే. నేడు మనిషి కనిపెట్టిన సాంకేతిక సాధనాల్లో ఒకటైన మొబైల్ ఫోన్ మానవాళికి ఒక పక్క విలువైన సమాచారాన్ని అందచేస్తున్నప్పటికీ మరో పక్క యువత విలువైన సమయాన్ని వృధా చేస్తోందని, వారిపై తీవ్ర దుష్ప్రభావం చూపుతుందని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోజుల్లో ఇంటర్నెట్ వల్ల ఎన్ని లాభాలో అన్ని నష్టాలు కూడా ఉన్నాయని అందరు అనుకుంటున్నారు. ఏదేమైనప్పటికీ లాభ, నష్టాలు అనేవి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మనం ఉపయోగించే పద్ధతిపై ఆధారపడి ఉంటుందన్న విషయం మాత్రం సుస్పష్టం. మొబైల్ ప్రధాన లక్ష్యాలు దూరంగా ఉన్న వారి సమాచారం తెలుసుకొనుటకు, వైద్యం, విద్య, బ్యాంకింగ్ సేవలు, రైలు, రవాణా సేవల సమాచారాన్ని అందించడంతో పాటు సందేశాలు పంపడం, సంగీతం వినడం, సినిమాలు చూడడం, చరిత్ర తెలుసుకోవడం, లాంటి చాలా ప్రయోజనాలు ఉన్నాయనేది అందరికి తెలిసిందే. ఈ మధ్యకాలంలో మొబైల్స్ వాడకం విపరీతంగా పెరిగిపోయిందని ఓ సర్వే వెల్లడించింది. నవంబరు 2022 సర్వే గణాంకాల ప్రకారం ప్రపంచ జనాభా 8 బిలియన్లు. అందులో 5.44 బిలియన్ మొబైల్స్ ఉపయోగిస్తున్నారు. ఈ ఆధునిక ప్రపంచంలో ఇది ప్రతి ఒక్కరికీ నిత్యావసర వస్తువుగా మారింది, మొబైల్ లేకుండా జీవించలేం అనే స్థాయికి చేరుకుంది. నేటి తరం వారు మాత్రం మొబైల్స్‌కి బానిసై నిద్ర లేచినప్పటి నుండి పడుకునే దాకా గంటల తరబడి అవసరం లేని విషయాల కోసం అమూల్యమైన సమయాన్ని వృధా చేస్తూ, పనికిరాని విషయాల మీద పట్టు సంపాదించి అవసరం లేని తగాదాలలో తలదూర్చి, పనికొచ్చే విషయాలను పక్కనపెట్టి తమ బంగారు భవిష్యత్తు కోసం ఆలోచన చేయకుండా మొబైల్స్‌తో కాలక్షేపం చేస్తున్నారు. మొబైల్ ఇప్పుడు కౌమారదశలో ఉన్న వారి దైనందిన జీవితంలో అంతర్భాగంగా ఉంది. మొబైల్ యువతపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని నిపుణులు చెబుతున్నప్పటికీ కొంత మంది యువత మొబైల్ ఆధారంగా విద్యార్థులకు తెలియని విషయాలను తెలుసుకోవడానికి ఒక అభ్యాస సాధనంగా ఉపయోగపడుతుందని నిరూపిస్తున్నారు. మొబైల్ ఫోన్ల ద్వారా ఆన్‌లైన్‌లో ప్రశ్నను శోధించడం, ఆన్‌లైన్‌లో వార్తలపై సమాచారాన్ని పొందడం, ఆన్‌లైన్‌లో విద్య వీడియోలను చూడటం వంటివి చేస్తున్నారు. మొబైల్‌ఫోన్‌లతో అభ్యాసన శైలి ప్రభావాన్ని పెంచడమే కాకుండా టీనేజ్ వారికి సులభంగా అధ్యయనం చేయడంలో కూడా ఇది సహాయపడుతుంది. కరోనా సమయంలో విద్య, ఉపాధి కల్పనలో అనేక మార్పులు వచ్చిన సంగతి అందరికి తెలిసిందే. ఇంటర్నెట్, మొబైల్ సేవలు విద్యార్థులకు ఇంటి నుండి చదువుకునే అవకాశాన్ని అందించాయి. ఉద్యోగులు కూడా కరోనా నుండి బయటపడటానికి ఇంటి నుండి పనిచేశారు. కంప్యూటర్, మొబైల్, కాలిక్యులేటర్ ఆవిష్కరణకు ముందు పిల్లలపై ఎలాంటి సాంకేతిక పరిజ్ఞాన ప్రభావం లేదు. తరగతి గదిలో ఉపాధ్యాయులు చెప్పిన గణిత లెక్కలు ఎలాంటి ఆధారం లేకుండా అవలీలగా చేసేవారు. కానీ కాలక్రమేణా కంప్యూటర్, మొబైల్, కాలిక్యులేటర్ రాకతో విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి లోపంతోపాటు బద్దకస్తులుగా తయారవుతున్నారు. అంతేకాకుండా మొబైల్ ఆవిష్కరణకు ముందు పిల్లలు, యువకులు ఇతరుల కంటే ఎక్కువ సృజనాత్మకతను కలిగి ఉండేవారు. అలాంటిది మొబైల్ వచ్చాక సృజనాత్మకతను కోల్పోతున్నారు. ఈవిషయాన్నీ తాజాగా అధ్యయనం చేసిన పరిశోధకులు వెల్లడించారు. మొబైల్ విడుదల చేసే రేడియేషన్ గుండెను దెబ్బతీస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఎక్కువ సేపు మాట్లాడటం వల్ల వినికిడి సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని, చెవి, ముక్కు, గొంతు నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎక్కువగా మొబైల్ ఫోన్లు వాడడం వల్ల మెదడుపై ప్రభావం చూపుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. అంతేకాకుండా ఈ మధ్య ఫుడ్‌కి సంబంధించిన అప్లికేషన్స్ రావడం వల్ల చాలామంది బయట నుండి ఫుడ్‌ఆర్డర్స్ చేస్తూ ఇంట్లో వంటికి ప్రాధాన్యత ఇవ్వడం లేదు. అందువల్ల అనారోగ్యాలకు గురవుతున్నారు. ఆరోజుల్లో టెక్నాలజీ లేదు కాబట్టి చుటుపక్కల వాళ్లు చెప్పేవే వార్తలు అనుకునేవారు. కానీ నేడు ఇంటర్నెట్ ప్రపంచంలో మానవ సంబంధాలన్నీ స్మార్ట్‌ఫోన్‌తోనే కాలం గడుపుతున్నాయి. గ్రామాల్లో కూడా వీధుల్లో కూర్చుని మాట్లాడుకునే వారు కరవయ్యారు. దీంతో పెద్దవాళ్లు కూడా సాయంత్రం అయితే చాలు టీవీల ముందు, లేదా ఫోన్ పట్టుకుని కాలం వెళ్లదీస్తున్నారు. ప్రతి ఒక్కరూ తమ మొబైల్స్‌తో సమయం వృధా చేసుకుకుంటూ మానవ సంబంధాలను దూరం చేసుకుంటున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను సోషల్‌మీడియా నుండి దూరంగా ఉంచాలి. వారిని సరైన మార్గంలో ఉంచడానికి సోషల్ మీడియా, మొబైల్ గేమ్స్ కాకుండా పుస్తక పఠనంపై ఆసక్తి పెంచాలి. తద్వారా భావోద్వేగ సమతుల్యతను కాపాడుకుంటూ ఉన్న శిఖరాలను అధిరోహించే అవకాశం ఉంది. ●

# పెరుగుతున్న ధరలను నియంత్రించలేరా?

**బొల్లిముంత సాంబశివరావు**

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రాజకీయ, ఆర్థిక విధానాల ఫలితంగా దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు నిరంతరం పెరుగుతూ ఉన్నాయి. పెరుగుతున్న ధరలు, పేద, సామాన్య ప్రజల జీవితాలను కల్లోలభరితం చేస్తున్నాయి. గత మూడు సంవత్సరాల వ్యవధిలో కుటుంబ ఖర్చురెట్టింపుపైగా పెరిగాయి. దేశంలో ఏర్పడిన ద్రవ్యోల్బణం, నిత్యావసర ఆహార పంటల ఉత్పత్తుల్లో స్వయం సమృద్ధి సాధించలేకపోవడం, విదేశాల నుంచి దిగుమతి చేసుకోవడం, ఆహార పంటలపై కార్పొరేట్ సంస్థల ఆధిపత్యం, బడా వ్యాపారుల లాభార్జన ధరల పెరుగుదలకు కారణంగా ఉన్నాయి. గత మూడు సంవత్సరాల కాలంలో ఆహార వస్తువుల ధరల పెరుగుదల ఈ విధంగా ఉంది. బియ్యం 2020లో కిలో 40 రూపాయలుంటే నేడు 55 నుంచి 60 రూపాయలకు పెరిగింది. జనవరి 2023లో సన్నబియ్యం ధర క్వింటాల్‌కు వెయ్యి రూపాయలు పెరిగింది. చింతపండు ధర విపరీతంగా పెరిగింది. అటవీ గిరిజనులకు చింతపండు వారి ఆదాయంలో కీలకమైన పంట. ప్రధానంగా గిరిజనుల నుంచి, గిరిజన కార్పొరేషన్ చింతపండును సేకరిస్తుంది. గిరిజనులకు ఎప్పుడు గిరిజన కార్పొరేషన్ న్యాయమైన ధర ఇవ్వలేదు. అదొక దోపిడీ దారుగా మారింది. న్యాయమైన ధర కోసం గిరిజనులు ఆందోళన చేస్తూనే ఉన్నారు. 2020లో గిరిజనుల దగ్గర గింజ చింతపండు 32 రూపాయలకు కొనుగోలు చేసింది. మైదాన ప్రాంత వ్యాపారులు మాత్రం 45 రూపాయల దాకా కొనుగోలు చేశారు. దీన్ని గమనిస్తే గిరిజన కార్పొరేషన్ దోపిడీ ఏవిధంగా ఉందో తెలుస్తుంది. చాలా సందర్భాల్లో గిరిజన కార్పొరేషన్, వ్యాపారులు అతి తక్కువ ధర ఇస్తున్నారు. గత మూడు సంవత్సరాల క్రితం 140 రూపాయలుగా ఉన్న చింతపండు నేడు కిరాణ షాపుల్లో 260 రూపాయలుగా ఉంది. కిలో 30 రూపాయలుగా ఉన్న గోధుమలు నేడు 40పైగా ఉంది. కందిపప్పు 150 నుంచి రూ.170చేరింది. పాలు మూడు సంవత్సరాల క్రితం లీటరు 60 రూపాయలైతే నేడు 70కి చేరింది. వంటగ్యాస్ సిలెండర్ ధర గత నాలుగేళ్లలో 56 శాతం పెరిగింది. 2019లో సిలిండర్ ధర 706.50 రూపాయలుగా ఉంటే నేడు రూ.1150కి పెరిగింది. గ్యాస్ ధర నిరంతరం పెరుగుతూ ఉంటే, అదేవిధంగా గ్యాస్‌పై ఇస్తున్న సబ్సిడీ తగ్గుతూ వస్తున్నది. 2018-19లో గ్యాస్‌పై 37,209 కోట్లు సబ్సిడీ ఇస్తే 2019-20 ఆర్థిక సంవత్సరంలో 24,172 కోట్లకు తగ్గింది. 2020-21లో 11,896 కోట్లకు, 2021-22లో 1,811 కోట్లకు సబ్సిడీ తగ్గిపోయింది. దీన్ని గమనిస్తే పేదలకు ఇచ్చే సబ్సిడీలను కేంద్ర ప్రభుత్వం మంగళం పాడుతుండటం వెల్లడవుతుంది. 2023లో అత్యధికంగా గ్యాస్ ధరలను పెంచుతామని కంపెనీలు ప్రకటించాయి. ఇది సామాన్యులకు మరింత భారంగా మారుతుంది. చమురు కంపెనీలకు భారీ లాభాలను చేకూరుతాయి. దేశంలో గ్యాస్ ధరలను ప్రతినెల మొదటి తేదీన ప్రభుత్వ యాజమాన్యంలోని చమురు కంపెనీలు మార్పులు చేస్తాయి. దాని ఆధారంగా వాటి షేర్లధరలు నిర్ణయించబడతాయి. అనేక కంపెనీల షేర్ల ధరలు నేడు పెరిగాయి. కంపెనీలు లాభపడి షేర్లధరలు పెరిగినప్పుడు వంట గ్యాస్ ధర



ప్రభుత్వం పెంచాల్సిన అవసరం లేదు. పెట్రోల్ లీటర్ ధర 2020లో 75 నుండి 80 రూపాయలుంటే నేడు 120చేరింది. మున్ముందు దాని పెరుగుదల భయం గొలుపుతున్నది. 2022 సంవత్సరం ఏప్రిల్ 12 కేంద్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం 2021 మార్చినెలతో పోలిస్తే 2022 మార్చి నాటికి ఆహార ధరల పెరుగుదల రెట్టింపు అయింది. ద్రవ్యోల్బణం 2021 మార్చి నాటికి 3.94 శాతం పెరిగింది. అది 2022లో 8.04 శాతానికి పెరిగింది. ఇదే విధంగా ధరల సూచిక 4.81 నుండి 7.66 శాతానికి పెరిగింది. 2022లో 8.4 శాతంగా ఉంది. దేశం మొత్తం మీద ఆహార ద్రవ్యోల్బణం ఏడాది కాలంలో 4.87 శాతం నుంచి 7.68 శాతానికి, ధరల సూచిక గత 17 నెలల్లో గరిష్టంగా 6.95 శాతం పెరిగింది. గ్రామాల్లోని ప్రజలు 2022లో ఇన్ఫ్లేషన్ వలన (ధరల పెరుగుదల) ముఖ్యంగా ఆహార ధరల పెరుగుదల ఏప్రిల్‌లో 8.04 శాతానికి చేరింది. 2021 మార్చిలో ఇది 3.94 ఉంది. కన్జ్యూమర్ ఫుడ్‌సప్లయ్ ఇండెక్స్ (సిఎఫ్‌పిఐ) ఆధారంగా లెక్కించిన ఆహార ధరల ఇన్ పెరుగుదల 2022 ఫిబ్రవరిలో 5.8 శాతం రికార్డు అయిందని నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీసు (ఎన్ఎస్ఓ) ప్రకటించింది. వంట నూనెలు, కూరగాయలు, తృణధాన్యాలు, పాలు, మాంసం, చేపలు వంటి వాటి ధరలు పెరగడం అందుకు కారణంగా చెబుతున్నారు. ఆహార ధాన్యాలు అవసరాలకు మించి ఉత్పత్తి జరుగుతున్నప్పుడు ధరలు ఎందుకు పెరుగుతున్నాయి. గోధుమల ఎగుమతులపై ఎందుకు నిషేధం ఉంది. 70వేల కోట్లతో ప్రతి సంవత్సరం వంటనూనెలు ఎందుకు దిగుమతి చేసుకుంటున్నాం. నూనె ధరలను విదేశీ కంపెనీలు నిర్ణయిస్తాయి. నూనెల దిగుమతులపై విధించిన పన్నుల ద్వారా కేంద్ర ప్రభుత్వానికి యేటా 35వేల కోట్ల ఆదాయం సమకూరుతున్నది. ఈ పన్నులు రద్దు చేస్తే దిగుమతి ఖర్చులు తగ్గి వాటి ధరలు తగ్గుతాయి కదా! ధరలు తగ్గడం కన్నా పన్నుల ద్వారా వచ్చే ఆదాయమే కేంద్ర ప్రభుత్వం ముఖ్యమని అనుకుంటున్నదా! దీన్ని గమనిస్తే ధరలు పెరగడానికి కేంద్ర ప్రభుత్వమే కారణమే కదా. ధరలు పెరుగుదల వలన ప్రజల కొనుగోలు శక్తి పడిపోయి అవసరాలను తీర్చుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఫలితంగా సరుకులు పూర్తిగా అమ్ముడుగాక పోవడంతో పారిశ్రామికవేత్తలు ఉత్పత్తులు తగ్గించడం కోసం, ఆ మేరకు కార్మికులను తొలగిస్తున్నారు. ఆర్థిక సంక్షోభం ఏర్పడినప్పుడు దాన్నుండి బయటపడేందుకు కార్మికుల సంఖ్యను తగ్గించడమే పారిశ్రామికవేత్తల విధానంగా ఉందేగాని అందుకు కారణమైన విధానాలను వ్యతిరేకించడం లేదు. ధరల పెరుగుదలకు బడా పెట్టుబడిదారులు కూడా కారణం కాబట్టి జాతీయ స్వభావం కలిగిన పెట్టుబడిదారులు, వారి మనుగడ కోసమైనా ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ముందుకు రావాలి. ధరల పెరుగుదల ఉపాధి అవకాశాలను దెబ్బతీసింది. నిరుద్యోగం పెరుగుతూ ఉన్నది. 2022 మార్చిలో 7.28 ఉన్నది ఏప్రిల్- జూన్‌లో 12.6 శాతం పెరిగింది. 2004-06 నుంచి 2011-12 వరకు క్యాజువల్, రెగ్యులర్ కార్మికుల వేతనాల పెరుగుదల 5.2 శాతంగా ఉంటే 2018-19 నాటికి 1.05శాతానికి తగ్గింది. 2022 సంవత్సరం జనవరిలో ఉపాధి పొందుతున్న 15ఏళ్లకు పైబడిన వారి శాతం 43.1శాతం నుంచి 40.9 శాతం తగ్గింది. ఆహార ధాన్యాల కొరతకు, ధరల పెరుగుదలకు పాలకులు అనుసరిస్తున్న వ్యవసాయ విధానాలే కారణం. దేశవాళి నూనె గింజల పంటలకు ప్రభుత్వ ప్రోత్సాహం లభించకపోవడం, వాటికి న్యాయమైన ధరలు లభించకపోవడం వలన నష్టపోతున్న రైతాంగం ఆ పంటల నుంచి వైదొలగడం ప్రారంభమై సాగు విస్తీర్ణం తగ్గుతూ, ఉత్పత్తి తగ్గుతున్నది. పాలకులు నూనె గింజల పంటలకు చేయూతనిచ్చి న్యాయమైన ధరలు కల్పిస్తే నూనె ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించి దిగుమతులను పరిమితం చేయగలుగుతారు. విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేయగలుగుతారు. ●

## ప్రతి ఒక్కరూ దైవభక్తి దేశభక్తి కలిగి ఉండాలి

- కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి



8 లో..



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



## రూ.11,600కోట్లతో పుదుచ్చేరి బడ్జెట్ సమర్పించిన సిఎం రంగసామి

**యానంకు బడ్జెట్లో అభివృద్ధి, సంక్షేమానికి కేటాయింపులు**

యానం మార్చి 13, ప్రభాతవార్త: యానాం నియోజకవర్గం యానాం పుదుచ్చేరి 2023-24 ఆర్థికసంవత్సరానికి గాను సోమవారం రూ.11,600 కోట్ల తో సిఎం రంగసామి అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో యానాంకు పలు శాఖలకు సంబంధించి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రకటించారు.

తరువాయి 6లో..

## ఇంటర్మీడియట్ పరీక్షలకు ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించడం


# జరగదు

- ఉమ్మడి తూ.గో. జిల్లాలో 140 కేంద్రాల్లో1,02,643 విద్యార్థులు హాజరు
- ఆర్జేడీ ఐ. శారద, ఆర్ఐఓ నరశింహరావు

**రాజమహేంద్రవరం మార్చి 13, ప్రభాత వార్త బ్యూరో :**

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఈ నెల 15 వ తేదీ నుంచి ఏప్రిల్ 4 వ తేదీ వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు 140 కేంద్రాల్లో 1,02,643 మంది విధ్యార్ధుల హాజరు కానున్నారని ఆర్జేడీ ఐ. శారద, ఆర్ఐఓ ఎన్ఎస్ విఎల్ నరశింహరావు లు సంయుక్తంగా పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఆర్ట్స్ కళాశాల క్యాంపస్ లో గల రీజనల్ ఇంటర్మీడియట్ విద్యా మండలి అధికారి వారి కార్యాలయంలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణపై ఆర్జేడీ ఐ. శారద, ఆర్ఐఓ ఎన్ఎస్ విఎల్ నరశింహరావులు పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు.

- మిగతా 6 లో..





## రాజకీయ బిక్ష పెట్టింది.. మా కుటుంబమే

- వ్యక్తిగత విమర్శలు వద్దు.. ఆత్మ పరిశీలన చేసుకోండి
- మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పై ధ్వజమెత్తిన వైస్ ఎంపీపీ కుంచే రాజా

8 లో..

## పంటకాలువలో మృత జంతు కళేబరాలు



8 లో..

## స్పందనలో వచ్చిన అర్జీలను న్యాణ్యతతో కూడిన విధంగా పరిష్కరించాలి



- జిల్లా కలెక్టర్ డా.కె. మాధవీలత

రాజమహేంద్రవరం మార్చి 13, ప్రభాత వార్త బ్యూరో : ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందనలో వచ్చిన ప్రతి అర్జీని సంబందిత శాఖాధికారులు రీ ఓపెన్ కాకుండా క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యతతో కూడిన విధంగా పరిష్కరించి అర్జీదారుడు సంతృప్తి చెందేవిధంగా పరిష్కార పత్రాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ డా. కే. మాధవీలత అధికారులు ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో కలెక్టర్ మాధవీలత, డి ఆర్ వో, ఇతర జిల్లా అధికారులుతో కలసి వివిధ సమస్యలు పరిష్కారం కై ప్రజల నుంచి 112 అర్జీలు స్వీకరించామన్నారు.

తరువాయి 6లో..

## నేడు జరిగే ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతంచేయాలి

**బత్తుల బలరామకృష్ణ**

**కోరుకొండ మార్చి 13 (ప్రభాతవార్త)** జనసేన పార్టీ వ్యవస్థాపకులు పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో నిర్వహించే జనసేన పార్టీ పదవ ఆవిర్భావ దినోత్సవంమచిలీపట్నంలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని జనసేన పార్టీ రాజానగరం నియోజకవర్గ నాయకులు బత్తుల బలరామకృష్ణ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మిలు ప్రజలను కోరారు. మచిలీపట్నంలో జరిగే భారీ బహిరంగ సభకు రాజనగరం నియోజవర్గం కోరుకొండ, సీతానగరం, రాజానగరం మండలాల నుండి జనసైనికులను



అభిమానులను సభకు తీసుకువెళ్లేందుకు అన్ని ఏర్పాట్లు నిర్వహించామని బలరామకృష్ణ తెలిపారు. మంగళవారం బహిరంగ సభకు బయలుదేరే వాహనాలు



మూడు మండలాల నుండి వందలాది మందిని సుమారు 100 బస్సులు, ప్రత్యేక కార్లలోనూ,

- తరువాయి 6లో..

## శ్రీ భ్రమరాంబ సమేత జ్యోతి స్వరూప పంచలింగ మల్లిఖార్జున స్వామి రుద్రాభిషేకం

**కోరుకొండ మార్చి 13 (ప్రభాతవార్త)** : కోరుకొండ మండలం కనుపూరు గ్రామంలో స్వయంభు వుగా వెలసిన శ్రీ భ్రమరాంబ సమేత జ్యోతి స్వరూప పంచలింగ మల్లికార్జున స్వామి కి మండల బూత్ కమిటీ కన్వీనర్ కళ్యాణం రాంబాబు ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఆయన సతీమణి రాజశ్రీ చేతుల మీదుగా ఏకాదశి రుద్రాభిషేకం, అన్నాభిషేకం, అష్టాదశ ఫల రసాలు



పంచామృతాలు సుగంధ ద్రవ్యాలతో స్వామివారికి ప్రత్యేక బిల్వార్చన నిర్వహించారు. అమ్మవారికి విశేష కుంకుమార్చన చేస్తూ శాస్త్రోక్తంగా వేద మంత్రోచ్చారణలతోవేద పండితులనడుమ స్వామివారికిప్రత్యేక పూజలునిర్వహించారు.

- మిగతా 6లో..



## నిరుపేదలకు ఆకలి తీర్చడం కోసమే అన్నా క్యాంటీన్

జ్యోతుల

**జగ్గంపేట మార్చి 13 ప్రభాతవార్త :** నిరుపేదలకు ఆకలి తీర్చడం కోసమే అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేయడం జరిగిందని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అన్నారు. సోమవారం స్థానిక కాకినాడ రోడ్డులో ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద అన్నా క్యాంటీన్ ప్రారంభించారు.

తరువాయి 2లో..

## అర్జీదారుని సమస్య పట్ల స్పందించే తీరు క్రియాత్మకంగా ఉండాలి

- కలెక్టర్ శుక్లా



**అమలాపురం కలక్టరేట్, మార్చి 13 ప్రభాతవార్త :**

అర్జీదారుల సమస్యల పట్ల స్పందించే తీరు క్రియాత్మకంగా ఉండాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా జిల్లాస్థాయి అధికారులను ఆదేశించారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా స్థానిక కలెక్టరేట్ నందు సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందనలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 180 మంది అర్జీదారులు తమ తమ సమస్యలను రాతపూర్వకంగా జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర జిల్లారెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబులకు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా విచారించి నిబంధనకు లోబడి సంతృప్తికర స్థాయిలో పరిష్కార మార్గాలు చూపాలని స్పష్టం చేశారు. ఒక దఫా దాఖలు చేయబడిన అర్జీ మరలా పునరావృతం కాకుండా గడువు దాటిన అర్జీలు లేకుండా అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

- మిగతా 2లో..

## శ్రీ భ్రమరాంబ సమేత జ్యోతి స్వరూప పంచలింగ మల్లిఖార్జున

# స్వామి రుద్రాభిషేకం

తొలుతగా కణుపూరు గ్రామంలో కళ్యాణం రాంబాబు నివాసం నుండి మంగళవాయిద్యాలు,భాజా భజంత్రీలతో కాలి నడకన పట్టు వస్త్రాలను ఊరేగింపుగా కొండపై ఉన్న స్వామి వారికి ఎమ్మెల్యే రాజా, రాజశ్రీదంపతులు సమర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ 2019 ఎన్నికల ముందు పార్టీకి సంబంధించిన కళ్యాణం రాంబాబు,గ్రామనికి చెందిన ముఖ్యమైన నాయకులు కణుపూరు స్వామివారికి రుద్రాభిషేకం జరిపించాలని మొక్కుకోవడం జరిగిందని,ఆ స్వామి వారి కృపా కటాక్షాల వల్లనేగత ఎన్నికల్లో 32 వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందడం జరిగిందని, స్వామివారికి మొక్కులో భాగంగా నేడు సతీసమేతంగారుద్రాభిషేకం కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు.గడిచిన నాలుగు సంవత్సరాల కాలంలో ప్రియతమ ముఖ్య మంత్రి వై.ఎస్ జగన్మోహన రెడ్డి పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్నలను పొందడం జరిగిందన్నారు.మల్లికార్జునస్వామివారిఆశీస్సులు,దీవెనలతో ప్రతి ఒక్కరికి మంచిజరగాలని, రైతులందరికీమంచి పంటలుపండాలని,అన్ని వర్గాల ప్రజలకు మంచి జరగాలని దేవుణ్ణి ప్రార్థిస్తూ,రానున్న రోజులలో ప్రజలకు మరింత మంచి పనులు చేసే శక్తిని ప్రియతమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రసాదించాలనికోరుకోవడం జరిగిందన్నారు.మహా రుద్రాభిషేకం,అన్నాభిషేకం వంటి మహొత్తరమైన ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని విజయవంతంగా,నేత్రపర్వంగా నిర్వహించుటకు కారకులైన కళ్యాణ రాంబాబుని ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులుకర్రినాగేశ్వరరావు,నక్కా రాంబాబు, అడపా కనకరాజు, ఆడపా కుమార్ ,కడియాల పాపారావు,సూరి శెట్టి కుటుంబరావు, తోరాటి శ్రీను, తోరాటి సత్య ప్రసాద్,కళ్యాణం రాంబాబు, సంగం గంగారామకృష్ణ,కరణం రమణ,జాజుల సత్తిబాబు, కోరుకొండ వెంకటలక్ష్మి, తంబాబత్తుల వెంకటేశులు,యేరుబండి సత్తిబాబు, మామిడి సత్తిబాబు, జాజుల రాము,తోరాటి శ్రీను, బొరుసు బద్రి,తోరాటి సత్య ప్రసాద్,పాలెం ఆదివిష్ణు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు జరిగే ఆవిర్భావ

## దినోత్సవాన్నివిజయవంతంచేయాలి

జనసైనికులతో వెళ్లడం జరుగుతుందని తెలిపారు. వాహనాలను ఎక్కేందుకు జనసైనికులు మంగళవారం ఉదయం 7 గంటలకు వారికి తెలిపిన ప్రాంతాలకు వచ్చి బస్సులను ఎక్కవలసిందిగా కోరారు. ఈ వాహనాలన్నీ కొంతమూరు ఫోర్త్ బ్రిడ్జి దగ్గర్లో కలుసుకొని ఒకే సమయంలో బయలుదేరుతాయని అన్నారు. బహిరంగ సభకు బయలుదేరే జనసైనికులకు నాయకులకు కార్యకర్తలకు భోజన సదుపాయాలు మంచినీటి సదుపాయం అన్ని కల్పించడం జరిగిందని, సభ జరిగిన అనంతరం వారిని సురక్షితంగా వారి వారి ప్రాంతాలలో దింపడం జరుగుతుందని సూచించారు.

## నిరుపేదలకు ఆకలి తీర్చడం కోసమే అన్నా క్యాంటీన్ జ్యోతుల


ఈ కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్లు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పేదవారికి ఆకలి తీర్చాలని ఉద్దేశంతో చంద్రబాబు అన్న క్యాంటీన్ లు నిర్వహిస్తే ఈ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటిని రద్దు చేయడం కూల్చివేయడం దురదృష్టకరమన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అప్పటినుండి పోరాటాలు చేస్తూ అన్నం పెట్టి నిరసనలు తెలియజేయడం చేసిన ఈ ప్రభుత్వం ఎక్కడ స్పందించలేదన్నారు. ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద ప్రతి సోమవారం సంతకు సుధీర ప్రాంతాల నుంచి వచ్చే పేదవారి ఆకలి తీర్చాలని ఉద్దేశంతో ఈ అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి సోమవారం ఇక్కడ అన్నదానం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని తెలియజేశారు. దీనికి దాతలు కూడా సహకరించడం ఇప్పటికే సంవత్సరానికి సరిపడా సహకారాన్ని అందించడం జరిగిందన్నారు. అన్నదానానికి మానవాళి ఎంత ప్రాధాన్యత ఇస్తుందో అర్థమవుతుందని ఈ ముఖ్యమంత్రి కి పేదవారికి అన్నం పెట్టాలని ఆలోచన లేకపోవడం చాలా దారుణమని ఆయన అన్నారు. నవీన్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని కార్యకర్తలు అందరి సహకారంతో ఈ యొక్క అన్న క్యాంటీన్ ప్రతి సోమవారం నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, కోర్పు లచ్చయ్య దొర, మారిశెట్టి భద్రం, చదరం చంటి బాబు, జీను మణిబాబు కొత్త కొండబాబు,పాండ్రంగి రాంబాబు, కోర్పు సాయి తేజ, పైడిపాల సూరిబాబు పాటశెట్టి మురళీకృష్ణ, బొల్లం రెడ్డి రామకృష్ణ, గునిపే భరత్, రేఖ బుల్లి రాజు, పీల మహేష్, వేములకొండ జోగా రావు, కోట సత్యవతి సూరిబాబు, బుర్రి సత్తిబాబు, నేదూరి గణేష్ సాంబత్తుల చంద్రశేఖర్, రాయి సాయి, కురుమల్ల నాగేశ్వరరావు, డేగల సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు

## సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన షణ్ముగం



**యానం మార్చి 13, ప్రభాతవార్త:** యానం నియోజకవర్గం యానం సర్కిల్ ఇన్స్పెక్టర్ గా కె షణ్ముగం బాధ్యతలు స్వీకరించారు . గతంలో 2012, 2014 సంవత్సరంలో యానంలో సబ్ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహించారు. ఇప్పటివరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పనిచేసిన గూటం శివగణేష్ పదవి విరమణ చేయడంతో షణ్ముగం బాధ్యతలు స్వీకరించారు.

## అన్నవరంలో శ్రీ విజయేంద్ర సరస్వతి



**అన్నవరం మార్చి13(ప్రభాతవార్త) :** కంచి పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి సోమవారం శ్రీ సత్యదేముని దర్శించుకున్నారు. స్వామీజీ తన శిశ్య బృందం తో ఆలయ ప్రదాన గోపురం దగ్గర చేరుకోగా ఆలయ పిఆర్ ఓ కృష్ణా రావు ,ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. స్వామి వారిని దర్శించి తమ చేతుల మీదుగా ప్రత్యేక పూజలు నిర్వహించిన విజయేంద్ర సరస్వతి స్వామిజీ. దర్శనం అనంతరం అణివేటి మండపం వద్ద స్వామీజీ కు స్వామి వారి ప్రసాదాలు అందజేసిన ఆలయ అధికారులు. ఈ కార్యక్రమం లో ఆలయ సూపర్నడెంట్ లు రమణ, కృష్ణప్రసాద్,పోల్నాటి లక్ష్మి నారాయణ, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్పందనలో వచ్చిన అర్జీలను న్యాణ్యతతో

# కూడిన విధంగా పరిష్కరించాలి

ఈ సందర్భంగా కలెక్టర్ డా. కె. మాధవీలత మాట్లాడుతూ జిల్లాలో స్పందన లో వచ్చిన అర్జీలలో పంచాయితీ, డిఆర్డీఏ, డీఎల్ డీవో, పోలీసు శాఖలకు సంబంధించి ఎక్కువగా అర్జీలు వస్తున్నాయన్నారు. జిల్లా, డివిజన్, మండల్ , క్షేత్ర స్థాయిలోని అధికారులందరూ అర్జీ ఇచ్చిన దరఖాస్తు దారునికి ఖచ్చితమైన పూర్తి స్థాయిలో పరిష్కరించే విధంగా సమాదానాన్ని ఆన్ లైన్ లో అప్లోడ్ చేయాలన్నారు. జిల్లాలో వివిధ శాఖల వారీ పరిష్కరించి ఆన్ లైన్ లో అప్లోడ్ చేస్తున్న ప్రతి అర్జీనీ రాష్ట్ర స్థాయిలో కూడా పర్యేవేక్షణ చేస్తున్నారన్నారు.

ఆయా శాఖలకు సంబందించిన అధికారులు ఒక సారి వచ్చిన అర్జీలు తిరిగి రీఓపెన్ కాకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేవిధంగా పూర్తి స్థాయి సమాచారాన్ని ఆన్ల లైన్ లో అప్లోడ్ చేయాలన్నారు. రాష్ట్ర స్థాయిలో పరిష్కారం నిమిత్తం ఉన్న వాటిని సంబందిత ఉన్నత స్థాయి అధికారులు ఆన్ లైన్ ద్వారా పర్యవేక్షణ చేస్తున్నారన్నారు. 1902 జేకేసి కి వొచ్చిన ప్రతి అర్జీని సిఎం కార్యాలయం ద్వారా పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. జేకేసి ద్వారా ప్రజలు అర్జీలు నమోదు, పరిష్కారం అనంతరం ఆన్లైన్ అప్డేషన్ పై సంబంధిత వీడియో పోస్ట్ చేసినట్లు రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి, పభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్షలు నిర్వహిస్తున్నందున జిల్లా అధికారులు శాఖలు వారి అమలు చేస్తున్న ప్రభుత్వ ప్రాధాన్యతా అంశాలు పై ప్రగతి నివేదికలు సమీక్షలకు ముందు గానే అందించే విధంగా సమాయత్తం కావాలన్నారు. జిల్లాలో స్పందనలో ఇప్పటి వరకు 400 అర్జీలు పెండింగ్ లో ఉన్నాయని, వాటిలో అర్జిలో 48 గంటల్లోగా పరిష్కారం చేయాల్సినవి 7 అర్జీలు, 24 గంటల్లో పరిష్కరించాల్సినవి 6, పదిరోజుల్లో పరిష్కారం చేయాల్సినవి అర్జీలు 318 ఉన్నాయన్నారు.

**స్పందనలో వచ్చిన కొన్ని అర్జీలు :** నిడదవోలు తిరుగూడెం 18 వ వార్డు నివాసి జి. దుర్గారావు తమ అర్జీలో టిడ్కో గృహాలు నిధులు రాక మద్యలో ఆగిపోయాయని, నిధులు మంజూరు అయితే చేస్తామంటున్నారని అధికారులు తెలియజేస్తున్నారని అర్జీలో కోరారు. దీనిపై కలెక్టరు స్పందిస్తూ మున్సిపల్ కమీషనర్ ధరఖాస్తును పరిశీలించి తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గనసాల కృష్ణ తమ అర్జిలో నిడదవోలు మున్సిపాలిటీ 18 వ వార్డు లో మంచి నీటి వాటర్ ట్యాంక్ శిదిలావస్థలో వుండి ఊసలు కనబడుతున్నాయని, కావున రక్షిత మంచినీటి ట్యాంక్ ను రిపేరు చేయించి తాగు చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై కలక్టర్ స్పందిస్తూ వెంటనే తగు చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు.

రాజమహేంద్రవరం రూరల్ మండలం ఉక్కంపేట సాటిలైట్ సిటీ వాసి ఇసాకోటి భద్రం వికలాంగుడి నైనా నాకు అంత్యోదయ అన్న యోజన పథకం ద్వారా కార్డు మంజూరు చేసి బియ్యం అందించవలసిందిగా తమ అర్జీ లో కోరారు. దరఖాస్తుదారుని అర్జీని పరిశీలించి ఏ ఏ వై కార్డు మంజూరు చేసి దివ్య అందించే విధంగా చెబితే తీసుకోవాలని డి ఎస్ఓ ను కలెక్టర్ ఆదేశించారు. స్పందన కార్యక్రమం డీఆర్వో జి. నరశింహులు, డిప్యూటీ కలెక్టరు (టూరిజం) స్వామినాయుడు, డి ఎం హెచ్ ఓ డా. కే వెంకటేశ్వరరావు, టీబి, డిసిహెచ్ఒ డా.సనత్ కుమారి, సీపీఓ కె.ప్రకాష్ రావు, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ ఈ డి.బాలశంకర్ రావు , డీ పి వో పి. జగదాంబ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్. మాధవ రావు, డిహెచ్ఓ వి.రాధాకృష్ణ, పశుసంవర్ధక శాఖ అధికారి ఎస్ జీ టి సత్యగోవిందం, డ్వామా పీ డి జిఎస్ రామగోపాల్, డిఆర్డిఏ పీడి ఎస్. సుమలత, స్త్రీ శిశు సంక్షేమ శాఖ కె. విజయ కుమారి, డి ఎల్ డిఓ వీణాదేవి, జిల్లా ట్రెజరీ అధికారి సత్యనారాయణ, పలువురు జిల్లా శాఖా అధికారులు , సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రూ.11,600కోట్లతో పుదుచ్చేరి

# బడ్జెట్ సమర్పించిన సిఎం రంగసామి

ఈ సందర్భంగా ఆరోగ్య శాఖకు రాష్ట్రవ్యాప్తంగా రూ.1042.64 కోట్లు కేటాయించగా అందులో యానాం ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో మౌళికసౌకర్యాలకల్పనకు ప్రధానంగా మోడరన్ లేబొరటరీ నిర్మాణం, ఆర్ అండ్ టిసిసి, ఎయిడ్స్ కంట్రోల్, ఫైలేరియా, మలేరియా, ఐడిఎస్పీ, పెథాలజీ, బ్లడ్ బ్యాంక్ యూనిట్ లు, మైక్రోబయోలజీ యూనిట్ ను నెలకొల్పుతున్నట్లు చెప్పారు. మత్స్యకారులకు 70-79 వయస్సు గల వృద్ధులకు ఇచ్చే వృద్ధాప్య పింఛను రూ.3వేల నుంచి రూ.3,500 కు పెంపు, బోట్లకు డీజిల్ సబ్సీడీని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ల్యాడ్ నిధులు ఈఆర్ధికసంవత్సరానికి రూ.2కోట్లును దశలవారీగా ఇవ్వనున్నట్లు తెలిపారు. కనకాలపేట డంపింగ్ యార్డును అక్కడ నుంచి వేరే ప్రాంతానికి తరలించడానికి తక్షణ చర్యలు, వ్యర్థాల ద్వారా సేంద్రీయ ఎరువుతయారీకి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పశుసంవర్ధశాఖ ద్వారా సబ్సిడీపై టర్కీకోళ్ల పంపిణీ, స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ కు ఈ బడ్జెట్లో రాష్ట్రవ్యాప్తంగా రూ.924.68 కోట్లు కేటాయింపు, ఆర?ండ్ కల్చర్ లో ఎంఫిల్, పీహెచ్ డి చేసేవారికి ఆర్థికసహాయం, ఆది ద్రావిడ శాఖ నుంచి కులాంతర వివాహానికి ప్రస్తుతం ఇస్తున్న రూ.2లక్షల 50 వేలును రూ. 3లక్షలుగా పెంచారు. కనకాలపేట హైస్కూల్లో నాణ్యమైన విద్య కల్పనలో భాగంగా ఆధునిక సౌకర్యాలు, ఎస్సీల్లోని అర్హులైన వారికి నివేశనా స్థలపటాలకు స్థలసేకరణ చేస్తున్నట్లు తెలిపారు. మహిళా, శిశు సంక్షేమశాఖ నుంచి యానాంలో వికలాంగులకు వసతిగృహాలు ఏర్పాటు, తాత్కాలిక వసతి, జువనైల్ జస్టిస్ బోర్డు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అన్ని రేషన్ కార్డులకు ఏడాదికి 12 సిలిండెర్లకు ఒక్కోసిలిండర్పై రూ.300 సబ్సిడీ ఇస్తున్నట్లు తెలిపారు. వరిసాగు రైతులకు సబ్సిడీ ద్వారా విత్తనాల పంపిణీకి జనరల్ కేటగిరి రైతులకు 75శాతం, ఎస్సీ రైతులకు 90శాతం మేర సబ్సిడీ ఇస్తున్నట్లు చెప్పారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమల స్థాపనకు కేంద్రం రూ.1400 కోట్లు సహాయం ఇస్తుందని దాని ద్వారా అనుమతులు, తనిఖీలు లేకుండా వాటిని మూడేళ్ల వరకు నిర్వహించుకోవచ్చునన్నారు. కనకాలపేట ఇండోర్ స్టేడియంను పూర్తిస్థాయిలో అభివృద్ధి, ఎయిడెడ్ పాఠశాలల సిబ్బందికి ఏడవ వేతన సంఘం సిఫార్సులు అమలు చేస్తామన్నారు. పుదుచ్చేరిలో ఐటి పార్క్ నిర్మాణం, స్కూల్లో మధ్యాహ్న బోజన పథకంతో పాటు యూనిఫామ్, దుస్తులు ఉచితంగా అందజేయనున్నట్లు చెప్పారు. వ్యవసాయశాఖ ద్వారా రైతులకు సబ్సిడీ ద్వారా ట్రాక్టర్ల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. పుదుచ్చేరి వ్యాప్తంగా యూత్ బడ్జెట్ క్రింద యువతకు సంక్షేమ పథకాలకు రూ.504 కోట్లు, జెండర్ బడ్జెటింగ్, మహిళా సాధికారితకు రూ.1,332 కోట్లు, గ్రీన్ బడ్జెట్ క్రింద రూ.555 కోట్లు, వ్యవసాయానికి రూ.159.36 కోట్లు, సివిల్ సప్లయిస్ కు రూ.246.82కోట్లు, అన్ని కోపరేటివ్ సొసైటీలను కంప్యూటరీకరణ, ప్రైమ్ మినిస్టర్స్ స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా పథకం ను అమలుచేస్తున్నట్లు ఆవిధంగా 12 స్కూల్స్ ఎంపిక, యానాంలో పెరుంతలైవర్ హౌసింగ్ స్కీమ్ రెండు, మూడు వాయిదాల సొమ్ము పంపిణీ నీ ప్రకటించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలకు ఒక్క నిమిషం ఆలస్యమైనా

# అనుమతించడం జరగదు

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా విద్యా శాఖ రీజనల్ డైరెక్టర్ ఐ.శారద మీడియాతో మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లాలో రాజమండ్రి డివిజన్ 35 కేంద్రాల్లో 26,931 మంది, కాకినాడ జిల్లాలో 60 కేంద్రాల్లో 41,817మంది, డా. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 38 కేంద్రాల్లో 28,973 మంది, అల్లూరి సీతారామరాజు జిల్లాలో 10 కేంద్రాల్లో 4,922 మంది మొత్తం 140 కేంద్రాల్లో 1,02,643 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. కొవ్వూరు డివిజన్ లో 12 కేంద్రాల్లో 10,357 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. పరీక్షలకు హాజరు కావాల్సిన ఏ ఒక్క విద్యార్థి హల్ టికెట్ నిలుపుదల చేస్తే అటువంటి కాలేజీ యాజమాన్యం పై చట్టవరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అన్ని ప్రవేట్ మెనేజ్మెంట్ ప్రిన్సిపాల్స్ వారి పరిధిలో గల విద్యార్థులకు హాల్ టికెట్స్ ను విద్యార్థులకు వెంటనే అందజేయాలన్నారు. హాల్ టికెట్స్ ఇంకా ఎవరైనా తీసుకోని విద్యార్థులు ఉన్నట్లయితే వెంటనే ఆయా కళాశాల ప్రిన్స్ పాల్ నుండి పొందాలని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలు మొత్తం సీసీ కెమేరాల పర్యవేక్షణలో నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్షల నిర్వహణలో ఎక్కడా చిన్న పొరపాటు కూడా జరగకుండా పటిష్టవంతమైన చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లా ఇంటర్మీడియట్ ప్రాంతీయ తనిఖీ అధికారి నరసింహారావు మాట్లాడుతూ,తూర్పుగోదావరి జిల్లాలో 47 కేంద్రాల్లో 37,288 మంది హాజరు అవుతున్నారని తెలిపారు. రాజమండ్రి డివిజన్ లో 35 కేంద్రాల్లో 26,931 మంది, కొవ్వూరు డివిజన్ లో 12 కేంద్రాల్లో 10,357 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. పరీక్షలు నిర్వహించే అన్ని కేంద్రాల్లో సిఎస్, డీవోలను నియమించామన్నారు. జిల్లాలో 7ఫ్లయింగ్ స్క్వాడ్స్, 10 సిటింగ్ స్క్వాడ్స్ ను నియమించామన్నారు. పరీక్షలు ప్రతి రోజు ఉదయం 9 గంటల నుంచి మద్యాహ్నం 12 గంటలు వరకు జరుగుతుందన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించడం జరగదన్నారు. కావున విద్యార్థులు వారి తల్లి తండ్రులు ఈ విషయాన్ని గమనించి, పరీక్షా కేంద్రానికి ఒక గంట ముందుగానే చేరే విధంగా రూపకల్పన చేసుకోవాలన్నారు. అలాట్ చేసిన పరీక్షా కేంద్రం ఎక్కడ ఉందో విద్యార్థులు ఒక రోజు ముందుగానే చూసుకొని నిర్ధారించుకోవాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో 13 సెన్సిటీవ్ కేంద్రాలను గుర్తించామన్నారు. జిల్లాలో 53 పోలీసు స్టేషన్ల లో ప్రశ్న పత్రాలు భద్ర పరిచామని, పరీక్ష ప్రారంభం అయ్యే అరగంట ముందు మాత్రమే పరీక్ష కేంద్రానికి తరలించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా చర్యలు తీసుకోవాలని, పరీక్ష హాల్లోకి సిబ్బందితో సహా ఏ విధమైన సెల్ ఫోన్ లు అనుమతి లేదన్నారు. ప్రధాన పరీక్ష పర్యవేక్షణ చేసే అధికారికి బేసిక్ ఫోన్ ఇంటర్మీడియట్ శాఖ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు భారీ బందోబస్తు తో 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి చేరుకునేలా సమయానికి ఉదయం, మధ్యాహ్నం ఆర్టీసీ బస్సులు నడుస్తాయన్నారు. పరీక్షా కేంద్రాలకు విద్యుత్ నిరంతరం సరఫరా చేసే విధ్యుత్ శాఖాధికారులు చర్యలు చేపట్టారన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద మెడికల క్యాంపు వైద్యులు వైద్య సిబ్బందితో పాటు 108 వాహనం అందుబాటులో ఉంటుందన్నారు. తాగునీరు, తగినన్ని ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా చేసామన్నారు. పరీక్ష జరిగే రోజుల్లో కేంద్రాల పరిధిలో జిరాక్స్ సెంటర్లను మూసి వేసే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. పరీక్షల నిర్వహణ నిమిత్తం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని విధులు నిర్వహించే సమన్వయ అధికారులు నిబద్ధతో పనిచేసేందుకు తగు సూచనలు, సలహాలు అందించామన్నారు.

## అర్జీదారుని సమస్య పట్ల స్పందించే

# తీరు క్రియాత్మకంగా ఉండాలి

ప్రస్తుతం గ్రామ మండల డివిజన్ స్థాయిలలో స్పందన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కావున అర్జీదారులు వ్యయ ప్రయాసలకోర్చి జిల్లా కేంద్రానికి రావలసిన అవసరం లేదని గ్రామస్థాయి సమస్యలు గ్రామస్థాయిలోను, మండల స్థాయి సమస్యలు మండల స్థాయిలోనూ డివిజన్ స్థాయి సమస్యలు డివిజన్ స్థాయిలోనూ స్పందన కార్యక్ర మాలలో సమర్పిస్తూ పరిష్కార మార్గాలు కోరాలని ఆయన సూచించారు. అర్జీదారిని సంతృప్తే ధ్యేయంగా స్పందన కార్యక్రమాల నిర్వహణ ఉండాలని ఆయన స్పష్టం చేశారు. అందిన అర్జీలపై సకాలంలో విచారణ చేపట్టి నిబంధనకు లోబడి అర్జీదారులకు సంతృప్తికర స్థాయిలో పరిష్కార మార్గాలు చూపాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ సంస్థ జిల్లా ఇంజనీర్ ఎం బాబురావు డిఆర్డిఏ పిడి వి శివశంకర్ ప్రసాద్ డి సి హెచ్ ఎస్ పద్మశ్రీ రాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం దుర్గారావు దొర, పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ ఏ జైపాల్, పంచాయతీరాజ్ కె చంటిబాబు డ్వామా పీడీ, డిపిఓ ఇంచార్జ్ ఎస్ మధుసూదన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కె నాగేశ్వరరావు, జల వనరుల శాఖ ఈ ఈ డివి రామగోపాల్, సిపిఓ వెంకటేశ్వర్లు, వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా హృదయాల్లో చిరస్మరణీయుడు పర్వత చిట్టిబాబు

### ఘనంగా పర్వత 7వ వర్ధంతి వేడుకలు



**శంఖవరం, మార్చి 13 ప్రభాతవార్త:** దివంగత నేత మాజీ శాసనసభ్యుడు టిడిపి జిల్లా అధ్యక్షుడు పర్వత సత్యనారాయణ మూర్తి(చిట్టిబాబు) నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సంక్షేమం కోసం పోరాడే వారని ప్రజా హృదయాల్లో చిరస్మరణీయుడని సోదరుడు పర్వత రాజబాబు అన్నారు.చిట్టిబాబు వర్ధంతిని పురస్కరించుకుని మండల కేంద్రమైన శంఖవరంలో చిట్టిబాబు స్వగృహంలో సోమవారం చిట్టిబాబు చిత్ర పటానికి ఆయన సోదరుడు పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పర్వత రాజబాబు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా తన తండ్రి చిట్టిబాబు నిరంతరం ప్రజల కోసమే పోరాడే వారని నియోజకవర్గంలో ఎవరకి ఏ సమస్య వచ్చిన తమ సమస్య గా తీసుకుని వెంటనే పరిష్కారానికి కృషి చేసే వారని ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచే వ్యక్తి చిట్టిబాబు అని నేటికి ఆయన చేసిన సేవలు నియోజక వర్గం అంతటా వ్యాపించి ఉన్నాయి అని కొనియాడారు. పర్వత జానకి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి పర్వత కుటుంబం ఎప్పుడూ కృషి చేస్తూనే వచ్చిందని శాశన సభ్యుని స్థాయి నుండి జిల్లా అధ్యక్ష పదవి వరకు ఎదిగిన చిట్టిబాబు లేక పోవడం ప్రజలు జీర్ణించుకోలేనిది అని కల్మషం లేని వ్యక్తిగా నిస్వార్థ నాయకుడు గా ప్రజల మన్ననలు పొందిన గొప్ప వ్యక్తి చిట్టిబాబు అని నిరంతరం ప్రజా శ్రేయస్సే ధ్యేయం గా కృషి చేసే వారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు

## వేసవిలో చలివేంద్రాలు ఏర్పాటు ముఖ్యం : తహసిల్దార్ వెంకటేశ్వరి



**ఉప్పలగుప్తం, మార్చి 13 ప్రభాతవార్త :** వేసవిలో రానున్న రోజులు అధిక ఉష్ణోగ్రతలు దాటి ప్రమాదం ఉందని, జాగ్రత్తలు పాటించక పోతే ఆరోగ్యం పాడై ఇబ్బంది పడటారని డాక్టర్లు సూచిస్తున్నారని, ఈ తరుణంలో ప్రజలకు దాహార్తి తీర్చటానికి చలివేంద్రం ద్వారా చల్లటి మజ్జిగ, ట్రాగునీరు అందజేయడం గొప్ప సామాజిక సేవ అని ఉప్పలగుప్తం తహసిల్దార్ జవ్వాది వెంకటేశ్వరి అన్నారు, కార్యాలయంలో చలివేంద్రం ఏర్పాటు కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ మండలం లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోను, గ్రామ కూడల్లోనూ, ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రదేశాల్లో చలివేంద్ర కేంద్రాలు చేయాలని ఆదేశించారు.

## లూయి అంధుల స్కూల్ భవనం

# నిర్మాణం చేపట్టాలి

### - ఎన్‌జేపి వినతిపత్రం



**అమలాపురం టౌన్, మార్చి 13 ప్రభాతవార్త :** అమలాపురం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎన్ జే పీ పార్టీ జిల్లా అధ్యక్షులు దేవాదుల సూర్యనారా యణ మూర్తి ఆధ్వర్యంలో పట్టణ లూయి అందుల పాఠశాల భవన నిర్మాణ గురించి కమిషనర్ కి పార్టీ నాయకులు వినతిపత్రం ఇచ్చినారు. ప్రస్తుత లూయి అందుల పాఠశాల లో సుమారుగా 25 మంది అంద విద్యార్థులు చదువుతున్నారని, వారికి భవన నిర్మాణం చేయకూర్చాలని,ప్రస్తుత నాయకులు చొరవ తీసుకుని వారికి సొంత నిర్మాణం చేపట్టాలని, అంధ విద్యార్థులు కనుక దగ్గరలోనే కాలేజీలు ఉన్నాయి కనుక వారు చదువుకొనుటకు దగ్గరగా ఉంటుంది, కనుక బావననిర్మానాన్ని, నిర్మించాలని కమిషన్ గారికి వినతి పత్రము ఇవ్వడం అయినది, ఆయన స్పందిస్తూ ప్రస్తుతము మంత్రిగారి ప్రపోజర్ లో ఉందని, త్వరితగతిన నిర్మాణం చేపడతామని,,అన్నారు. ఈ కార్యకమంలో ఎన్ జే పీ పార్టీ పట్టణ అధ్యక్షుడు కందాళ సూర్యనారాయణ, గి డ్ల సురేష్,బొక్క రామకృష్ణ, పాటి వెంకట రామయ్య, జిల్లా చేతివృత్తు ల సంఘం ప్రధాన కార్యదర్శి గున్నేపల్లి భీమశంకర్, నిమ్మకాయల సురేష్ తదితరుల పాల్గొన్నారు.

## మట్టిఅక్రమతరలింపు

### రికార్డులు సక్రమంగా లేని ట్రాక్టర్లు వీరవిహారం

**కాట్రేనికోన మార్చి13ప్రభాతవార్త** : కాట్రేనికోన మండలం కందికుప్ప పంచాయతీ పరిధిలోని అడవిపేటలో మట్టి అక్రమతరలింపులు జోరుగా సాగుతున్నాయి. గ్రామానికి సమీపంలో రొయ్యలచెరువు తవ్వుతున్నారని దీనిని అడ్డుకోవాలని గ్రామస్తులు గతంలో స్పందనకు పిర్యాదు చేసారు. దీంతో పనులను కొన్నిరోజులపాటు నిలుపుదల చేసారు.ఇక్కడ తవ్వేమట్టిని జగనన్న ఇండ్లస్థలాల మెరకకు ఉపయోగిస్తామని స్థానికులను మభ్యపెట్టారు.అందుకు విరుద్ధంగా మట్టితరలింపు జరుగుతుంది. ట్రాక్టర్ ఒక్కంటికీ రూ.1000నుంచి1200చొప్పు న కొనుగోలు చేసి అమ్మకాలు చేస్తున్నారు. రికార్డులు లేని ట్రాక్టర్ల వీరవిహారం:మట్టితరలింపు నకు ఉపయోగించే ట్రాక్టర్ లకు ఎటువంటి రికార్డు లు లేవని ,మితిమీరిన వేగంతో రోడ్లపై దౌడుతీస్తూ వాహనదారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని బాధితులు ఆరోపిస్తున్నారు.రవాణాశాఖ అధికారులు వెంటనే స్పందించి ఇటువంటి ట్రాక్టర్ల యజమానులు పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## చలో రాజ్ భవన్‌కు తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

**ముమ్మిడివరం మార్చి 13 ప్రభాతవార్త** : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు విజయవాడ చలో రాజ్ భవన్ కు డా.బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నుండి సోమవారం కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివెళ్లాయి. పార్టీ పిలుపు మేరకు విజయవాడ రాజ్ భవన్ నందు గవర్నర్ కు వినతిపత్రం ఇచ్చి నిరసనలకు పిలుపునిచ్చిన నేపథ్యంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ అధ్యక్షుడు వడ్డి నాగేశ్వరరావు అద్వ్యర్యంలో సోమవారం పలువురు బయలుదేరు వెళ్లారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలైన విశాఖ ఉక్కు కర్మాగారం,బ్యాంకింగ్, రైల్వే, బీఎస్ఎన్ఎల్, విమానయాన రంగాలతో పాటు ఎల్ఐసి వంటి సంస్థలను కార్పొరేట్ శక్తులైన అంబానీ, అదాని లకు ధారాదత్తం చేస్తూ దేశాన్ని బ్రష్టు పట్టించే విధానాలను అమలు చేస్తున్నా వీటిని అడ్డుకోవలసిన రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంలోను,విభజన హామీలను రాబట్టడంలోను ఘోరంగా విఫలం చెందారని మండిపడ్డారు. కేంద్ర రాష్ట్రలపై ప్రజల పక్షాన ప్రత్యక్ష పోరాటానికి కాంగ్రెస్ పార్టీ ముందుంటుందన్నారు. ఈ నిరసనలలో గొడి భాస్కర రావు మాచవరపు శివన్నారాయణ ఒంటెద్దు బాబీ బిసి సెల్ కుడిపూడి శ్రీనివాస రావు ఎఐసీసీ మెంబర్ యార్లగడ్డ రవింద్ర తోపెళ్ళ సుబ్రహ్మణ్యం గుత్తాల డీన్ బాబు స్వామి లతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం యూత్ అధ్యక్షుడిగా జగదీష్

**రౌతులపూడి, మార్చి 13( ప్రభాతవార్త )** : సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రౌతులపూడి మండల యూత్ అధ్యక్షుడిగా యామల జగదీష్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు ఉల్లిపాయల శంకరయ్య సోమవారం ఉత్తర్వులు ఇచ్చారు. బీసీల అభ్యున్నతికి కృషి చేస్తానని జగదీష్ తెలిపారు. ఈ నియామకం పట్ల కోళ్ల రవిబాబు, గాడ్ మహేష్, సుర్ల సత్యనారాయణ, బండారు శివప్రసాద్, కొరిప్రోలు తాతాజీ , తోట శివ తదితరులు అభినందనలు తెలిపారు.



## విభిన్న ప్రతిభావంతులకు పౌష్టికాహారం పంపిణీ



**రావులపాలెం, మార్చి 13 (ప్రభాతవార్త)** : రావులపాలెం పారా స్వచ్ఛంద సేవా సంస్థ వద్ద సోమవారం జరిగిన కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులకు పౌష్టికాహారం కిట్లు అందజేసారు. విభిన్న ప్రతిభావంతుల కోఆర్డినేటర్ బడుగు సుబ్బాయమ్మ ఆధ్వర్యంలో చాయ్ - మిస్సి యో వారి ఆర్థిక సహాయంతో రూ.90 వేలు విలువైన తొమ్మిది రకాల పౌష్టిక ఆహారాన్ని 68 మందికి అందజేసారు. ఈ కార్యక్రమంలో ఊబలంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ షేక్ హసీనా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం హెచ్ 3 ఎన్ 2 వైరస్ వ్యాప్తి చెందుతుందడం వల్ల జలుబు, దగ్గు, జ్వరం, ఒళ్ళు నొప్పులు ఎక్కువ మందికి వచ్చే అవకాశం ఉందని, కాబట్టి అందరూ మాస్క్ ధరించి భౌతిక దూరాన్ని పాటించాలని, పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. పారా డైరెక్టర్ ఫాదర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు అందించే సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకుని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని కోరారు. సుబ్బాయమ్మ మాట్లాడుతూ బయటికి వెళ్లినప్పుడు తప్పకుండా మాస్క్ ధరించాలని, నిర్లక్ష్యం వద్దని సూచించారు. కే.ఎస్.ఆర్.కే.రెడ్డి, బి.మహిమారావు, ఊబలంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## కేసులు ఉపసంహరణ నిర్ణయం హర్షనీయం

### • యువకాపునాడు

**అమలాపురం టౌన్, మార్చి 13 ప్రభాతవార్త** : కోనసీమ జిల్లా పేరు మార్పు నేపథ్యంలో జరిగిన అల్లర్ల ఘటనలో పెట్టిన కేసులు ఉపసంహరించుతామని వైకాపా ఉభయగోదావరి జిల్లాల కో ఆర్డినేటర్ మిధున్ రెడ్డి ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువకాపునాడు ఇన్చార్జ్ నిమ్మకాయల సురేశ్, యువ కాపునాడు నాయకులు సిహెచ్ ప్రసాద్, మురమళ్ళ శివారెడ్డి నాయుడు హర్షం వ్యక్తం చేశారు. గత అల్లర్ల తో ప్రమేయం లేని అనేక మంది అమాయకులను కేసుల్లో చిక్కుకుని వివిధ సామాజిక వర్గాలకు చెందిన పేదలు ఇబ్బంది పఢారన్నారు. ఈ విషయాన్ని మానవతా దృష్టి తో కేసులు ఉపసంహరణ చేసే నిర్ణయం ప్రకటించినందుకు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంనకు కృత్ఞతలు తెలుపుతున్నామన్నారు.

## ఏవిశ్వ కర్మ కనిపెట్టాడో గాని... సగం తెరిచిన హంస రెక్కలా పూగింది





**అయినవిల్లి, మార్చి 13 ( ప్రభాత వార్త)** : ఇదెప్పుడు మా ఇంట్లోకొచ్చిందో తెలిదు. ఎలా కనుమరుగయ్యిందో తెలీదు...దీన్ని ఏవిశ్వ కర్మ కనిపెట్టాడో గాని కళ్ళు కదలికల్ని పసిగడుతున్నదశలో తొలిసారి నా ముందు సగం తెరచిన హంస రెక్కలా పూగింది.వేసవి వచ్చిందంటే చాలు వాడ వాడలా గాలి చుట్టాలై వాలి పోయేవి.చిన్నప్పుడు మా మేదరక్కలు చేతివేళ్ళ యంత్రాల మీద చిత్ర విచిత్రంగా చేసిన వన్నెల విసనకర్రల్ని మా ఊరి మాచరయ్య ,చిట్టియ్య భుజాన తగిలించుకొని వీధుల్ని విసనకర్రల్ని చేసేవాడు .ఈత పాయల జడవేసినట్లు, తాటాకుల దువ్వెనతో జుట్టు దువ్వినట్టు రంగు రంగుల జెండాలై మా చేతుల్లో విసనకర్రలు వాయు వందన స్వీకారం చేస్తున్నట్లుండేవి.జ్వరం వచ్చినప్పుడో, అమ్మవారు పోసినప్పుడో , మా అమ్మే రాత్రంతా విసనకర్రగా మారిపోయేది.మా తాతకు వడదెబ్బ తగిలి నులక మంచంలో గిలకలా గిల గిల లాడుతుంటే మా అవ్వ చేతిలోకి చల్లని దేవతలా వచ్చి బొందిలో ప్రాణ బిందువయ్యింది.ఈ విసనకర్రే ఆఖరి చూపుల అగరొత్తుల పొగల మధ్య తల దీపమై మా అమ్మతండ్లాడుతున్నప్పుడు మా నాయన మృత్యు ముఖాన్ని ఇంటి ఈగలు ముద్దాడుతుంటే పరిచారికలా కన్నీటి చారికలా యిరువైపులా జాలిగా ఓదార్చింది విరిగిన మా పాత విసన కర్రే... నవారు మంచం మీద సవారు చేసే కొత్త దంపతులకు మంచినీళ్ళ చెంబుతో పాటు మంచం పక్కన విశ్వాసంగా పడివుండే ఏకైక వస్తువు ఈ విసనకర్రే.అన్నం ఆరాలన్నా , పొగరు బోతు నాన్నల పొగల సెగలు చల్లారాలన్నా , ఎంతకీ ఏడుపాపని ఎండాకాలపు పాపనిహాయిగా బజ్జోపెట్టాలన్నా ,చల్లనిగాలి మందుబిళ్ళలు ఈ విసనకర్రలు.ఇప్పుడంటే కూలర్లూ , ఏ.సీ.లూ ఏవేవో వచ్చాయికాని ఎప్పటికీ పేద గుడిసెల్లో గగన లోకపు గంధర్వ వింజామరలు ఈ విసనకర్రలు.మా కుర్రతనంలో ఒంటి చెట్లకు చెమటకాయలు కాసి ఒళ్ళంతా పండి పేలిపోయినపుడు గాలిలో తెలిపోయేలా శీతల పవన సుగంధ లేపవాలు పూసినవి ఈ విసనకర్రలే కదా! గాలి ఘనీభవించిన గ్రీష్మరాత్రి అటు చూడండి ఆకాశం వంక మలయ మారుతాల మబ్బుల మధ్య చందమామ%ా% ఊగుతున్న వెండి వెన్నెల పంఖా లేత సీతాకోక చిలుకల తాజా రెక్కల ఇంద్ర ధనుస్సులు వాడి పోకుండా కొలను గట్టున నీడ గొడుగు పట్టింది ఆకుపచ్చని అరటి సురటి.ఒకప్పుడు ప్రకృతి మనల్ని కాపాడేది. ఇప్పుడా రుతుధర్మమేది?ఈవాళ మీట నొక్కగానే పక్షుల్లా ఫ్యాన్లు తిరగాలి.కరెంటు పోయిందా...అషో- ఉషో మధ్య ఒడ్డున పడిన చేపలవ్వాలి.న్యూసుపేపరో , న్యూసెన్సు పుస్తకాన్నో ఏదో ఒకటి దొరకపుచ్చుకుని విస్సుక్కుంటూ విసురుకోవాలి.పేరుకు పెద్ద బంగ్లాలే. ఖరీదైన నగర జీవితాలే...ఎక్కడా ఏ ఇంట్లోనూ చిన్న విసనకర్ర కనబడదు.ఏవో ప్లాస్టిక్ ముక్కలుతప్ప.ఈసారి మా వూరెళ్లినప్పుడు నాలుగు విసన కర్రలు తెచ్చుకోవాలి ఇప్పుడక్కడ మా ఊరుందో లేదో?!

## ఎండ తీవ్రత దృష్ట్యా రద్దీ ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి- కలెక్టర్ శుక్లా

**అమలాపురం కలెక్టరేట్, మార్చి 13, ప్రభాతవార్త** : రానున్న వేసవి ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని బస్టాండ్, జనాలు రద్దీగా సంచరించే ప్రాంతాలలో వేసవి తీవ్రత అనుగుణంగా చలివేంద్రాల సంఖ్యను పెంచుతూ స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థల సహకారంతో ఏర్పాటు చేయాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా మండల స్థాయి అధికారులను ఆదేశించారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా స్థానిక కలెక్టరేట్ నుండి మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు స్వచ్ఛంద సంస్థల సహకారంతో రానున్న వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఎంపీడీవో, తాసిల్దారు, గ్రామ సచివాలయ కార్యాలయాలు, బస్టాండ్ జనాలు ఎక్కువగా సంచరించే ప్రాంతాలలో చలివేంద్రాల ద్వారా మజ్జిగ లేదా కు%శీ%డలలోని చల్లటి నీటిని సరఫరా చేయాలని ఆయన సూచించారు. రైస్ మిల్లర్లు పెట్రోల్ బంక్ యాజ మాన్యాలు, ఎకో ఫార్మర్లు, ఎల్పిజి యాజమాన్యాలు కార్పొరేట్ సంస్థల భాగస్వామ్యంతో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు అదేవిధంగా ప్రముఖ దేవాలయా లైన అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి ఆలయం, వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, అప్పనపల్లి బాలాజీ ఆలయాల వద్ద చలివేంద్రాలు భక్తులు, యాత్రికుల సౌకర్యార్థం తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ శుక్లా ఆదేశించారు. పబ్లిక్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి - కలెక్టర్ హిమాన్షు శుక్లా. పదో తరగతి ఇంటర్మీడియట్ బోర్డుల పబ్లిక్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్ల నడుమ నిర్వహించాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా సూచించారు. తాసిల్దార్లు పరీక్షా కేంద్రానికి 100 మీటర్ల దూరం వరకు 144 సెక్షన్ విధించాలని, బాల బాలికలు చెకింగ్ నిమిత్తం టెంట్లు ఏర్పాటు చేయాలని ఎట్టి పరిస్థితుల్లోనూ మొబైల్స్, వాచీలు తదితర పరికరాలు పరీక్షా కేంద్రాలలోనికి అనుమతించరాదని ఆయన స్పష్టం చేశారు. ప్రతి పరీక్షా





కేంద్రాన్ని సంబంధిత తాహసీల్దార్లు లేదా ఆర్డీవోలు తప్పనిసరిగా తనిఖీ చేయాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్లు అధికారులు చర్వాణిలను పరీక్షా కేంద్రాలలోనికి తీసుకుని వెళ్ళరాదని ఆదేశించారు పోలీస్ యంత్రాంగం పరీక్షా కేంద్రాలకు రెండు కిలోమీటర్ల పరిధిలో ఉన్న జిరాక్స్ సెంటర్లోనూ ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు తప్పనిసరిగా మూసి వేయించాలని ఆదేశించారు. జిల్లాలోని 14 పోలీసు స్టేషన్లకు పరీక్షల నిర్వహణకు మూడు రోజులు ముందుగా ప్రశ్నాపత్రాలు మూడు సెట్లు వస్తాయని పరీక్ష తేదీన ఉదయం 6 గంటలకు ఎంపికైన పేపర్ సెట్ మెసేజ్ ద్వారా తెలుస్తుందని ఆ పేపర్ సెట్ ను ఉదయం 8:30 గంటలకు పరీక్షా కేంద్రం చీప్ సూపరింటెండెంట్ వారికి అందించి పోలీస్ బందోబస్తు నడుమ పరీక్షా కేంద్రానికి తరలించాలని పరీక్ష నిర్వహించిన అనంతరం జవాబు పత్రాలను క్లోజ్డ్ వాహనంలో పోలీసు బందోబస్తు నడుమ పోస్టల్ సూపరింటెండెంట్ కార్యాలయ కస్టడీకి అప్పగించాలని కలెక్టర్ శుక్లా సూచించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ పొయ్యిలేని గిరిజన ఆశ్రమ ప్రాథమికోన్నత పాఠశాల

**రౌతులపూడి, మార్చి 13( ప్రభాతవార్త)** : మండలంలోని ఉప ప్రణాళిక ప్రాంతానికి చెందిన రాఘవపట్నంలో ఉన్న గిరిజన ఆశ్రమ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గ్యాస్ పొయ్యి లేని దుస్థితి ఉంది. ఆ పాఠశాలలో నేటికీ కట్టెల పొయ్యి పైనే మూడు పూట్ల వంట చేసి విద్యార్థులకు వడ్డించడం గమనర్హం. నేడు ప్రతి ఇంట్లోనూ గ్యాస్ పొయ్యి ఉంది.

ప్రభుత్వం ప్రతి ఆశ్రమ పాఠశాలకు గ్యాస్ పొయ్యి పంపిణీ చేశారనే సమాచారం ఉంది. ఇక్కడ మాత్రం కట్టెలకు ప్రాధాన్యత ఇస్తూ గ్యాస్ సొమ్ములను జేబులో నింపుకుంటున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. కట్టెల పొయ్యి వలన కుక్ చాలా ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై పాఠశాల హెచ్ఎం గంగ రాజును వివరణ అడగ్గా అడ్డతీగల నుండి గ్యాస్ తేవడానికి ఇబ్బందులు పడుతున్నామన్నారు. గ్యాస్ పొయ్యి, గ్యాస్ బండలు ఎక్కడున్నాయంటే ఆయన సమాధానం దాటవేశారు. దీనిపై గిరిజన సంక్షేమ అధికారులు స్పందించాలని పలువురు కోరారు.

## అనారోగ్యాలకు డంపింగ్ యార్డులే మూల కారణం

**• అస్వస్థతకు గురైన విద్యార్థుల్ని పరామర్శ • ఎన్‌జేపి అధ్యక్షుడు దేవాదుల**

**అమలాపురం టౌన్, మార్చి 13 ప్రభాతవార్త** :బండారులంక విజ్ డమ్ స్కూల్ సమీపంలో చెత్త అంటించడం ద్వారా వ్యాపించిన కాలుష్యం వలన సుమారు 20 మంది విద్యార్థిని విద్యార్థులు అస్వస్థతకు గురై స్థానిక అమలాపురం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న జిల్లా ఎన్ జేపీ పార్టీ అధ్యక్షులు దేవాదుల సూర్యనారాయణ మూర్తి , పార్టీ ప్రతినిధులు పిల్లలకు జరుగుతున్న వైద్య పరీక్షలు వారి ఆరోగ్య పరిస్థితి వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. అమలాపురం పట్టణంలో ఇప్పటికే డంపింగ్ యార్డ్ లాంటి చెత్తాచెదారంతో ప్రజలు తరచూ అనారోగ్యానికి గురవుతున్నారని, ఇప్పుడు బండారులంకలో ఇటువంటిదే సమస్య జిల్లా కలెక్టర్ ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకుని అమలాపురం పట్టణం బండారులంకతో పాటుగా అమలాపురం పరిసర ప్రాంతాలన్నిటిలో డంపింగ్ యార్డ్ లో కాలుష్యం లేకుండా శాశ్వత ప్రాతిపదికన ప్రజలకు



ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని, డంపింగ్ యార్డ్ చెత్త అంటించడం ద్వారా వచ్చిన పొల్యూషన్ ఎంక్వయిరీ ఎయ్యాలని ఎన్ జేపీ పార్టీ తరపున విజ్ఞప్తి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలోఎన్ జె పి పార్టీ నాయకులు శంకర్పు సత్య ప్రసాద్, గిడ్ల సురేష్, మోర్త శ్యాం, మట్ట పర్తి సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

### ఎస్సీ,ఎస్టీ యుడిసి అభ్యర్థులు ఉచిత కోచింగ్ ను

## వినియోగించుకోవాలి..

**యానం మార్చి13, ప్రభాతవార్త:** యానం నియోజకవర్గం యానం ఆదిద్రావిడ శాఖ ద్వారా ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు యుడిసి ఉద్యోగాల రాతపరీక్షకు ఇస్తున్న కోచింగ్ తరగతు లను సద్వినియోగం చేసుకోవాలని పరిపాల నాధికారి మునిస్వామి పేర్కొన్నారు. సోమవారం స్థానిక అంబేద్కర్ విజ్ఞాన భవన్లో కోచింగ్ క్లాసులను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించిన నోటిఫికేషన్లు గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈ ఏడాది ఎక్కువగా వచ్చాయని ఆవిధంగా అభ్యర్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని సాధన చేయాలని కోరారు. సమయాన్ని ఇతర వ్యాపకాలకు వినియోగించవద్దని హితవు పలికారు. రాతపరీక్షలో ముఖ్యమైన సిలబస్లో పేర్కొన్న కరెంట్ ఎఫైర్స్, మేథ్స్, సైన్స్, హిస్టరీ, రాజ్యాంగం తదితర అంశాలపై ఎక్కువగా దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు రేఖాడి కృష్ణమూర్తి, నల్లా సూర్యప్రకాష్, నాయకులు పండు సిద్దార్థకుమార్, పెండెం సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## తెలుగువారి ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన ఆర్ఆర్ఆర్

### నాటు నాటు పాటకు ఆస్కార్ అవార్డు రావడం హర్షణీయం: రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు బండారు

**రావులపాలెం మార్చి 13, ప్రభాత వార్త** : దర్శక దిగ్గజం రాజమౌళి దర్శకత్వంలో రూపుదిద్దుకున్న ఆర్ ఆర్ ఆర్ సినిమా తెలుగు వారి ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పడం మనందరికీ గర్వకారణమని కొత్తపేట మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.ఈ చిత్రంలోని నాటు నాటు పాటకు అంతర్జాతీయ ఆస్కార్ అవార్డు రావడం తెలుగు సినిమా సత్తా చాటిందని ఈ సందర్భంగా చిత్ర యూనిట్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సినిమాతో మన స్వాతంత్ర సమరయోధులు అల్లూరి సీతారామరాజు, కొమురం భీం లను గుర్తుకు తెస్తూ ఆ పాత్రలో జీవించిన జూనియర్ ఎన్టీఆర్, రామ్ చరణ్ ల నటనా శైలి ప్రజలను ఆకట్టుకుందని అన్నారు. దర్శకేంద్రుడు రాజమౌళి పనితనం, కీరవాణి సంగీతంలో చంద్రబోస్ రచనా ప్రజలను కట్టిపడేసిందని గుర్తుచేశా రు.వీరందరి ప్రతిభ వల్లే ఈ సినిమాకి ఆస్కార్ తెచ్చిపెట్టిందని భారత దేశం గర్వించదగ్గ విషయంగా కొనియాడారు.భవిష్యత్తులో మరిన్ని చిత్రా లు ఈ స్థాయిలో అవార్డులు అందుకుని తెలుగు చిత్ర పరిశ్రమ మరున్ని మైలురాయిలు దాటాలని ఆకాంక్షిస్తున్నాని సత్యానందరావు అన్నారు.



## విద్య, పాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం ఎంతో అవసరం : సర్పంచి రేవతి

**అంబాజీపేట, మార్చి 13, ప్రభాతవార్త** : విద్య, పాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం ఎంతో అవసరమని సర్పంచ్ వాసంశెట్టి రేవతి అన్నారు. మండలంలోని వక్కలంకలో వాసంశెట్టి విజయ భాస్కరరావు సమకూర్చిన రూ.11వేలు విలువైన వంట సామాగ్రిని సర్పంచ్ రేవతి, వైఎస్సార్సీపీ నాయకులు వాసంశెట్టి పెదబాబుల ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక పాఠశాలకు సోమవారం అందజేశారు. మధ్యాహ్న భోజన పథకానికి అవసరమైన వంట సామాగ్రి, మిక్సీని పీఎంసీ చైర్మన్ నాగాబత్తుల రాజేష్, హెచ్.ఎం. పాము శ్రీనులకు అందించారు. అనంతరం విజయభాస్కరరావును సర్పంచ్ రేవతి, పెదబాబు దంపతులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు పిల్లి సత్యవేణి,సచివాలయ కన్వీనర్ జనిపల్లి ఏడుకొండలు, పినిపే మోహన్, మట్టపర్తి వెంకటేశ్వరరావు, పిల్లి రమేష్, యల్లమిల్లి జయబాబు, చిట్టూరి బుజ్జి, గుత్తుల ఓంకార్, మట్టపర్తి విష్ణు ప్రసాద్, శీలం నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## తైక్వాండోలో ప్రతిభ కనబర్చిన మౌనిక

**అంబాజీపేట, మార్చి 13, ప్రభాతవార్త** : రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో నందంపూడికి చెందిన మందా మౌనిక ప్రతిభ కనబర్చి ద్వితీయ స్థానం సాధించినట్లు తైక్వాండో సీనియర్ కోచ్ పితాని త్రిమూర్తులు తెలిపారు. అంబాజీపేట క్రీడాప్రాం గణంలో మౌనికను పలువురు సోమవారం అభినందించారు. ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకు విశాఖపట్నం యలమంచిలి వైఎస్సార్ ఇండోర్ స్టేడియంలో 40వ న్యూ ఆంధ్రప్రదేశ్ తైక్వాండో సబ్ జూనియర్స్ కేడిట్స్ ఇంటర్ డిస్ట్రిక్ట్ రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలు జరిగాయన్నారు. అండర్ 22 కేజీల విభాగంలో మౌనిక అత్యంత ప్రతిభ కనబర్చడంతో ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు. మౌనిక రాష్ట్ర పోటీల్లో ద్వితీయ స్థానం సాధించడంతో పలువురు క్రీడాకారులు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. రిఫరీలుగా డి.ఎస్. సత్యనారాయణ, బి.అభిషేక్, పి.భార్గవి, కె.వైష్ణవిలు వ్యవహరించారని త్రిమూర్తులు తెలిపారు.



### ఆదిత్య పాలిటెక్నిక్ విద్యార్థులకు డిజైనింగ్ శిక్షణ

**గండేపల్లి మార్చి 13 (ప్రభాతవార్త)** : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య పాలిటెక్నిక్ విద్యార్థులకు మాట్ లాబ్ సాఫ్ట్ వేర్ మీద రెండు రోజుల అవగాహన కార్యశాల నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ కుమార్ తెలియజేశారు.ఈ కార్యశాలకు డా.శ్రీనివాస్ నేతృత్వం వహించి విద్యార్థులకు మాట్ లాబ్ సాఫ్ట్ వేర్ బేసిక్స్, సర్క్యూట్ డిజైనింగ్ సిమ్యులేషన్ మీద తర్ఫీదు ఇచ్చారు.ప్రస్తుత పారిశ్రామిక అవసరాలకు తగ్గట్టు ఇటువంటి కార్యశాలలు విద్యార్థులకు ఎంత గానో ఉపయోగ పడతాయి అని ప్రిన్సిపాల్ ఎస్.టి.వి.ఎస్. కుమార్ తెలిపారు. ఆదిత్య యాజమాన్యం తరుపున డా.కే.శ్రీనివాస్ ని ఘనంగా సత్కరించి, ప్రతి సంవత్సరం ఈ కార్యశాలను నిర్వహించవలసినదిగా కోరడం జరిగింది. ఈకార్యక్రమంలో డీన్. ఎ.వి.మాధవరావు, ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ విభాగాధిపతి శ్రీనివాస్,ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ దైవభక్తి దేశభక్తి కలిగి ఉండాలి

- కంచి కామకోటి పీఠాధిపతి

శ్రీ శ్రీ శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి

**గండేపల్లి మార్చి 13 (ప్రభాతవార్త) :** ప్రతి ఒక్కరూ దైవభక్తి, దేశభక్తి కలిగి ఉండాలని,సనాతన ధర్మాన్ని పాటించి రామాయణం, భాగవతాలను పఠనం చేయాలని కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి భక్తులకు ఉపదేశించారు.16వ నెంబరు జాతీయ రహదారిపై ప్రత్యేక వాహనంలో అన్నవరం శ్రీ రమా సత్యనారాయణ స్వామి దర్శనానికి వెళుతున్న కంచి కామాకోటి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ స్వామి వారికి గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామం వద్ద గ్రామ పురోహితులు చింతా అరుణ్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో సన్నాయి మేళాం, తీన్మార్ డబ్బులు, మిరుమిట్లు గొలిపే బాణా సంచాలతో, వేద పండితుల మంత్రోచ్ఛారణలతో, భక్తుల జయజయ శంకర్ హర్షధ్వానాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ జీవితంలో ఆరోగ్యం, ఐశ్వర్యం కలిగి ఉండేలా నిత్యం భగవాన్ నామస్మరణ చేయాలని సూచించారు.

## గోశాల నిర్వాహణ పరిశీలన

**అమలాపురం,మార్చి13, ప్రభాతవార్త :** జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా జైపాల్ గౌతమ మహర్షి గోసంరక్షణ గోశాలను సందర్శించారు. గోశాలలో గోవుల క్షేమ సమాచారాన్ని, గోశాల నిర్వాహణ తదితర వివరాలుఆరా తీశారు.అలాగే లంపిస్కిన్



వ్యాధి నివారణకు వ్యాక్సినేషన్ వేసిన తరువాత గోవుల పరిస్థితిని సమీక్షించారు. రోడ్లపై సంచరించే ఆవులు లంపిస్కిన్ వ్యాధి బారిన పడి తీవ్రమైన అస్వస్థతకు గురౌతున్నాయని,అందులో కొన్నింటిని గోశాలకు తరలించి చికిత్స అందిస్తున్నామని గోశాల వ్యవస్థాపకుడు పోతురాజు రామకృష్ణ ఇతర విషయాలు డా జైపాల్ దృష్టికి తీసుకురాగా వాటిని పరిశీలించి అత్యవసర చికిత్సకు ఆదేశించారు.ప్రభుత్వం అందించే వివిధ పథకాలు, ముఖ్యంగా అంబులెన్స్ సేవలను రైతులు వినియోగించుకోవాలని ఆయన సూచించారు.డా జైపాల్ వెంట కొత్తపేట పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డా చీకట్ల వెంకట నారాయణ కూడా వున్నారు.

## చెరుకుంపాలెంలో సమగ్ర భూసర్వే

# మూడో గ్రామసభ

**రాజవొమ్మంగి మార్చి 13 ప్రభాతవార్త :** రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం గ్రామ సచివాలయం వద్ద సోమ వారం సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు అధ్యక్షతన సమగ్ర భూసర్వే మూడవ గ్రామసభను తహసీల్దార్ వై. వి.సుబ్రమణ్యాచారి నిర్వహించారు. చెరు కుంపాలెం గ్రామంలో గత ఏడాది అక్టోబర్ 20వ తేది నుండి 79.78 ఎకరాల భూమిని ఆరుగురు సర్వేయర్లు ఇద్దరు వీఆర్వోలు కలిసి సర్వే చేయడం ప్రారంభించారని అన్నారు. ఈ భూమిని 81 ల్యాండ్ పార్శిల్ మ్యాప్ లుగా తయారు చేయడం జరిగిందని. అభ్యంతరాలు ఉంటే చెప్పాలని తహసీల్దార్ అన్నారు. ఈ సర్వే భూమిలో 15 ఎల్.పి.యం లో 12.55 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందన్నారు. అభ్యంతరాలను అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు, తహశిల్దార్ వై వి సుబ్రమణ్యాచారి, వీఆర్వో నాగేశ్వరరావు పంచాయతీ కార్య దర్శి నాగూర్ వల్లి, రైతులు పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్ కు చేరిన ఇంటర్ ప్రశ్నాపత్రాలు పరీక్షలకు ఏర్పాటులు సిద్ధం: చీఫ్ సూపరిండెంట్ ఆర్ విజయమోహన్ రావు 15వ తేదీ నుండి ప్రారంభమయ్యే ఇంటర్ పరీక్షలకు ప్రశ్నాపత్రాలు సోమవారం రాజవొమ్మంగి రాగా వాటిని పోలీస్ స్టేషన్ లో భద్రపరచామని రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాల ప్రిన్సిపల్ చీఫ్ సూపరింటెంట్ ఆర్ విజయమోహన్ రావు తెలిపారు. రాజవొమ్మంగి గురుకుల కళాశాల నుండి మొదటి సంవత్సరం 119 మంది, ద్వితీయ సంవత్సరం 148 మంది పరీక్షలను వ్రాస్తున్నారన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి మొదటి సంవత్సరం 146 మంది, రెండో సంవత్సరం 109 మంది, అల్లూరి జూనియర్ కళాశాల నుండి మొదటి సంవత్సరం 25 మంది పరీక్షలను వ్రాస్తున్నారన్నారు. 15వ తేదీ తెలుగు పేపర్ వన్ పరీక్ష ఉదయం 9 గంటల నుండి 12:30 ని.వరకూ జరుగుతుందని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పరీక్షలను వ్రాయడానికి 14 రూములు సిద్ధంగా ఉన్నాయని, సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేసామన్నారు.

## రాజకీయ బిక్ష పెట్టింది..

# మా కుటుంబమే

- వ్యక్తిగత విమర్శలు వద్దు..ఆత్మ పరిశీలన చేసుకోండి
- మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పై ధ్వజమెత్తిన వైస్ ఎంపీపీ కుంచే రాజా

**గండేపల్లి మార్చి 13 (ప్రభాతవార్త) :** జగ్గంపేట మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రు కు రాజకీయ బిక్ష పెట్టింది తమ కుటుంబమేని, రాజకీయం పార్టీ పరంగా చేసుకోవాలే తప్ప వ్యక్తి గత విమర్శలకు పోవద్దని గతం ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని తాను డిబేట్ కు సిద్ధమని మీరు సిద్ధమా అంటూ వైస్.ఎం.పి.పి కుంచే రాజా నెహ్రూ కు సవాల్ విసిరారు.గండేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పత్రికా విలేకరుల సమావేశంలో వైస్ ఎంపీపీ కుంచే రాజా మాట్లాడుతూ సూరంపాలెంలో తెలుగుదేశం పార్టీలో చేరికలు చేసుకోవడానికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తనను విమర్శిస్తూ మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు.రామేశంపేట మెట్ట మీరు శాసనసభ్యులు గా ఉన్నప్పుడే బాట వేసి తవ్విన విషయం మర్చిపోవడంచాలా ఆశ్చర్యకరం అన్నారు.అదేవిధంగా మీరు నన్ను మా గ్రామానికి సర్పంచ్ చేసారని చెపుతున్నారు, కానీ మీకు తెలుసో, తెలియదో 1938 నుంచే మాది రాజకీయ కుటుంబం.మా తాత,మా పెద్దనాన్న ,మా చిన్నాన్న ,నేను పరంపర సర్పంచ్ గా ఉంటూ అభివృద్ధి చేయడం జరుగుతుంది అని రాజా తెలిపారు.మీ రాజకీయ అరంగేట్రం లో సమితి,సహకార ఎన్నికల్లో మీపై పోటీకి నిలవకుండా మీ గెలుపుకు మా కుటుంబం పెట్టిన రాజకీయ బిక్ష మరిచారా అని ప్రశ్నించారు.తాను 28 సంవత్సరాలు మీ వెంటే ఉన్న పదవుల కన్నా గ్రామాభివృద్ధే ధ్యేయంగా పనిచేసానే తప్ప గుర్తింపు



పొందిన పదవులు మీరు ఇవ్వలేదు, నేను అడగలేదు.2014 ఎన్నికలకు మీతోనే పనిచేసి స్వయానా నా తోడల్లుడు మీ ప్రత్యర్థి శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు కు వ్యతిరేకంగా పనిచేయలేదా అని ప్రశ్నించారు.అనంతరం గ్రామాభివృద్ధి దృష్ట్యా వైఎస్ఆర్ పార్టీ లో చేరడం జరిగిందని మండలంలో నాయకులు గౌరవించి నన్ను మండల వైస్ఎంపీపీగా ఎన్నుకున్నారన్నారు.నా గ్రామ అభివృద్ధే నాకు లక్ష్యం గా వెళుతున్నాను. మీరు వయసులో పెద్దవారు కాబట్టి నిజాలు తెలుసుకుని మాట్లాడాలని అభివృద్ధికి అడ్డుపడకుండా ఉంటే మంచిదని ఈసందర్భంగా తెలియజేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చలగళ్ళ దొరబాబు ,జెడ్పీటిసి పరిమి వెంకట లక్ష్మి మంగతాయారు బాబు,మండలం పార్టీ అధ్యక్షుడు కందులచిట్టిబాబు,జిల్లావ్యవసాయ సలహామండలి సభ్యులు ఒబ్బి వీరబాబు, అడబాల ఆంజనేయులు, ములంపాక సురేష్ బాబు, మద్దిపట్ల రామకృష్ణ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# గిరిజన సాగు భూములు వ్యవహారంపై

## రైతులకు న్యాయం చేయాలంటూ తహసిల్దార్‌కు వినతి

**ప్రత్తిపాడు మార్చి 13 ప్రభాతవార్త :** నాలుగు దశాబ్దాల కాలం పాటు సాగు చేసుకుని జీవనోపాధి పొందుతున్న తమ భూములను లీజు పేరిట భూములను రాయించుకొని ఆపై భూములు అమ్మేశారని ఆరోపిస్తూ ప్రత్తిపాడు మండలం బౌరువాక గిరిజనులు ప్రత్తిపాడు తహసిల్దార్ కార్యాలయాన్ని ఆశ్రయించారు. తమ గ్రామంలోని కాకినాడకు చెందిన పైడా వారి భూములు సర్వే నెంబరు 572,61/1,2,3,,66/1,2,3 ,67/1,67/3 సంబంధించిన నెంబర్లలో 21.12 ఎకరాల భూమి 40 సంవత్సరాలుగా సాగు చేసుకున్నా రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ భూములపై గ్రామ సర్పంచ్ మరియు ఉపసర్పంచ్లు రూ 84 లక్షల రూపాయలు కాజేసి ప్రశ్నించిన గిరిజనులకు రు.30000 చెప్పునిచ్చి తమకు అన్యాయం చేశారని లీజు పేరిట వేలిముద్రలు సంతకాలు చేయించుకొని ఆపే అమ్మివేసారని ఆరోపిస్తూ తాసిల్దార్ పిండి వీర వెంకట గోపాలకృష్ణకు వినతి పత్రం అందించారు. గత 15 రోజులుగా ఈ భూముల్లో జెసిబి మిషన్లతో పనులు చేయించడానికి గమనించి తమ గిరిజనలంతా ఆవేదన



చెందారు. తమ భూములు అన్యక్రాంతం అయిపోవడమే కాకుండా తమకు జీవన ఉపాధి కోల్పోయామంటూ తాసిల్దార్ ఎదుట గిరిజనులు మొరపెట్టుకున్నారు. దీనిపై విచారణ జరిపి తమ గిరిజన బతుకులకు న్యాయం చేయాలని తాసిల్దార్ గోపాలకృష్ణని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన మహిళలు మొల్లు అప్పయ్యమ్మ, పప్పుల రవణమ్మ, పప్పుల అప్పుయమ్మ, గర్రెప్పయమ్మ, నందా చెల్లయమ్మ, పట్టెం పొట్టయ్య, జాలమూరి అన్నవరం, బొబ్బిలి చిన్నబ్బాయి, నంద అమ్మాజీ, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## పంటకాలువలో మృత జంతు కళేబరాలు

- పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు
- దుర్వాసన వల్ల ఇబ్బందులు పడుతున్నామంటున్న స్థానికులు

**కాట్రేనికోన మార్చి 13 ప్రభాతవార్త:** బొబ్బర్లంక పల్లంకురు ప్రధాన పంట కాలువలో మృత జంతు కళేబారాలు వస్తున్నాయని సమీప నివాస ప్రాంతాల వారు గగ్గోలు పెడుతున్నారు నీటిపారుదల శాఖ కార్యాలయానికి సమీపంలో ఉన్న షట్టర్ వద్ద ఇవి పేరుకుపోవడంతో స్థానికులు వీటి నుండి వెలువడే దుర్వాసన వల్ల ఇబ్బందులు పడుతున్నారు ఈ విషయమై అనేకసార్లు ఇరిగేషన్ సిబ్బందికి తెలియజేసినప్పటికీ పట్టించుకోవడంలేదని మీరు ఆరోపిస్తున్నారు ఇటీవల పందులకు వైరస్ రావడంతో పెద్ద ఎత్తున చనిపోయాయి వీటిని ఈ కాలువలో వదిలేశారు ఈ కాలువలో నీటిని నడవపల్లి రిజర్వ్ వాటర్ స్కీంకు తరలిస్తారు మండలంలో చాలా ప్రాంతాలకు ఇక్కడి నుంచి త్రాగునీరు సరఫరా అవుతుంది కాలువ సమీప ప్రాంత ప్రజలు స్నానాలకు ఇతర అవసరాలకు ఈ నీటిని వినియోగిస్తారు పశువులకు కూడా త్రాగునీటిగా వినియోగిస్తారు ఇటువంటి నీరు మృత కళేబారాల వల్ల కలుషితం అవుతున్నప్పటికీ ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకోకపోవడం వల్ల వీటిని ఈ కాలువలో వదిలి వేస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు ఈ విషయమై స్పందనలో ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

# గొల్లపల్లి చే మెడికల్ క్యాంపు ప్రారంభం

**సఖినేటిపల్లి,మార్చి 13,ప్రభాత వార్త :** అంతర్వేది దేవస్థానంలో కిమ్స్ హాస్పిటల్ వారి సౌజన్యంతో తాడి మోహన్ ఆధ్వర్యంలో జంపన సత్యనారాయణ రాజు సహకారంతో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు ను మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు సోమవారం ప్రారంభించారు. ఈ క్యాంపు లో గుండె



వ్యాధి, జనరల్, డెంటిస్ట్, పెడియాట్రిక్, ఎముకల, కన్ను, వ్యాధులకు సంబంధించిన డాక్టర్లు డాక్టర్ సతీష్, రవి తేజ, జ్ఞాన ప్రకాష్, అవినాష్ తేజ, పృధ్వి, సౌమ్య, మధు కిరణ్, రితిక, యన్ కావ్య, వరుణ్, నరేంద్ర కుమార్, అనిల్ కుమార్, సాయిబాబు, ధర్మ ప్రసాద్, ఈ సి జి కి మౌనిక, ధరణి, టెక్నిషియన్స్ దీపాంజలి,రత్నకుమారి, శృతి, నవ్య, రాకేష్, ప్రదీప్, ఆర్తో టెక్నిషియన్స్ ప్రసాద్, జోసఫ్, కృష్ణ, జానీ తదితరులు పాల్గొని రోగులకు సేవలు అందించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి గొల్లపల్లి మాట్లాడుతూ ఈ మెడికల్ క్యాంపు లో సుమారు రెండు వందల మంది సేవలు పొందారని అన్నారు. అవుట్ పేషేంట్ లకు జంపన సత్యనారాయణ రాజు అందించిన మందులను ఉచితంగా అందజేశారు, ఇంత భారీగా మెడికల్ క్యాంపు ఏర్పాటుకు సహకరించిన కిమ్స్ హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆర్ యం పి డాక్టర్ తాడి మోహన్ బాబు ను గొల్లపల్లి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేతా శ్రీనివాస్, ముప్పర్తి నాని, తాడి సత్యనారాయణ, చెల్లుబోయిన శ్రీనివాస్, బోళ్ల సతీష్, వనమాలి మూలాస్వామి, మందపాటి వెంకటేశ్వరావు, పోతాబత్తుల శ్రీనివాస్, మోకా పార్వతి, చాగంటి స్వామి, పిండి సత్యనారాయణ, పోతురాజు కృష్ణ, శంకరగుప్తం నాని తదితరులు పాల్గొన్నారు.

# చిట్టిబాబు సేవలు మరుపురానివి కుమార్తె దుర్గాదేవి

**శంఖవరం మార్చి 13 ప్రభాతవార్త :**

దివంగత నేత మాజీ శాసనసభ్యుడు టిడిపి జిల్లా అధ్యక్షుడు పర్వత సత్యనారాయణ మూర్తి(చిట్టిబాబు) ఆశయాలు సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కుమార్తె బండి దుర్గాదేవి అన్నారు .చిట్టిబాబు ఏడవ వర్ధంతి పురస్కరించుకుని మండలం లోని కత్తిపూడి గ్రామంలో గల సితారామ జూనియర్ కళాశాల నందు చిట్టిబాబు విగ్రహానికి చిట్టిబాబు కుమార్తె దుర్గాదేవి అల్లుడు పవన్ కుమార్, అభిమానులు పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా నాన్న చిట్టిబాబు నిరంతరం ప్రజల కోసమే పోరాడే వారని నియోజకవర్గంలో ఎవరికి ఏ సమస్య వచ్చిన తమ సమస్య గా తీసుకుని వెంటనే పరిష్కారానికి కృషి చేసే వారని ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచే వ్యక్తి చిట్టిబాబు అని నేటికి ఆయన చేసిన సేవలు నియోజక వర్గం అంతటా వ్యాపించి ఉన్నాయి అని కొనియాడారు. శాసన సభ్యుని స్థాయి నుండి జిల్లా అధ్యక్ష పదవి వరకు ఎదిగిన చిట్టిబాబు లేక పోవడం ప్రజలు జీర్ణించుకోలేనిది అని కల్మషం లేని వ్యక్తిగా నిస్వార్థ నాయకుడు గా ప్రజల మన్ననలు పొందిన గొప్ప వ్యక్తి నాన్న అని నిరంతరం ప్రజా శ్రేయస్సే ధ్యేయం గా కృషి చేసే వారని తెలిపారు . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పర్వత సురేష్ టి ఎన్ టి యు సి ఉపాధ్యక్షుడు వెన్న శివ సాధన లక్ష్మీ బాబు మేకల కృష్ణ కళాశాల ప్రిన్సిపల్ వీరబాబు అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

## అక్రమ బియ్యం నిలువలపై విజిలెన్స్ దాడిలు

**రాయవరం మార్చి 13 ప్రభాత వార్త :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జిల్లా రాయవరం మండలం మాచవరం గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన 13.60 క్వింటాళ్ల పిడి ఎఫ్ బియ్యా న్ని ఒక కాటను విజిలెన్స్ అధికారులు



స్వాధీనం చేసుకున్నారు ఈ సందర్భంగా రీజినల్ విజిలెన్స్ ఎస్పి పివి రవికుమార్ మాట్లాడుతూ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ పరిధిలో నీ మూడు జిల్లాలలో పిడిఎఫ్ అక్రమ నిలువలపై దాడులలో సందర్భంగా రాయవరం మండలం మాచవరం గ్రామంలో అక్రమ నిల్వలు ఉన్నాయన్న సమాచారంతో దాడి నిర్వహించగా 25 బ్యాగ్లలో 13.60 క్వింటాళ్ల బియ్యం ఒక్క కాటాను గుర్తించామని సదరు పిడిఎస్ బియ్యం మాచవరం గ్రామానికి చెందిన మేడపాటి రామారెడ్డి అనే వ్యక్తికి చెందినదని సదరు బియ్యానికి సంబంధించిన ఎటువంటి బిల్లులు లేనందున సుమారు 59 వేల నాలుగు వందల రూపాయలు విలువగల 13.60 క్వింటాళ్ల బియ్యాన్ని ఒక కాటాను సీజ్ చేసి 6-ఏ క్రింద కేసు నమోదు చేసి పిడిఎస్ బియ్యాన్ని అక్రమ నిల్వ ఉంచిన మేడపాటి రామారెడ్డి రాయవరం పోలీస్ స్టేషన్ కు సిఫార్సు చేసామన్నారు అక్రమ నిలవలు అక్రమ రవాణాపై నిరంతరం నిఘా కొనసాగుతుందని ఎవరికైనా పిడిఎస్ బియ్యం కొనడం అమ్మడం చేస్తే సదరు వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు ఈ తనిఖీల్లో ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తాసిల్దార్ విజయకుమార్ కానిస్టేబుల్ లొవ కుమార్ కిషోర్ మరియు సివిల్ సప్లై అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి చిన్నారులకు పోషకాహార కిట్ల పంపిణీ

**అమలాపురం,మార్చి13, ప్రభాతవార్త :** అమలాపురంలో హెచ్ఐవి బాధిత చిన్నారులకు పోషకాహార కిట్లను జన కళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ పర్యవేక్షణలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ



జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు, వైసిపి నాయకులు వంటెద్దు వెంకన్నాయుడు ఆద్వర్యంలో పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి నాగేంద్రమణి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై బాదితులకు ఈ పోషకాహారం ని అందజేశారు. వంటెద్దు తో పాటు కె రిష్విక్,సిహెచ్ ప్రసన్న,జి చంద్ర శేఖర్,జల్లి సుజాత,కురస సంతోష్ సహకారంతో ఈ కిట్లను సమకూర్చడం జరిగింది.జన కల్యాన్ శ్రీనివాస్,పి.సత్య నారాయణ,మోరం నాని,మ్మెరం రవి,అత్తిలి గణేష్,భీమనాథం లక్ష్మణరావు,గుర్రం రెడ్డి నాయుడు, పి.చిట్టిబాబు,గొల్లపల్లి బాబి,పి సుశీల తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జానకళ్యాణ్ టి ఐ ప్రాజెక్ట్ మేనేజర్ జి శ్రీను మాట్లాడుతూ గత 8నెలలనుండి క్రమం తప్పకుండా వంటెద్దు వెంకయ్య నాయుడు,మరియు వారి మిత్ర బృదాం సహకారంతో హెచ్ ఐ వి,ఎయిడ్స్ బాధిత చిన్నారులకు అందిస్తున్నా రన్నారు. ఒకొక్కరికి రూ700ల విలువ కల్గిన పోషకాహారాన్ని సంవత్సరం పాటు వితరణ చెయ్యటానికి ముందుకు రావటం చాలా అభినందనీయమన్నారు. చిన్నారులందరుఈ సహాయాన్ని ఆసరా చేసుకొని మీరు మీ జీవితంలో స్థిరపడటానికి ఆరోగ్య,మానసికంగా, సామాజికంగా అభివృగ్ధి చెంద టానికి ఎలాంటి సపోర్ట్ అవసరం కావాలో లేదా ఏవిధంగా ప్లాన్ చేసుకోవాలో అన్నది మీకు అవసరం జానకళ్యాణ్ క్షేత్ర స్థాయి సిబ్బంది సూచనలు సలహాలు అందించడానికి ఎప్పుడు అందుబాటులో ఉంటారన్నారు. కావున దాతలు మరియు జానకళ్యాణ్ చేస్తున్న సేవలను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఎదగాలని ఆదేవిధంగా సమాజంలో ఉన్న పెద్దలు దాతలు ముందుకువచ్చి బాధిత చిన్నారుల అభ్యున్నతికి చేయుత అదించాలని కోరారు.

## కవయిత్రి మొల్లమాంబ 583వ జయంతి వేడుకలు..

**అంబాజీపేట, మార్చి 13, ప్రభాతవార్త :** తెలుగు తొలి కవయిత్రి మొల్లమాంబ 583వ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. మండలంలో మాచవరం పంచాయతీ పరిధిలోని కుమ్మరిపాలెంలో శ్రీ సీతారామ శాలివాహన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కవయిత్రి ఆతకూరి మొల్లమాంబ చిత్రపటం నకు ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, సొసైటీ త్రి సభ్య కమిటీ చైర్పర్సన్ కొర్లపాటి కోటబాబులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ మొల్లమాంబ తండ్రి శివ భక్తుడు కావడంతో చిన్నతనం నుండే ఆమె ఆధ్యాత్మికపై మక్కువ చూపార న్నారు. సంస్కృతంలో రచించిన రామాయణాన్ని సామాన్య లకు అర్థమయ్యే రీతిలో మొల్లమాంబ తెలుగులో అనువదిం చారన్నారు. కాలక్రమే నా 'మొల్ల రామాయణం' గా పేరుగాంచిందని తెలిపారు. తన రచనలతో అన్నమాచార్య భార్య తిమ్మక్క తర్వాత రెండవ మహిళా రచయిత్రిగా వెలుగొందారన్నారు.తొలుత మొల్ల చిత్రపటం వద్ద పలువురు. పూలమాలలు వేసి ఘన నివాళ్లర్పించి కేకును కట్ చేశారు. మానేపల్లి వీరబ్రహ్మం, ఆదుర్తి నారాయణమూర్తి, ఉందుర్తి నాగబాబు, చిరతపూడి హేమలత, ర్యాలి శ్రీనివాస్ వడయార్, ర్యాలి భద్రకిరన్, ఆదుర్తి సూర్య కుమారి, ర్యాలి మణి, ఆదుర్తి రామాంజనేయులు, మానేపెల్లి నాగరాజు, ర్యాలి శేఖర్ పాల్గొన్నారు.

### తాగునీటి సమస్యపై పరిపాలన అధికారి మునిస్వామిని

## కలిసిన జాయింట్ యాక్షన్ కమిటీ

**యానం మార్చి13, ప్రభాతవార్త:** యానం నియోజకవర్గం యానంలో నీటి ఎద్దడి తలెత్తకుండా అన్ని గ్రామాలకు తాగునీటిని అందించాలని జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు సోమవారం ప్రాంతీయ పరిపాలన అధికారి మునిస్వామిని కలిసి వినతి పత్రాన్ని అందించారు.యానాం జాయింట్ యాక్షన్ కమిటీ ప్రెసిడెంట్ రామ్మోహన్ రావు మాట్లాడుతూ తాగునీటి చెరువులు ముందస్తుగానే నింపాల్సి ఉండగా అవి నింపకపోగా, ధవలేశ్వరం పైపులైన్ నుండి మూడు క్యూసెక్కులు నీరు రావాలని అది కూడా ఈ పాటికే విడుదల చేయాలని అధికారుల నిర్లక్ష్యంతో చెరువులు పూర్తిగా ఎండిపోయే స్థితికి వచ్చాయన్నారు. చెరువుల్లో పూడిక అధికమవడంతో దానిని తొలగించిన అనంతరం చెరువులు నింపుతామని పరిపాలనాధికారి మునిస్వామి కమిటీ సభ్యులకు తెలుపగా ప్రస్తుతం పూడికతీత పనులు ప్రారంభించవద్దని ఒకవేళ పనులు ప్రారంభిస్తే ఖచ్చితంగా నీటి ఎద్దడి వచ్చి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని తెలియజేశామన్నారు. దరియాలతిప్ప ఆయకట్టుకు త్వరితముగా నీరు అందించాలని కోరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఎంటి మూర్తి, కొండమూరి భాస్కరరావు, చింతలపూడి సత్యనారాయణ, పులవర్తి శ్రీను, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

**Print and Published by** Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
**Editor :** *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# సరిపడినన్ని నీళ్లు తాగుతున్నారా ?



నీరు.. జీవక్రియలకు ఎంతో అవసరం. సరిపడినన్ని నీళ్లు తాగితే మనకెదురయ్యే సగం ఆరోగ్య సమస్యలను ఇట్టే తగ్గించవచ్చుట! ఇది తెలిసినా సరే.. నీళ్లు తాగడానికి ఇష్టపడని వారు చాలామందే ఉంటారు. అందుకే నీళ్లు తాగడానికి కాస్త భిన్నమైన మార్గాలను వెతుక్కోవడం ద్వారా ప్రత్యేకించి వేసవిలో శరీరంలో నీటి మోతాదు తగ్గకుండా జాగ్రత్తపడచ్చు. తద్వారా ఎన్నో సమస్యల నుంచి దూరంగా ఉండే వీలుంటుంది.

ఈ క్రమంలో రోజూ కొన్ని వేళల్లో నీళ్లు తాగడం తప్పనిసరి అని నిపుణులు సూచిస్తున్నారు.

- ఉదయం లేవగానే తప్పనిసరిగా రెండు గ్లాసుల నీళ్లు తాగాలన్నది నిపుణుల సలహా. దీనివల్ల అన్ని అవయవాలు సక్రమంగా పని చేస్తాయి.
- టిఫిన్ లేదా భోజనం ఇలా ఏ ఆహారానికైనా అరగంట ముందు గ్లాసు నీళ్లు తాగాలి. దీనివల్ల జీర్ణవ్యవస్థ బాగా పనిచేస్తుంది.
- స్నానం చేసే ముందు ఒక గ్లాసు నీళ్లు తాగాలి. దీనివల్ల రక్తపోటు రాకుండా కాపాడుకోవచ్చు.
- రాత్రి పడుకోవడానికి అరగంట ముందు ఒక గ్లాసు నీళ్లు తాగడం వల్ల గుండెపోటు వచ్చే అవకాశాలు తక్కువట.

**అందంగా తయారుచేస్తే...** ఏదైనా అందంగా, కంటికి ఇంపుగా ఉంటే ఆ పని ఇట్టే చేయాలనిపిస్తుంది. సాధారణంగా జిమ్‌కి వెళ్లడం ఇష్టం లేని వారికి కూడా అందమైన ట్రాక్‌సూట్ కొనుక్కుంటే దాన్ని వేసుకోవాలన్న ఆత్రుత జిమ్‌కి పరిగెత్తిస్తుంది. అలాగే అందంగా సర్దుకున్న డెస్క్ పనిలో ఉత్సాహాన్ని పెంచుతుంది. ఇదే సూత్రం నీటికి కూడా వర్తిస్తుంది. అందుకే ఒక అందమైన రంగురంగుల లేదా మీకు నచ్చిన ఆకారంలో ఉన్న బాటిల్‌ని కొనుక్కోండి. దాని నిండా నీటిని నింపి మీకు ఎదురుగా పెట్టుకోండి. దీనివల్ల నీరు తాగే అవకాశాలు మెరుగవుతాయి. దాన్ని చూసినప్పుడల్లా నీళ్లు తాగాలన్న విషయం గుర్తొస్తుంది.

**ఫ్లేవర్ కలపండి...** నీటికి ఎలాంటి రుచి ఉండదు కాబట్టి తాగాలనిపించదు' అని చాలా మంది అనుకోవడం సహజం. ఇలాంటప్పుడు నీటికి కొన్ని రకాల ఫ్లేవర్లను జోడించడం ద్వారా దాన్ని రుచిగా మార్చి సులభంగా తాగేందుకు ప్రయత్నించవచ్చు. అయితే దీనికోసం మార్కెట్లో దొరికే ఆర్టిఫిషియల్ ఫ్లేవర్లను కలపాల్సిన అవసరమేమీ లేదు. ఇంట్లోనే అందుబాటులో ఉన్న పండ్లతో నీటికి నోరూరించే రుచి తీసుకురావచ్చు. నీటిలో పండ్లు లేదా పుదీనా వంటి ఆకులు కలిపి కూడా వాటికి రుచిని తీసుకురావచ్చు. దీనికోసం పుదీనా, పుచ్చకాయ ముక్కలు, స్ట్రాబెర్రీలు, కీరా వంటి వాటిలో ఏదైనా ఎంచుకొని దాని ముక్కలను నీటిలో వేసి ఫ్రిజ్‌లో పెడితే సరి. పండ్లలో ఉన్న పోషకాలతో పాటు వాటి రుచి కూడా నీళ్లలోకి చేరిపోతుంది.

**ఆకలి వేసినప్పుడు......** మన శరీరం కొన్నిసార్లు దాహాన్ని సైతం ఆకలిగా భావిస్తుందట. అందుకే మనకు దాహం వేసినప్పుడల్లా ఆకలేసినట్లుగా అనిపించి ఎక్కువగా తినేస్తుంటాం. దీనివల్ల అనవసరమైన క్యాలరీలు శరీరంలోకి చేరి, మరింత లావవుతాం. అందుకే ఆకలిగా



అనిపించినప్పుడు కొన్ని నీళ్లు తాగి చూడండి. ఆపై పది నిమిషాలు ఆగండి. ఒకవేళ ఆకలి తగ్గిపోతే ఫర్వాలేదు. లేదంటే మాత్రం ఏదైనా ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి. ఇలా చేయడం వల్ల బరువు పెరగకుండా జాగ్రత్తపడచ్చు.

**నీటితో ఆట...** నీళ్లు తాగడాన్ని ఒక పనిలా భావిస్తే అది కొన్నాళ్లకే బోర్ కొట్టే అవకాశం ఉంటుంది. అందుకే రోజు సరిపడినన్ని నీళ్లు తాగేందుకు ఓ చక్కటి పద్ధతిని పాటించవచ్చు. ఒక చిన్న పని పూర్తయితే చాలు. కొన్ని నీళ్లు తాగేయండి. ఇదేవిధంగా నీళ్లు తాగాలని గుర్తు చేయడానికి వివిధ రకాల యాప్స్‌ని కూడా ఉపయోగించుకోవచ్చు. ❑

# నీటి కాలుష్యంపై అధ్యయనం..



చుట్టూ ఏం జరిగినా 'మనకెందుకులే'! అనుకునే వారే ఎక్కువ. అందులోనూ కాలుష్యాన్ని తగ్గించడమంటే అది మన పని కాదన్నట్లుగా వ్యవహరిస్తుంటారు చాలామంది. కానీ చేయీ చేయీ కలిపితేనే ఈ పెను విపత్తును సమూలంగా అంతమొందించగలమంటోంది యువ పర్యావరణవేత్త సాహితీ పింగళి. ఓ చేదు అనుభవంతో చిన్న వయసు లోనే నీటి కాలుష్యానికి సంబంధించిన పూర్వాపరాల్ని అర్థం చేసుకున్న ఆమె. నదులు, సరస్సుల పరిరక్షణకు నడింపించింది. దీనికి సాంకేతికతను జత చేసి.. నీటి నాణ్యతా ప్రమాణాల్ని పరిశీలించడానికి ఓ యాప్‌ను కూడా రూపొందించింది. ఇలా పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఆమె చేస్తోన్న కృషికి గుర్తింపుగా మన పాలపుంతలోని ఓ చిన్న గ్రహానికి 'పింగళి సాహితి'గా నామకరణం కూడా చేశారు. డిజిటల్ పరిజ్ఞానంతో నీటి కాలుష్యానికి అడ్డుకట్ట వేస్తోన్న ఈ యువ ఇంజినీర్ గురించి తెలుసుకుందాం...

సాహితి తనకు ఎనిమిదేళ్ల వయసొచ్చే దాకా ఆంధ్రప్రదేశ్‌లోనే చదువుకుంది. ఆపై తన కుటుంబంతో కలిసి బెంగళూరులో స్థిరపడిన ఆమె.. అక్కడి 'ఇన్వెంచర్ అకాడమీ'లో స్కూలింగ్ పూర్తిచేసింది. చిన్న వయసు నుంచే పర్యావరణంపై మక్కువ పెంచుకున్న సాహితి. స్కూలింగ్ దశ నుంచే డిజిటల్ పరిజ్ఞానంపై దృష్టి సారించింది.

**ఆ అనుభవం కదిలించింది....** మన జీవితంలో ఎదురయ్యే కొన్ని అనుభవాలు మనలో సరికొత్త ఆలోచనల్ని రేకెత్తిస్తాయి. కొత్త మార్గాన్ని ఎంచుకునేందుకు ఊతమిస్తాయి. సాహితి విషయంలోనూ ఇదే జరిగింది. బెంగళూరులో తాను నివసించే ఇంటికి సమీపంలో ఒక ఎరువు ఉండేది. అందులోకి వ్యర్థాలు రసాయనాల పెద్ద ఎత్తున చేరడంతో అది దాదాపు కలుషితమైపోయింది. అయితే ఓ రోజు ఆ చెరువు ఉపరితలపై అనుకోకుండా మంటలు చెలరేగాయి. దాంతో ఆ చుట్టు పక్కల ఉన్న ఇళ్ల సముదాయాలు ఇబ్బంది పడడం గమనించిన ఆమె. నీటి కాలుష్యానికి అడ్డుకట్ట వేయాలని ఆ క్షణమే నిర్ణయించుకుంది. ఈ క్రమంలోనే కలుషితమవుతోన్న చెరువులు, సరస్సులు, నదులు గురించి తెలుసుకోవడానికి ఓ చిన్నపాటి అధ్యయనమే చేసింది సాహితి. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా ఉన్న 80 శాతం మంచి నీటి వనరులు ఇప్పటికే కలుషితమైనట్లు గుర్తించింది. ఇక ఈ నీటి కాలుష్యానికి అడ్డుకట్ట వేసేక్రమంలో తొలి అడుగుగా.. బెంగళూరులోని అత్యంత కలుషితమైన నది సరస్సులపై అధ్యయనం చేపట్టేందుకు నిధులు సమీకరించింది. మరోవైపు ఈ అధ్యయనంలో భాగంగా.. అక్కడి 'ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ 'ప్రొఫెసర్స్‌ని కలిసి అందులోని ప్రయోగశాలల్లో ప్రయోగాలు చేసేందుకు అనుమతి కోరింది. ఈ క్రమంలో కొంతమంది 'ఇంత చిన్న వయసులో ఎందుకింత శ్రమపడుతున్నావు. అయినా నీ వయసు, అనుభవం ఈ అధ్యయనానికి సరిపోవు. కాబట్టి ప్రయోగాలు మానుకో' అంటూ నిరుత్సాహపరిచినా వెనకడుగు వేయలేదు సాహితి.

**'యాప్'తో పరిష్కారం ...** తన అధ్యయనంతో పాటు నీటి కాలుష్యం పై మరింత లోతుగా పరిశోధనలు చేసేందుకు దేశవిదేశాల్లో పలు ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థల్లో ఇంటర్న్‌షిప్ కూడా చేసింది సాహితి. ఇలా ఈ గ్లోబల్ సమస్య పూర్వాపరాలు తెలుసుకున్న ఆమె. నీటి కాలుష్యానికి అడ్డుకట్ట వేసే క్రమంలో 'వాటర్ ఇన్‌సైట్స్' అనే యాప్‌ను అభివృద్ధి చేసింది. దీంతో పాటు సెన్సార్ ఆధారిత కిట్‌ను కూడా రూపొందించింది. ఈ కిట్‌తో నీటి నాణ్యతా ప్రమాణాల్ని కొలిచి, దానికి సంబంధించిన సమాచారాన్ని యాప్ ద్వారా అందిస్తోంది. ఈ యాప్‌ను, కిట్‌ను.. ఇంట్లో.. .స్కూల్లో, ఇతర ప్రదేశాల్లో.. ఇలా ఎక్కడైనా ఉపయోగిస్తూ నీటి కాలుష్యాన్ని గుర్తించి.. ప్రతి ఒక్కరూ దాన్ని తగ్గించేందుకు కృషి చేయడమే తన లక్ష్యమంటోంది సాహితి.

ఇలా పర్యావరణ పరిరక్షణ గురించి అందరిలో అవగాహన కల్పిస్తూ... సమాజంలో మార్పు దిశగా ప్రయత్నిస్తోన్న సాహితి స్ఫూర్తి గాథను 'ఇన్వెంటింగ్ టూమారో' అనే డాక్యుమెంటరీలో భాగంగా చిత్రీకరించారు. ఇప్పటికే ఇది ప్రపంచవ్యాప్తంగా కొన్ని ప్రతిష్ఠాత్మక చిత్రోత్సవాల్లో ప్రదర్శితమై.. పలు అవార్డులూ అందుకుంది. అంతేకాదు.. 'టీన్ వోగ్ 21 అండర్ 21' జాబితాలోనూ చోటు దక్కించుకుంది సాహితి. దీంతో పాటు పలు ప్రతిష్ఠాత్మక అవార్డులూ అందుకుంది. ఈ క్రమంలో పాలపుంతలోని ఓ చిన్న గ్రహానికి 'పింగళి సాహితి'గా నామకరణం చేయడం విశేషం.



**డ్యాన్సర్ కూడా !.....** క్యాలిఫోర్నియాలోని స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో డిగ్రీ, మాస్టర్స్ పూర్తిచేసిన సాహితి. ప్రస్తుతం 'సస్టైనబిలిటీ-కన్సల్టెంట్ ఇంజినీర్'గా కొనసాగుతోంది. ఇలా అమెరికాలో చదువుకునే క్రమంలోనూ అక్కడి నీటి కాలుష్యం పైనా అధ్యయనం చేసిందామె. ప్రస్తుతం తన యాప్‌తో భారత్, అమెరికా దేశాల్లో నీటి కాలుష్యాన్ని తగ్గించేందుకు కృషి చేస్తోన్న సాహితి మంచి డ్యాన్సర్ కూడా! 'నాకు భరతనాట్యంలో ప్రవేశం ఉంది. వీణ కూడా బాగా వాయించగలను. పుస్తకాలు చదవడమన్నా, కథలు రాయడమన్నా నాకు మక్కువే ఎప్పుడూ కొత్త విషయాలు నేర్చుకోవడానికి, కొత్త వ్యాపకాలు అలవాటు చేసుకోవడానికి ఆసక్తి ఊపుతా. అయితే నిరంతరం రీసెర్ అంటూ బిజీగ గడిపే మీకు వీటన్నింటికీ సమయమెలా దొరుకుతుందని అడుగుతుంటారు చాలామంది. కానీ నచ్చిన పనులు చేయడానికి సమయం వెచ్చించడం పెద్ద కష్టం కాదేమోనన్నది నా భావన' అంటూ తన బహుముఖ ప్రజ్ఞ గురించి బయటపెట్టిందీ బెంగళూరు టీన్. ❑

## చెలి చిట్కా



బ్రెడ్‌మీద ఒకటి లేదా రెండు చుక్కల పాలు రాసి.. వాటిని తక్కువ ఉష్ణోగ్రతలో అవెన్‌లో కొద్దిసేపు ఉంచితే ఎప్పటిలా ఎప్పటిలా మృదువుగా మారతాయి. ❑

# పదోన్నతి రావడం లేదా?

కొంతమంది ఉద్యోగులకు పదేళ్ల అనుభవం ఉంటుంది. అయినా తన తర్వాత వచ్చినవారందరికీ పదోన్నతి దొరుకుతున్నా. వారికి మాత్రం దూరమవుతూనే ఉంటుంది. విధుల్లో చేసే పొరపాట్లు దీనికి కారణవుతాయంటున్నారు కెరియర్ నిపుణులు.

కొందరు ఉద్యోగినులు తమ పని పూర్తిచేయడంపై మాత్రమే ఏకాగ్రత ఉంచుతారు. బృందసభ్యురాలిగా ఎంత కృషి చేసినా, అవసరమైనప్పుడు చొరవ తీసుకొని మిగతావారి పనుల్లో చేయూతనందించడానికి ఆసక్తి చూపించరు. కొన్ని అత్యవసర సందర్భాల్లో ముఖ్యమైనదేదైనా పని పూర్తకాకపోవచ్చు. చుట్టుపక్కల ఏం జరుగుతోంది. ఏదైనా పూర్తిచేయాల్సిన పని ఉందేమో అని దృష్టి పెట్టాలి. వాటిలో సహకారం అందించడానికి ప్రయత్నించాలి. ఇది బృందంతో కలిసి పనిచేసిన అనుభవంతోపాటు పై అధికారులకు మీ నైపుణ్యాలపై అవగాహన వచ్చేలా చేస్తుంది. ఎటువంటి బాధ్యతనప్పగించినా పూర్తిచేయగల సమర్థత మీలో ఉందని, అవసరమైనప్పుడు చొరవ తీసుకుంటుందని తెలుసుకుంటారు. దాంతో పదోన్నతికి మీ పేరు జాబితాలో చేరుతుంది.

**ధైర్యంగా..** కెరియర్‌లో అవకాశం అదే వస్తుందని ఎదురు చూడకుండా ధైర్యంగా ముందడుగు వేయగలగాలి. అవకాశమిస్తే ఏ పనైనా విజయవంతంగా చేసిచూపిస్తా అని కూర్చోవద్దు. ఎవరో వచ్చి అడుగుతారనీ ఎదురుచూడొద్దు. ఫలానా పని నేను చేయగలనని చెప్పి మరీ



ముందుకెళ్లాలి. కేటాయించిన సమయంలోపే. పూర్తిచేసి అందించాలి. అప్పుడే మీ నైపుణ్యాలు పై అధికారులకు తెలిసే అవకాశం ఉంటుంది. అలాకాకుండా ఎవరూ ముందుకెళ్లడం లేదని, నలుగురతోపాటు మీరూ మౌనంగా ఉండిపోతే అందరిలో మీరూ ఒకరిగా మిలిగిపోతారు. మీకంఊట ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకోలేరు. ధైర్యంతో ముందడుగు వేస్తే విజయంతోపాటు పదోన్నతికీ మీ పేరు నమోదవుతుంది.

**నైపుణ్యాలు..** ఉద్యోగ బాధ్యతల్లో సమయపాలన అత్యంత ముఖ్యం. సమయంలోపు పూర్తిచేయాల్సిన పనుల ప్రాముఖ్యతపై అవగాహన లేకపోతే కెరియర్‌లో నష్టపోవాల్సి ఉంటుంది. మిమ్మల్ని మీరు ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకుంటే కొత్త సవాళ్లను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండొచ్చు. బృందంతో కలిసి పనిచేయడం, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకోవడం వంటివన్నీ కెరియర్‌లో విజయాలను అందిస్తాయి. ❑

# లక్ష్యం లేకుండా ఉంటే..

కొంత మంది పిల్లలకు లక్ష్యమటూ ఉండదు. చదువుసహా సమయపాలన, అభిరుచి వంటి ఏ విషతయల్నోఊ తనకంటూ అభిప్రాయం ఏర్పరుచుకోదు. ఎలాంటి కెరియర్‌నెంచుకోవాలనేదానిపై చిన్నప్పటి నుంచి అవగాహన ఉండాలంటున్నారు నిపుణులు. వారి దిశా మార్గాన్ని వారే నిర్ణయించుకొనేలా పెద్దవాళ్లు ప్రోత్సమించాలని సూచిస్తున్నారు.



పిల్లల్లో లక్ష్యం ఏర్పడాలంటే ఆయా రంగాలపై ముందుగా పూర్తి అవగాహనను తల్లిదండ్రులే కల్పించాలి. లక్ష్య నిర్దేశం వల్ల కలిగే లాభాలను చెప్పాలి. పోటీల్లో పాల్గొనాలన్నా కూడా.. లక్ష్యం తప్పనిసరి అని చెప్పాలి. ఇవే వారిలో భవిష్యత్తు లక్ష్యానికి పునాది అవుతాయి. నైపుణ్యాలను పెంచుతాయి. తమను తాము మెరుగుపరుచుకుంటూ.. ఏ రంగంలో అడుగుపెడితే అనుకున్నది సాధిస్తారో నిర్దేశించుకునే స్థాయికెదుగుతారు.

**చిన్నగా...** కొందరు పిల్లలు పాఠశాల నుంచి వచ్చిన వెంటనే హోంవర్క్ పూర్తిచేయడం లక్ష్యమని చెబుతుంటారు. రెండుమూడు రోజులకే దాన్ని మర్చిపోయి దాటవేయడం మొదలుపెడతారు. మరికొందరు పిల్లలకు లక్ష్యమే ఉండదు. సమయం బట్టి పని పూర్తిచేస్తారు లేదా వాయిదా వేస్తారు. ఈ రెండు విధానాలూ సరైనవి కాదు. లక్ష్యమంటే భయపడేంత విషయం కాదని వాళ్లకు చెప్పగలగాలి. చిన్న చిన్న అంశాల్లో వారిని ముందుకు అడుగు వేయించాలి. హోం వర్క్ అంతా ఒకేసారి పూర్తిచేయలేకపోతే రెండు భాగాలుగా చేసి నిర్ణీత సమయంలోపు రాయాలన్నట్టు నేర్పించాలి. అలా చేయడంతో కలిగే ప్రయోజనాలను క్రమేపీ వారే తెలుసుకుందాం.

**ఒక్కొక్కటిగా...** ఇంట్లో అందరికీ అవసరమయ్యే నీళ్లను మంచినీళ్ల సీసాల్లో నింపే పనిని పిల్లలకు అప్పజెప్పాలి. తోటలోని మొక్కలకు నీళ్లు పోయడం, అక్వేరియంలో చేపలకు ఆహారం వేయడం వంటి చిన్నచిన్నవాటిని బాధ్యతలుగా అందించాలి. రోజూ ఆ పనులను వారే పూర్తిచేయాలనే నియమం పెట్టాలి. క్రమేపీ ఇవన్నీ వారికి క్రమశిక్షణ నేర్పుతాయి. ఆయా సమయాలకు వాటిని చేయడం అలవడి, సమయపాలన నేర్చుకుంటారు. క్రమేపీ ఇవన్నీ పిల్లల్లో ఆభిరుచులను ఏర్పడేలా చేస్తాయి. వాటి నుంచి లక్ష్యాలంటే ఏంటో తెలుసుకుంటారు. మనసుకు నచ్చిన మార్గాన్నెంచుకోవడం మొదలుపెడతారు. అందులో కావాల్సిన ప్రోత్సాహన్ని పెద్దవాళ్లు అందించి చేయూతనిస్తే చాలు. ❑

# నిష్పక్షపాత అధ్యయనం


**రామాయణ, భారత**, ఆగవతాది గ్రంథాలు కొందరికి కల్ప వృక్షాలుగా, అమూల్య జ్ఞాన రత్నాల నిధిలా, అన్ని రోగాల నివారణకు పయోగపడే ఔషధాల నిలయంగా గోచరిస్తాయి. మరి కొందరికేమో అవి విష వృక్షాలుగా, మూడ విశ్వాసాల పుట్టలుగా, పిచ్చి పట్టించే అభూత కల్పనల గుట్టల్లా కనిపిస్తాయి. మనపై వారి ప్రభావం ఉండరాదు. వీరి ప్రభావము ఉండరాదు. మన తలలను వాళ్లకు తాకట్టుపెట్టరాదు. వీరికీ తాకట్టు పెట్టరాదు. ఏది నిజమో, ఏది అబద్ధమో, ఏది మూఢ విశ్వాసమో, ఏది స్వచ్ఛమైన జ్ఞాన రత్నమో, ఏది విషమో, ఏది అమృతమో, ఏది ఉపయోగకరమో ఏది కాదో మనమే తెలుసుకోవాలి, తేల్చుకోవాలి. అంటే మనమే శ్రద్ధగా, నిష్పక్ష పాతంగా ఆగ్రంథాలను అధ్యయనం చేయాలి. కల్పవృక్షము అనువారు ఆ గ్రంథాలను ఒకవైపు నుంచే అధ్యయనం చేసి ఉంటారు. విషవృక్షము అనువారూ మరొక్క వైపు నుంచే అధ్యయనం చేసి ఉంటారు, విషవృక్షము అనువారూ మరొక్కవైపు నుంచే చూసి ఉంటారు. నాణాన్ని రెండు వైపుల నుంచి చూస్తేనే దాని విలువ తెలిసేది. ఒంటి కన్ను చూపు యదార్థాన్ని చూపలేదు, ఒంటి కాలి నడక సజావుగా లక్ష్యాన్ని చేర్చలేదు. ఆ గ్రంథాల్లో వున్నదంతా పవిత్రమైనదే, సత్యమైనదే అనేవారు మూఢులు కావచ్చు. అట్లే ఆ గ్రంథాల్లో వున్నదంతా పరమచెత్తే అనేవారు మూర్ఖులు కావచ్చు. మనము వారెవర్ని నమ్మి వారి వెంట గుడ్డిగా నడువరాదు. మన వివేకాన్ని వినియోగించిలోతైన అధ్యయనం అత్యంత శ్రద్ధగా చేసి వాటిలో ఉండే విలువైన విషయాలను వేరు చేసి, ఇతరులకూ చూపి, ఆచారణలోకి తీసుకెళ్ళాలి. అట్లే సత్యాలను, మూఢ విశ్వాసాలను, మూర్ఖ ఆచారాలను, కాలం చెల్లిన విషయాలను బయటికి తీసి, వాటిని రూపు మాపేదానికి కృషి చేయాలి. అప్పుడే మన బాధ్యతను నిర్వర్తించిన వారమవుతాం. ఊరకే వాటిన్నన్నిటినీ పవిత్రగ్రంథాలని నెత్తిన పెట్టుకొన్నా, పనికిమాలిన గ్రంథాలని పారేసినా మూర్ఖులమే అవుతాం. మన ధర్మాన్ని విస్మరించిన వారమవుతాం. సంఘద్రోహులమవుతాము.

**- రాచమడుగు శ్రీనివాసులు.**

ఆధ్యాత్మికం


# నిమిషాల్లో ఐస్‌క్రీమ్

ఐస్‌క్రీమ్ **అనగానే** మన బుడతలు పరుగులు పెడుతుంటారు. చిన్న నుంచి పెద్ద వరకు దీన్ని మెచ్చని వారుండరు. అసలే ఎండా కాలం. దీనికి ఉండే డిమాండ్ అంతా ఇంతా కాదు. పాలు, పంచదార, క్రీమ్, కస్టర్డ్ పౌడర్ కలిపి నచ్చిన పండ్లను వేసి తయారు చేసే ఐస్ క్రీమ్‌ను.. చెబుతుంటేనే నోరూరుతోంది కదూ.. ఆరోగ్యానికి ఎలాంటి ఢోకా లేకుండా ఇంట్లోనే ఐస్‌క్రీమ్‌ను తయారు చేసుకునే డిజిటల్ మేకింగ్ మెషిన్ ఇది. ఫ్రీజర్‌లో పెట్టాల్సిన పని ఏలకుండా గ్రైండ్ అవుతున్నప్పుడే ఉష్ణోగ్రతలను సమతుల్యం చేస్తూ నిమిషాల్లో నోరూరించే ఐస్‌క్రీమ్ మనకి అందించేస్తోంది.



**ఎలా వాడాలంటే..** ముందుగా ఐస్‌క్రీమ్ తయారీకి కావాల్సిన పదార్థాలన్నింటిని రెడీ ఉంచుకోవాలి. నచ్చిన పండ్ల జ్యూస్‌ను తీసి పెట్టుకోవాలి. ఐస్‌క్రీమ్ మిక్స్ గిన్నెను మెషిన్‌లో పెట్టి, గ్రైండ్ చేసే పెడల్‌ను బిగించాలి. టైమర్‌ను సెట్ చేసి స్విచ్ ఆన్ చేస్తే సాఫ్టగా, క్రీమీగా ఉండే ఐస్‌క్రీమ్ నిమిషాల్లో మన ముందుంటుంది. స్కూబ్స్ కావాలనుకుంటే బౌల్‌మార్చ ఫ్రీజర్‌లో పెట్టేస్తే సరి. రుచికి, రుచి.. ఆరోగ్యానికి, ఆరోగ్యం అందించే డిజిటల్ ఐస్‌క్రీమ్ మేకింగ్ మెషిన్ భలే ఉంది కదూ.. మీకూ కావాలనిపిస్తుందా.. లేట్ ఎందుకు? ఆన్‌లైన్ వేదికల్లో వేతికేయండి మరి. ❑

# సీజన్‌కు తగ్గట్టుగా మార్పులు ..



సీజన్‌తోపాటు చర్మసంరక్షణలో మార్పులు చేసుకోవడం చాలా అవసరం. వాతావరణంలో మార్పులు చర్మం మీద ప్రభావం చూపుతాయి. ఈ సీజన్‌లో అందాన్ని కాపాడుకునేందుకు ఏం చేయాలంటే.. ఒక టీస్పూన్ చొప్పున కాఫీ పొడి, కొబ్బరినూనె, సగం టీస్పూన్ బియ్యప్పిండి తీసుకొని ఫేస్‌ప్యాక్ తయారుచేసు కోవాలి. ఈ ప్యాక్‌ను ముఖం, మెడ చుట్టూ వేళ్లతో మర్దనా చేసినట్లు రాసుకోవాలి. పది నిమిషాల తరువాత వేడినీళ్లతో శుభ్రం చేసుకోవాలి. ఈ ఫేస్‌ప్యాక్ మృతకణాలను తొలగించి, చర్మానికి తాజాదనాన్ని, బిగుతుగుణాన్ని ఇస్తుంది. కొబ్బరినూనెలోని ఫ్యాటీ ఆమ్లాలు చర్మానికి తేమను అందిస్తాయి. కాఫీపొడిలోని యాంటీ ఆక్సిడెంట్లు యవ్వనంగా ఉంచుతాయి. బియ్యపిండి చర్మానికి గట్టిదనాన్ని ఇస్తుంది. వారం రోజులు ఇలా చేస్తే చర్మం కాంతిమంతంగా మారుతుంది. ❑

# ‘నాటు నాటు..’కు ఆస్కార్...



ప్రపంచ సినిమా అవార్డుల వేదికపై రాజమౌళి ‘ఆర్ఆర్ఆర్’ రికార్డు

తెలుగు చలన చిత్ర పరిశ్రమచరిత్రలో సోమ వారం అపూర్వ అధ్యాయం ఆవిర్భవించింది.. గగన వీధులను ముద్దాడిన ఘన చరిత్రను తెలుగు ‘తెర’ సొంతం చేసుకుంది.. ప్రపంచ యవనికపై రికార్డు సృష్టించే స్థాయికి చేరింది.. ఇవన్నీ కలిసి ‘ఆర్ఆర్ఆర్’ 10 కోటన లమంది తెలుగు ప్రజల ఆశలను సజీవం చేస్తూ ప్రపంచ అవార్డును దక్కించు కుంది. ప్రతిష్టాత్మకంగా భావించే ఆస్కార్‌ను సొంతం చేసు కుంది. కాగా ఉత్తమ ఒరిజినల్ సాంగ్ విభాగంలో ‘నాటు నాటు .’పాట ఆస్కార్ అవార్డును గెలుచు కుంది..

## ‘ఆస్కార్’తోపాటు పాటందుకున్న కీరవాణి

ఆస్కార్ అందుకునేందుకు వేదికపై వెళ్లిన ఎంఎం కీరవాణి తన స్పీచ్‌తో ఆకట్టుకున్నారు. అవార్డు దక్కిన ఆనందం లో ఆయన మాట్లాడుతూనే పాట రూపంలో తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. తన చిన్నపుడు తాను కార్పెంటర్స్ (అమెరికన్



సింగర్స్) మ్యూజిక్ వినేవాడినని ఇపుడు ఆస్కార్ అవార్డును అందుకుని ఇక్కడ ఉన్నాని చెబుతూ తన బట్టతలను సవరించుకున్నారు.. ఆ తర్వాత ఆయన పాట పాడుతూ, ఆస్కార్ అవార్డు అందుకోవటం చాలా సంతోషంగా ఉందని. నామైండ్‌లో ఒకే ఒక కోరిక ఉండేదని, రాజమౌళి సహా మా కుటుంబం అలాగే ప్రతి భారతీయుడు గర్వించేలా ఆర్ఆర్ఆర్ ఆస్కార్ అవార్డు అందుకోవాలని, ఆర్ఆర్ ఆర్ అలానే అవార్డు అందుకుందన్నారు. నన్ను ప్రపంచంలో అగ్రస్థానంలో ఉంచింది ఇది పాజిబుల్ అవటానికి కృషిచేసిన కార్తికేయకు థాంక్స్ అని పాట పాడి అలరించారు.. ఇక మరోవైపు లిరిసిస్ట్ చంద్రబోసన తన ఆనందాన్ని అదుపు చేసుకోలేక కీరవాణి స్పీచ్ అయ్యాక వెంటనే నమస్తే అంటూ అందరినీ పలకరించారు. తెలుగు వాళ్ల చేసిన ఆర్ఆర్ఆర్ సినిమాలోని నాటు నాటు. సాంగ్‌కు ఆస్కార్ వరించటం పట్ల సినీ సెలబ్రిటీలు దేశంలోని ప్రముఖులు సైతం ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రతి భారతీయుడు గర్వపడే క్షణం ఇది అంటూ సోషల్‌మీడియాలో కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.

## ఆస్కార్ చరిత్రలో అత్యంత ఖరీదైన డ్రెస్

ప్రపంచ ప్రశిద్ధిగాంచిన సినిమా అవార్డుల వేడుక ఆస్కార్ 2023. ఈసారి ఈ వేడుక తెలుగువారికే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భారతీయుల్లో ఆసక్తిని పెంచింది.. రాజమౌళి, ఎన్టీఆర్, రామ్‌చరణ్, కీరవాణి సహా ఆర్ఆర్ఆర్ కు పనిచేసిన పలువురు ఆస్కార్క్ ఈ వేడుకలో పాల్గొన్నారు.. లాస్ ఏంజెల్స్‌లో నైట్ పార్టీల్లో మన స్టార్లంతా హంగామా చేశారు. ఇదిలా ఉంటే ఆస్కార్స్‌లో మొదటిసారి 2.65



లక్షల డాలర్ల ఖరీదైన డ్రెస్ హాట్ టాపిక్‌గా మారింది.. నిజానికి ఇక్కడ ధరించే డ్రెస్ విలువ స్టారడమ్ ఆధారంగా మారుతూ ఉంటుంది. కాబట్టి ఆస్కార్స్ ఒక లుక్ సగటు ధర సుమారు 1.5 మిలియన్ డాలర్లుగా ఉంది. కేట్ బ్లాంచెట్ 2014లో 18.1 మిలియన్ల డాలర్ల ఖరీదైన రూపంతో ఆస్కార్స్‌లో చరిత్ర సృష్టించింది.. ఆమె లక్ష డాలర్ల ఆర్మానీ ప్రైవ్ గౌను ధరించగా, కేవలం నగల కోసం 16 మిలియన్ల డార్లు ఖర్చుచేసిందని అంచనా...

## ఆస్కార్ వేదికగా ఎన్టీఆర్ 30’ అప్‌డేట్



ఆస్కార్ వేడుకకు యంగ్‌టైగర్ ఎన్టీఆర్, రామ్‌చరణ్, ఉపాసన సహా మిగతా యూనిట్ పాల్గొంది.. ఈ అవార్డును అందుకున్న తర్వాత ఎన్టీఆర్ చాలా ఎమోషనల్ అయ్యారు. మా ఆనందాన్ని వ్యక్తపరచటానికి నాకు ప్రస్తుతం అసలు పదాలే దొరకటం లేదని, ఈ ఆర్ఆర్ఆర్ యూనిట్‌కు మాత్రమే కాదు.. భారతదేశానికి కూడ గర్వకారణం అన్నారు. ఇది ప్రారంభం మాత్రమే అని.. నేను నమ్ముతున్నానని అన్నారు. ఇంకా ఇండి యన్ సినిమా ఎంతదూరం వెళుతుందో తాను చెప్పలేనని, కీరవాణి చంద్రబోస్‌కు అభినందనలు అన్నారు. అలాగే దర్శకుడు రాజమౌళి అనే మాస్టర్ స్టోరీ టైలర్ లేకుంటే ఇవి సాధ్యం కాదని, చెబుతూనే ఇవాళ్ల విజయం సాధించిన ఎలిఫెంట్ విస్పరర్స్ టీంకు కూడ అభినందనలు అని పేర్కొన్నారు. ఇంతకు ముందు మీడియా ఛానల్స్‌తో ఆయన మాట్లాడారు. తన తదుపరి ప్రాజెక్టుల గురించి మాట్లాడుతూ, మార్చి 29 నుంచి ఎన్టీఆర్ 30 షూటింగ్‌లో పాల్గొనబోతున్నట్టు తెలిపారు. ఇంకా టైటిల్ ఫిక్స్ చేయని ఈచిత్రానికి కొరటాల శివ దర్శకుడిగా వ్యవహారిస్తున్నారని ఎన్టీఆర్ తెలిపారు.

## ఆకట్టుకున్న జోడీ...



విశ్వవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకట్టుకున్న ఆస్కార్ 2023 వేడుకల్లో రామ్‌చరణ్, ఉపాసన దంపతుల వస్త్రధారణ మెప్పిస్తోంది.. కస్టమ్ మేడ్ ఎటైర్‌లో చూపుల దృష్టిని ఆకర్షించారు. ఈ జంట అత్యంత ప్రతిభావంతులైననిపుణుల పనితనాన్ని ప్రదర్శించేలా వారి దస్తులు కన్పించాయి.. రామ్‌చరణ్ సతీమణి ఉపాసన కాస్ట్యూమ్స్ కూడ స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచాయి.. జయతిరెడ్డి డిజైన్ చేసిన స్ట్రాప్ రిసైలిక్డ్ సిల్క్‌శారీని ఆమె ధరించారు. బీనా గోయెంకా మెరుగులు దిద్దిన లిలియమ్ నెక్‌ఫీస్ అదనపు ఆకర్షణగా నిలిచింది..

## మనసుకు నచ్చిన సినిమాలే చేస్తున్నా: మాళవిక నాయర్

యువ హీరో నాగశౌర్య, దర్శకుడు శ్రీనివాస్ అవసరాల కలయికలో వస్తున్న హ్యాట్రిక్ మూవీ ఫలానా అబ్బాయి, ఫలానా అమ్మాయి.. ఈ ఫీల్‌గుడ్ రొమాంటిక్ ఫిల్మ్‌ను ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, దాసరి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.. టీజీ విశ్వప్రసాద్, పద్మజ దాసరి నిర్మాతలు.. ఈచిత్రానికి వివేక్ కూచిభొట్ల సహనిర్మాత.. ఈనెల 17న ఈచిత్రం విడుదలకానుంది. ఈసందర్భంగా హీరోయిన్ మాళవిక నాయర్ సోమవారం మీడియాతో మాట్లాడారు. ఆమె మాటల్లోనే.. ఈచిత్రం ట్రైలర్‌నుమళ్లీమళ్లీ చూస్తేనే ఉన్నాను. నటిగా నేను ఎవరనేది చూపించే చిత్రమిది.. ఇప్పటిదాకా ఒక నటిగా సినిమాలు చేశాను. నటిగా ఏం చేయాలో అంతవరకే చేశాను.. కానీ ఇది అన్నివిభాగాల పరంగా నాకు దగ్గరైన సినిమా.. ప్రతిభగల దర్శకుడితో పనిచేయటం సంతోషంగా ఉంది.. ఈచిత్రంలో అనుపమ పాత్రలో కన్పిస్తాను. నా నిజ జీవితానికి దగ్గరగా ఏముండదు. నాగశౌర్య పోషించిన సంజయ్ పాత్ర మాత్రం కాస్త దగ్గరగా ఉంటుంది.. అయితే పాత్రలు, సన్నివేశాలు సహజంగా నిజజీవితంలో మనకు ఎదురైనట్టుగా ఉంటాయి.. ఇది ఒకింత ప్రయోగాత్మక సినిమానే.. అలా అని మనకు తెలియని భావోద్వేగాలు కాదు. చూస్తున్నంత సేపు ఓ మంచి అనుభూతి కలుగుతుంది.. ఏం చేసినా ప్రేక్షకులను మెప్పించగలిగేలా తీస్తే చాలు.. ఇందులో సందేశాలు ఇవ్వటం లేదు.. సహజమైన సన్నివేశాలు, సంభాషణలతో స్వచ్ఛమైన వినోదాన్ని పంచుకోబోతున్నాం.. నటిగా చాలా సంతృప్తిగా ఉంది.. ఈ పదేళ్ల ప్రయాణంలో ఎన్నో మార్పులు, మన



ఆలోచనా విధానం మారుతుంది.. మన భావోద్వేగాలు మారుతుంటాయి.. అందుకే నాపాత్రలో నటనకి ఎంతో ఆస్కారం ఉంది. ఈ సినిమాలో ముద్దుసీను నాకు ఇబ్బందిగా అన్పించ లేదు.. ఎందుకంటే అది కావాలని పెట్టిన సన్నివేశం కాదు. కథలోభాగమైన కథకి అవసరమైన సన్నివేశం.. వచ్చిన ప్రతిసినిమానుచేయటం లేదు.. నా మనసుకి నచ్చిన సినిమాల ను మాత్రమే ఎంపిక చేసుకుని నటిస్తున్నాను.. కళ్యాణ్‌మాలిక్‌గారు మంచి సంగీతం అందించారు.. తదుపరి చిత్రాలు అన్నీ మంచి

## భారత్‌కు తొలి ఆస్కార్

తాజాగా 96వ ఆస్కార్ అకాడమీ అవార్డుల ప్రదానోత్సవంలో భారత్ తొలి ఆస్కార్ అవార్డును కైవసం చేసుకుంది.. ప్రపంచ వేదికపై భారత చలనచిత్ర రంగాన్ని సగర్వంగా నిల బెట్టింది.. ఉత్తమ డాక్యుమెంటరీ షార్ట్ ఫిల్మ్ విభాగంలో మనదేశం నుంచి నామినేట్ అయిన ‘ది ఎలిఫెంట్ విస్పరర్స్’చిత్రానికి ఆస్కార్ గౌరవం దక్కింది.. డాక్యుమెంటరీ దర్శకురాలు కార్తికి గోన్సాల్వెస్, నిర్మాత గునీత్ మోగ్న.. అవార్డు



ను అందుకున్నారు. తమ శ్రమను గుర్తించి ప్రతిష్టాత్మక అవార్డును అందించిన అకాడమీ బృందానికి ధన్యవాదాలు తెలిపారు. కాగా ప్రకృతితో మనిషికి ఉన్న సంబంధాన్ని , ప్రకృతికి రక్షించుకోవాలనే ప్రధాన ఇతివృత్తంతో ఈ డాక్యుమెంటరీని నిర్మించారు.. అడవుల పరిరక్షణ మూగజీవాల రక్షణకు ఈ డాక్యుమెంటరీ పెద్దపీట వేసింది. నెట్‌ఫ్లిక్స్ సంస్థ దీనికి నిర్మాతగా వ్యవహారించింది.. 97 శాతం మంది ఇష్ట పడటం విశేషం..



## ‘కబ్జ’ అందరినీ మెప్పిస్తుంది: ఉపేంద్ర

ఇండియన్ రియల్‌స్టార్ ఉపేంద్ర హీరోగా నటిస్తున్న పాన్‌ఇండియా మూవీ కబ్జ... పునీత్ రాజ్‌కుమార్ జయంతి సందర్భంగా మార్చి 17న తెలుగు, కన్నడ, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా రాబోతోంది.. ఆర్‌చంద్రు దర్శక నిర్మాణంలో రూపొందిన ఈచిత్రం తెలుగులో ప్రముఖ నిర్మాత ఎన్.సుధాకర్‌రెడ్డి సమర్పకుడిగా హీరో నితిన్ బ్యానర్స్



రుచిరా ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎన్ సినిమాస్‌పతాకాలపై తెలుగులో రిలీజ్ అవుతుంది.. తాజాగా ఈచిత్రం యూనిట్ మీడియాతో మాట్లాడింది.. ఉపేంద్రమాట్లాడుతూ, ఇవాళ చాలా స్పెషల్ డే అన్నారు. ఆర్ఆర్ఆర్ ఆస్కార్ అందుకోవటం పట్ల యూనిట్‌కు అభినందనలు అని తెలిపారు. కాగా ఈచిత్రం విజువల్ వండర్‌గా ఉంటుందన్నారు. దీని క్రెడిట్‌అంతా ఆర్‌చంద్రుగారికే దక్కుతుదన్నారు. ఈ మూవీ అద్భుతంగా వచ్చిందన్నారు..ఈచిత్రాన్నిప్రేక్షకులు ఆశీర్వదించాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో నిర్మాత లక్ష్మీకాంత్‌రెడ్డి, శ్రీకాంత్, కోప్రొడ్యూర్ ఆర్యా సాయికృష్ణ, శ్రియాశరణ్ ప్రసంగించారు.

## ఉగాదికి వస్తున్నా.. విశ్వక్‌సేన్



విశ్వక్‌సేన్ తొలి పాన్‌ఇండియా మూవీ దాస్ కీ ధమ్కీ... ఈ నెల 22న విడుదల కానుంది.. మేకర్స్ ప్రమోషన్స్ జోరును పెంచారు.. తాజాగా కరీం నగర్‌లో పబ్లిక్ ఈవెంట్‌ను నిర్వహించారు.. ఈచిత్రం ఈచిత్రం ట్రైలర్‌ను మంత్రి గంగుల కమలాకర్ లాంచ్ చేశారు.. ఈసందర్భంగా విశ్వక్‌సేన్ మాట్లాడారు.. ఈచిత్రం అందరినీ ఆకట్టుకునేలా ఉంటుందన్నారు.. ఈనెల 17న జరిగే ప్రీరిలీజ్ ఈవెంట్‌కు ఎన్టీఆర్‌గారు వస్తున్నారని అన్నారు. ఉగాదికి ఈనెల 22న ఈచిత్రం విడుదల అవుతుందన్నారు.. నేను పూర్తిగా నమ్మకంతో చెబుతున్నానని, వస్తున్నా కొడుతున్నా ఇది విశ్వక్‌సేన్ 2.0 అని అన్నారు. కార్యక్రమంలో ప్రసన్నకుమార్ బెజవాడ,నివేదా పేతురాజ్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, కరాటే రాజు, మహేష్, లియోన్ జేమ్స్ మాట్లాడారు.. తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది..

## ప్రఖ్యాత నిర్మాణ సంస్థల ప్రాజెక్టుల్లో...

రోషన్ మేకా తెలుగు చలనచిత్ర పరిశ్రమలో యువ నటుడు.. సీనియర్ నటుడు శ్రీకాంత్, నటి ఊహల కుమారుడు ..ఈ కుర్రాడు మొదట బాలనటుడిగా రుద్రమదేవి



చిత్రంలో తెరపై కన్పించారు. తర్వాత ప్రధాన పాత్రలో తొలిసారిగా నటించారు. నిర్మలా కాన్వెంట్ 2016లో.. మరియు త్తుమ నటుడిగా సైమా అవార్డును అందుకున్నారు.. తర్వాత డాక్టర్ కె.రాఘవేంద్రరావు పర్యవేక్షణలో గౌరి రోణంగి దర్శకత్వం వహించిన రొమాంటిక్ కామెడీ చిత్రం పెళ్లిసంద-డి చిత్రంలో హీరోగా నటించారు. రోషన్ మేకా నటనలో ప్రవేశించే ముందు అధికారికంగా శిక్షణ పొందారు. ముంబైలో బాలీవుడ్‌లో అసిస్టెంట్ డైరెక్టర్‌గాపనిచేశారు. రోషన్ ఇప్పటికీ తన లుక్స్, ఆన్‌స్క్రీన్ ప్రెజెన్స్,డైలాగ్ డెలివరీతో తన విలువైన సినిమాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. పెళ్లిసంద-డి విజయం తర్వాత రోషన్ కొత్త సినిమాపై అంచనాలు పెరిగాయి.. ఈ యువ హీరో ఇపుడు వైజయంతీ మూవీస్ , వేదాంస్ పిక్చర్స్ ప్రొడక్షన్స్ చిత్రాలతో పఖ్యాత నిర్మాణ సంస్థ ల్లో రాబోతున్నాయని రోషన్ చాలా ఉత్సాహంగా వెల్లడించారు.

## గొప్ప సినిమా చేశానని అభినందిస్తున్నారు:

దిల్‌రాజు సారధ్యంలో శిరీష్ సమర్పణలో దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై హర్షిత్, హన్షిత నిర్మించిన చిత్రం బలగం... ప్రియదర్శి, కావ్యా కళ్యాణ్‌రామ్ హీరోహీరోయిన్లుగా నటించారు. ఈ మూవీని వేణు ఎల్దండి తెరకెక్కించారు.. మార్చి3న విడుదలైన ఈ చిత్రం హిట్ అయ్యింది.. ఈసందర్భంగా



ప్రియదర్శి మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.చాలా మంది ఈచిత్రాన్ని చూసి ఓ గొప్ప చిత్రం అని అంటున్నారు. చాలా సంతోషంగా ఉంది.. మనిషిని లోలోతుగా కదిలించిన చిత్రమని అంటున్నారు. ఈచిత్రం స్టార్టింగ్‌లో నేను కూడ ఎంజాయ్ చేశాను. అప్పటికింకా బుడగ జంగం దేవర పాట రాలేదు. పాట యాడ్ చేసిన తర్వాత ఇంకా హార్ట్ టచింగ్‌గా అన్పించింది.. హాట్‌స్టార్‌లో సేవ్ ది టైగర్స్ వెబ్‌సిరీస్ చేశాను. సుయోధన అనే మరో సినిమాలో నటిస్తున్నాను.. ఇదొక క్రైమ్‌డ్రామా.. కొన్ని రోజులు మాత్రమే షూటింగ్ బ్యాలెన్స్ ఉంది..

## కడప ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉద్రిక్తత

### లింగాల పోలింగ్ కేంద్రం వద్ద వైఎస్సార్సీ, టిడిపి వర్గీయుల మధ్య ఘర్షణ

### మాజీ ఎమ్మెల్సీ బి.టెక్. రవి వాహనం అద్దాలు ధ్వంసం

### అన్నమయ్యలో పోలింగ్ ప్రశాంతం

### వైఎస్ఆర్ జిల్లా ఉపాధ్యాయులు 85.24, పట్టభద్రులు 60.888 శాతం

### అన్నమయ్య జిల్లా ఉపాధ్యాయులు 93.36, పట్టభద్రులు 68.31 పోలింగ్ శాతం

**కడప, మార్చి 13 ప్రభాతవార్త బ్యూరో :** పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా వైసిపి, టిడిపి వర్గీయుల మధ్య ఘర్షణ జరిగింది. ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందుల నియోజకవర్గ పరిధిలోని లింగాల పోలింగ్ కేంద్రం వద్ద ఇరువర్గాలు ఘర్షణకు దిగారు. వైసిపి వర్గీయులు బూత్‌లోకి వెళ్ళడంపై టిడిపి నాయకులు అభ్యంతరం చెప్పడంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగి ఘర్షణకు దారితీసింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ బి.టెక్ రవిపై దాడికి ప్రయత్నించి ఆయన వాహనాన్ని వైసిపి నేతలు ధ్వంసం చేశారు. పోలీసుల సహకారంతో అక్కడి నుంచి పులివెందుల వెళ్ళిపోయారు. అదే విధంగా ప్రొద్దుటూరులోని రమణ మహర్షి పోలింగ్ కేంద్రం వద్ద వైసిపి, టిడిపి వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. పోలింగ్ సందర్భంగా టిడిపి కమలాపురం ఇన్‌చార్జి పుత్తా నరసింహారెడ్డి, ప్రొద్దుటూరులోని మహర్షి పోలింగ్ కేంద్రం వద్దకు వెళ్ళిన నరసింహారెడ్డితో మున్సిపల్ వైస్ ఛైర్మన్ బంగారు రెడ్డి అతని అనుచరులు గొడవకు దిగారు. ఈ సంఘటనపై టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు జిల్లా ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడారు. వైసిపి నేతలు డబ్బులు పంచుతున్నా ఎందుకు పట్టించుకోలేదని ఎస్పీ అన్బురాజన్‌ను ఫోన్‌లో నిలదీశినట్లు సమాచారం. దీంతో అక్కడ కొద్ది సేపు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా అధికార పార్టీ నేతలు యధేచ్ఛగా ఓటర్లకు డబ్బులు పంచడం గమనార్హం. ఈ సంఘటనలు మినహా కడప, అన్నమయ్య జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరిగింది. కొన్ని చోట్ల ఓటర్లు ఉదయం నుండే పోలింగ్ కేంద్రాల వద్ద భారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకోన్నారు. మరి కొన్ని కేంద్రాల్లో మందకోడిగా మొదలైన పోలింగ్ పోలింగ్ సమయం ముగిసే లోపు ఓటు హక్కు వినియోగించుకున్నారు. వైఎస్ఆర్ జిల్లాలో ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికల్లో ఉపాధ్యాయులు 85.24 శాతం ఓట్లు నమోదు కాగా, అదే విధంగా పట్టబధ్రులు 60.888 శాతం నమోదు అయింది. అదేవిధంగా అన్నమయ్య జిల్లాలో ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికల్లో ఉపాధ్యాయులు 93.36 శాతం ఓట్లు నమోదు కాగా, అదే విధంగా పట్టబధ్రులు 68.31 పోలింగ్ శాతం నమోదు అయింది. వైఎస్ఆర్ జిల్లా కంటే అన్నమయ్య జిల్లాలో ఎక్కువ శాతం నమోదు అయింది. వైఎస్ఆర్ జిల్లాలో టీచర్స్, పట్టభధ్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం 131 పోలింగ్ కేంద్రాలు ఎంపిక చేశారు. జిల్లా ఎస్పీ కె.కె. అన్బురాజన్ ఆధ్వర్యంలో ముగ్గురు అదనపు ఎస్పీలు, 8 మంది డిఎస్పీలు, 27 మంది సి.ఐ.లు, ఇతర సిబ్బందిని వినియోగించారు. అన్నమయ్య జిల్లాలో 81 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందో బస్తు ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు వైసిపి బలపరచిన అభ్యర్థి యం.వి. రామచంద్రారెడ్డి, పిడిఎఫ్ బలపర్చిన కత్తి నరసింహారెడ్డి, స్వతంత్ర్య అభ్యర్థి ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మధ్య ప్రధాన పోటీ నెలకొంది.

# సాధారణ ఎన్నికలను తలపించేలా ఎమ్మెల్సీ ఎన్నికలు, ఒంగోలులో ఘర్షణ



### - బాలినేని, దామచర్ల సమక్షంలోనే వైఎస్సార్సీ, టిడిపి బాహాబాహి

### - టిడిపి కార్యకర్తలకు గాయాలు - పోలీసుల లాఠీ ఛార్జీ

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు :** శాసనమండలికి జరిగిన ఎన్నికలు సాధారణ ఎన్నికలను తలపించే విధంగా జరిగాయి. పలు చోట్ల టీడీపీ, వైసీపీ కార్యకర్తలు బాహిబాహిగా తలపడ్డారు. ఒంగోలు కేంద్రంలో వైకాపా రీజనల్ కోఆర్డినేటర్ బాలినేని సమక్షంలోనే టీడీపీ, వైకాపా కార్యకర్తలు ఘర్షణ పడ్డారు. ఇరు వర్గాల దాడిలో పలువురు టీడీపీ కార్యకర్తలకు గాయాలు కావడంతో పరిస్థితి ఉద్రిక్తతగా మారిన నేపథ్యంలో పోలీసులు లాఠీ ఛార్జీ చేశారు. పోలీసులు భారీ ఎత్తున మొహరించి టీడీపీ, వైకాపా శ్రేణులను చెదరగొట్టారు. ఘటన సమాచారం తెలుసుకున్న టీడీపీ మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ సంఘటన స్థలానికి చేరుకుని పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఒంగోలు సెయింట్‌థెరిసా పోలింగ్ కేంద్రంలో జరిగిన ఈ ఘటనతో ఇరు వర్గాలు మధ్య ఉద్రిక్తత పరిస్థితులకు దారి తీశాయి. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు లాఠీ ఛార్జీ చేసి పరిస్థితిని చక్కదిద్దారు. సెయింట్‌థెరిసా పోలింగ్ కేంద్రంలో జరిగిన ఘటనలో గాయపడిన కార్యకర్తలను ఫోన్ ద్వారా పరామర్శించిన టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు.. ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని జిల్లా ఎస్పీ మలికాగర్గ్‌ను కోరారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని ఘర్షణకు బాధ్యులైన వారిపై సత్వరమే చర్యలు తీసుకోవాలని ఎస్పీని కోరారు. అయితే ఘర్షణకు బాధ్యులైన ఇరువురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారణ అనంతరం వదిలేయడంతో టీడీపీ నాయకులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఉద్రిక్తత పరిస్థితులు దారితీయడమే కాకుండా ఘర్షణకు బాధ్యులైన వ్యక్తులపై చర్యలు తీసుకోకపోతే ఆందోళనకు దిగుతామని టీడీపీ మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ పోలీసులకు స్పష్టం చేశారు. దర్శి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, పొదిలి పోలింగ్ కేంద్రంలో వైసీపీ, టీడీపీ కార్యకర్తల మధ్య ఉద్రిక్తత పరిస్థితులు చోటు చేసుకున్నాయి. దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ సోదరుడు మద్దిశెట్టి శ్రీధర్ అనుచరులతో పోలింగ్ కేంద్రంలోకి రావడంతో టీడీపీ నాయకులు అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరగడంతో ఉద్రిక్తత పరిస్థితులకు దారి తీసింది. పొదిలి పోలింగ్ కేంద్రంలోకి మార్కాపురం ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి అనుచరులతో రావడంతో అక్కడున్న టీడీపీ నాయకులు ఒక్కసారిగా అడ్డుకోవడంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. చీరాల పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లు ఆందోళనకు దిగారు. పోలింగ్ ప్రక్రియను మందకొడిగా సాగుతుండటంతో ఓటర్లు ఒక్కసారిగా ఆందోళనకు దిగడంతో పోలీసులు సర్దిచెప్పారు. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మాత్యులు డాక్టర్ ఆదిమూలపు సురేష్ నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేసి పోలింగ్ సరళి గురించి నాయకులను అడిగి తెలుసుకున్నారు. మొత్తం మీద ఒంగోలు, నెల్లూరు, చిత్తూరు పట్టభద్రుల నియోజకవర్గంతో పాటు టీచర్స్ నియోజకవర్గానికి జరిగిన ఈ ఎన్నికలు సాధారణ ఎన్నికలను తలపించాయి. ఉదయం 8గంటలకే ఓటర్లు భారీ ఎత్తున పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. సాయంత్రం 4గంటలకే భారీ స్థాయిలో పోలింగ్ నమోదైంది. మార్కాపురం డివిజన్‌లో పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి 70.28శాతం, కనిగిరి రెవెన్యూ డివిజన్ పరిధిలో 67.91శాతం, ఒంగోలు డివిజన్‌లో 69.37శాతం పోలింగ్ నమోదైంది. 98పోలింగ్ కేంద్రాల్లో 56,928మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా 69.27శాతంగా నమోదైంది. టీచర్స్ నియోజకవర్గానికి జరిగిన ఎన్నికల్లో మార్కాపురం డివిజన్‌లో 93.71శాతం, కనిగిరి డివిజన్‌లో 93.72శాతం, ఒంగోలు డివిజన్‌లో 88.70శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం మీద ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించి 5,291 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా 91.40శాతం నమోదైంది. గతం ఎన్నడు లేని విధంగా ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు గరిష్ట స్థాయిలో పోలింగ్ నమోదైంది. జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్, జిల్లా ఎస్పీ మలికాగర్గ్ పర్యవేక్షణలో జరిగిన ఈ ఎన్నికలు చెదురుముదురు సంఘటనలు మినహా జిల్లా మొత్తంలో ప్రశాంతంగా ముగిశాయి. పోలింగ్ కేంద్రంలో వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కట్టుదిట్టమైన భద్రతల మధ్య జరిగిన ఈ ఎన్నికలు జిల్లా కేంద్రంలో తప్పా మిగతా ప్రాంతాల్లో స్వల్ప సంఘటనలు చోటు చేసుకున్నాయి. మొత్తం మీద ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. సాయంత్రం పోలింగ్ బాక్సులను ఆయా డివిజన్ కేంద్రానికి తరలించే ప్రక్రియకు అధికారులు సన్నాహకం చేస్తున్నారు.



## 17 నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలపై వేటు

### లైసెన్సులు రద్దు చేసిన రిజర్వ్ బ్యాంక్

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** దేశంలోని 17 నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు (ఎన్‌బిఎఫ్‌సి)కు చెందిన సర్టిఫికెట్ ఆఫ్ రిజిస్ట్రేషన్లను రద్దు చేస్తూ రిజర్వ్ బ్యాంక్ నిర్ణయం తీసుకుంది. రిజిస్ట్రేషన్లు రద్దు చేసిన 17 నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీల్లో ధన్‌బాద్ ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్, సూర్య వాణిజ్య అండ్ ఇన్వెస్ట్‌మెంట్ లిమిటెడ్, జైనెక్స్ ఇండియా లిమిటెడ్, జయమ్ వ్యాపార ప్రైవేట్ లిమిటెడ్, జేఎమ్ హోల్డింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి ప్రధాన కంపెనీలు సైతం ఉన్నాయి. ఆర్‌బిఐ చట్టం 1934లోని సెక్షన్ 45 ఐఏ (6) ద్వారా సంక్రమించిన అధికారాల మేరకు ఈ నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీల రిజిస్ట్రేషన్లను రద్దు చేసినట్లు స్పష్టం చేసింది. ఇటీవల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన పలు కోపరేటివ్ బ్యాంకులపై ఆంక్షలు, అపరాధరుసుం విధించింది. ఇప్పుడు నాన్ బ్యాకింగ్ సంస్థల అక్రమాలపై కొరడా ఝుళిపిస్తోంది. గత ఏడాది డిసెంబరు 13న మూడు నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు తమ సర్టిఫికెట్ ఆఫ్ రిజిస్ట్రేషన్లను రిజర్వ్ బ్యాంక్‌కు సరెండర్ చేశాయి. ఇప్పుడు మరో 17 కంపెనీల లైసెన్సులు రద్దు చేయడంతో అవి కూడా తమ రిజిస్ట్రేషన్లను సరెండర్ చేయాల్సి ఉంటుంది.

## బిఆర్ఎస్ కార్యక్రమాల సమన్వయంపై మంత్రి కెటిఆర్ దృష్టి

### జిల్లాల వారీగా ప్రత్యేకంగా పార్టీ ఇన్‌చార్జీల నియామకం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 13:** భారత రాష్ట్ర సమితి విస్తృతంగా చేపడుతున్న పార్టీ కార్యక్రమాలను సమన్వయం చేసేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తెలిపారు. పార్టీ శ్రేణులు అందరినీ ఏకం చేసేలా విస్తృతంగా చేపట్టనున్న ఆత్మీయ సమ్మేళనాలు, డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు, పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలు, నియోజకవర్గ ప్రతినిధుల సభ, బిఆర్ఎస్ విద్యార్థి విభాగం కార్యక్రమాలను రానున్న మూడు, నాలుగు నెలల పాటు పార్టీ విస్తృతంగా చేపట్టేందుకు నిర్ణయించింది. ఈ మేరకు వర్కింగ్ ప్రెసిడెంట్ ఒకరోజు ముందు పార్టీ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో ప్రత్యేకంగా టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి ఈ మేరకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమాలను అమలు చేసేందుకు ప్రత్యేకంగా పార్టీ తరఫున ఏర్పాటు చేసిన ఈ బృందం, జిల్లా అధ్యక్షులు, స్థానిక ఎమ్మెల్యేలతో ఆయా కార్యక్రమాల అమలును సమన్వయం చేస్తుందని తెలిపారు. ఈ మేరకు పార్టీ నియమించిన నాయకులు తమకు బాధ్యతలు తప్పజెప్పిన జిల్లాల మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలతో వెంటనే సమావేశమై పార్టీ కార్యక్రమాలకు సంబంధించిన కలిసి సమన్వయం చేసుకోవాలని సోమవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో కెటిఆర్ విజ్ఞప్తి చేశారు. పార్టీ కార్యక్రమాల సమన్వయం కోసం జిల్లాల ఇన్‌చార్జీల నియామక వివరాలు ఇలా ఉన్నాయి: వనపర్తి, జోగులాంబ గద్వాల-తక్కళ్ళపల్లి రవీందర్‌రావు(ఎమ్మెల్సీ), మేడ్చల్-పల్లా రాజేశ్వర్‌రెడ్డి(ఎమ్మెల్సీ), కరీంనగర్, రాజన్న సిరిసిల్ల-బస్వరాజు సారయ్య(ఎమ్మెల్సీ), నల్లగొండ-కడియం శ్రీహరి (ఎమ్మెల్సీ), వికారాబాద్-పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి(ఎమ్మెల్సీ), రంగారెడ్డి- ఎల్.రమణ(ఎమ్మెల్సీ), భద్రాద్రి కొత్తగూడెం-భానుప్రసాద్(ఎమ్మెల్సీ), సంగారెడ్డి-వెంకట్‌రామ్‌రెడ్డి(ఎమ్మెల్సీ), మెదక్-ఎగ్గే మల్లేశం(ఎమ్మెల్సీ), మహబూబ్‌నగర్, నారాయణపేట-కసిరెడ్డి నారాయణరెడ్డి(ఎమ్మెల్సీ), యాదాద్రి భువనగిరి-డాక్టర్ యాదవరెడ్డి(ఎమ్మెల్సీ), నాగర్‌కర్నూల్-పట్నం మహేందర్‌రెడ్డి(ఎమ్మెల్సీ), భూపాలపల్లి, ములుగు-అరికెల నర్సారెడ్డి(మాజీ ఎమ్మెల్సీ), సిద్దిపేట-బోడకుంట్ల వెంకటేశ్వర్లు (జనరల్ సెక్రటరీ), హనుమకొండ, వరంగల్-ఎంఎస్ ప్రభాకర్(ఎమ్మెల్సీ ,ప్రభుత్వ విప్), నిర్మల్, ఆదిలాబాద్-వి.గంగాధర్‌గౌడ్(ఎమ్మెల్సీ), మంచిర్యాల, కొమురంభీం ఆసిఫాబాద్-నారదాసు లక్ష్మణ్(మాజీ ఎమ్మెల్సీ), జనగామ- కోటిరెడ్డి(ఎమ్మెల్సీ), మహబూబాబాద్-పురాణం సతీష్(మాజీ ఎమ్మెల్సీ), కామారెడ్డి-దండె విఠల్ (ఎమ్మెల్సీ), నిజామాబాద్-బండ ప్రకాశ్(ఎమ్మెల్సీ), జగిత్యాల-కోలేటి దామోదర్(పార్టీ సెక్రటరీ), పెద్దపల్లి -ఎర్రోళ్ల శ్రీనివాస్(కార్పొరేషన్ చైర్మన్), హైదరాబాద్-డా.దాసోజు శ్రావణ్(సీనియర్ నాయకులు), ఖమ్మం-శేరి సుభాష్‌రెడ్డి(ఎమ్మెల్సీ), సూర్యపేట-మెట్టు శ్రీనివాస్(కార్పొరేషన్ చైర్మన్) నియమితులయ్యారు.

## గ్రామపంచాయతీ కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాలి

### కార్మికుల ఆత్మహత్యలను నివారించాలి

### ప్రభుత్వానికి రాష్ట్ర గ్రామపంచాయతీ ఎంప్లాయిూస్ అండ్ వర్కర్స్ యూనియన్ విజ్ఞప్తి

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని గ్రామపంచాయతీ కార్మికుల బకాయిలను వెంటనే చెల్లించాలని తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిూస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. బకాయిలు చెల్లించి కార్మికుల ఆత్మహత్యలను నివారించేలా చర్యలు తీసుకోవాలని యూనియన్ గౌరవాధ్యక్షులు పాలడగు భాస్కర్, రాష్ట్ర అధ్యక్షులు గ్యార పాండు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గత 4 నుంచి 7 నెలలుగా గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించకుండా బకాయిలు పెట్టారని అన్నారు. బకాయి వేతనాల కోసం అనేక ఆందోళనలు చేసినప్పటికీ ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో కార్మికులు భిక్షాటన చేసి జీవనం సాగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ నెల 12న కామారెడ్డి జిల్లా బీబీపేట పంచాయతీ కార్యాలయంలో కార్మికుడు కొంగరి బాబు ఫ్యాన్‌కి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. బకాయి వేతనాల చెల్లింపు కోసం సీఐటీయూ అధ్వర్యంలో 17 రోజులపాటు 350 కిలోమీటర్ల పాదయాత్ర కూడా నిర్వహించినట్టు తెలిపారు. వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా బకాయిగా ఉన్నా వేతనాలను చెల్లించాలని, ఆత్మహత్యలను నివారించాలన్నారు.

అలాగే ఆత్మహత్య చేసుకున్న కొంగరి బాబు కుటుంబానికి నష్టపరిహారం చెల్లించి, ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని పాలడుగు భాస్కర్ డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం రాజకీయ చదరంగంలో గ్రామ పంచాయతీ సిబ్బంది సమిధలౌతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని పంచాయతీరాజ్ సంస్థకు విడుదల చేయాల్సిన కేంద్ర ఫైనాన్స్ నిధులను విడుదల చేయకపోవడంతో గ్రామపంచాయతీ సిబ్బంది వేతనాలతోపాటు.. ఈజీఎస్ స్కీంలో పనిచేసే కూలీలకు సైతం బిల్లులు చెల్లించలేకపోతు న్నారని విమర్శించారు.

రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రతి నెల గ్రామపంచాయతీలకు చెల్లించాల్సిన స్టేట్ ఫైనాన్స్ నిధులను సైతం చెల్లించకపోగా.. ట్రెజరీలు చెల్లింపులపై ఫ్రీజింగ్ విధించడంతో వేతన బకాయిల సమస్య తీవ్రతరం అయిందన్నారు. రాజకీయ పార్టీల క్రీడలో గ్రామపంచాయతీ కార్మికులను బలి చేయొద్దని భాస్కర్ డిమాండ్ చేశారు.

## సిపిఐ, సిపిఎం ఐక్య ఉద్యమాలు

### ఏప్రిల్ 9న వామపక్షాల విస్తృతస్థాయి సమావేశం

### పాల్గొననున్న జాతీయ ప్రధాన కార్యదర్శులు

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో బీజేపీని ఎదగకుండా చేయడం కోసం.. అలాగే ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉభయ కమ్యూనిస్టు పార్టీలు ఐక్యంగా ముందుకు సాగాలని సీపీఐ, సీపీఎం నిర్ణయించాయి. ఈ నేపథ్యంలో సీపీఐ, సీపీఎం రాష్ట్ర నాయకుల సంయుక్త సమావేశం ఆదివారం సీపీఎం రాష్ట్ర కార్యాలయం ఎంబి భవన్‌లో జరిగింది. ఈ సమావేశంలో సీపీఐ తరపున రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చెరుపల్లి సీతా రాములు, జూలకంటి రంగారెడ్డి, జాన్ వెస్లీ, పోతినేని సుదర్శన్‌తో పాటు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, శ్రీనివాసరావు పాల్గొన్నారు. దేశంలో, రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులు కమ్యూనిస్టు ఉద్యమం ఎదుర్కొంటున్న సవాళ్లు, బాధ్యతల గురించి సమావేశంలో చర్చించినట్టు నాయకులు తెలిపారు. రాబోయే కాలంలో ఉభయ కమ్యూనిస్టు పార్టీలు మరింత ధృడంగా ఐక్యంగా వ్యవహరించాలని సమావేశం నిర్ణయించినట్టు చెప్పారు. మార్చి నెలలో సీపీఎం, ఏప్రిల్, మే నెలల్లో సీపీఐ అధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జరిగే ప్రచారోద్యమాలను జయప్రదం చేయాలని.. కేంద్ర పార్టీలు విడిగా పిలుపునిచ్చినప్పటికీ పరస్పరం సంఘీభావాలు, సహకారంతో రాష్ట్రంలో ఈ ఉద్యమం ద్వారా ప్రజల్లోకి చొచ్చుకుపోవాలని సమావేశం నిర్ణయించినట్టు నాయకులు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ వ్యతిరేక శక్తుల ఐక్యతకు కృషి చేస్తూ పొత్తులు, ఎత్తులలో ఉభయ కమ్యూనిస్టులు ఐక్యం గా వ్యవహ రించాలని సమా వేశంలో నిర్ణయించారు. ఉభయ పార్టీల శ్రేణులందరిలో ఉమ్మడి రాజకీయ అవగాహన, ఐక్య కార్యాచరణ స్ఫూర్తిని నింపేవిధంగా ఏప్రిల్ 9న హైదరాబాద్‌లో సీపీఎం, సీపీఐ పార్టీల మండల, జిల్లా, రాష్ట్రస్థాయి నాయకుల ఉమ్మడి సమావేశం నిర్వహించాలని.. ఈ సమావేశానికి పార్టీ అఃలభారత కార్యదర్శులు సీతారాం ఏచూరి, రాజాలతోపాటు కేంద్ర నాయకులు కె నారాయణ, బీవీ రాఘవులు పాల్గొంటారని పార్టీల నాయకులు తెలిపారు.

## క్రీడాభివృద్ధి కార్యక్రమాలపై సాట్స్ సమీక్షా సమావేశం

### హాజరైన చైర్మన్ ఆంజనేయగౌడ్, సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (సాట్స్) చేపడుతున్న వివిధ కార్యకలపాలపై సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎల్బీ స్టేడియంలోని అథారిటీ కాన్ఫరెన్స్ హాల్‌లో చైర్మన్ ఆంజనేయగౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి క్రీడా శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా ఇతర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రీడా ప్రాధికార సంస్థ పరిధిలో ఉన్న స్టేడియాలు వాటి నిర్వహణ, జిల్లా యువజన అభివృద్ధి, క్రీడా సంక్షేమ అధికారుల పనితీరు, జిల్లాల్లో చేపట్టాల్సిన క్రీడాభివృద్ధి కార్యక్రమాలు, స్పోర్ట్స్ స్కూళ్లు, అకాడమీలలో చేపట్టాల్సిన వివిధ కార్యక్రమాలు గురించి ఈ సమీక్షా సమావేశం చర్చించారు. అలాగే వచ్చే వేసవికాలంలో నిర్వహించాల్సిన క్రీడాశిక్షణ శిబిరాలు, క్రీడా శిక్షకులు, క్రీడాకారులకు కావాల్సిన వివిధ సదుపాయాల ఏర్పాట్లపై చర్చించి అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్లు సుజాత, ధనలక్ష్మి, అనురాధ, చంద్రారెడ్డి, స్టేడియం అడ్మినిస్టేటర్లు జి.రవీందర్, సుధాకర్‌రావు, వెంకటేశ్వర్‌రావు, గోకుల్, రవి, సత్యవాణి తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ మార్కెట్‌ల్లో రూ.5 భోజనం

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** తెలంగాణలోని వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో 5 రూపాయల భోజన సౌకర్యం కల్పించాలని సర్కార్ నిర్ణయించింది. దీనికి సంబంధించిన విధి విధానాలను త్వరలో ఖరారు చేయనుంది. తెలంగాణలో 192 ప్రధానమైన వ్యవసాయ మార్కెట్ యార్డులు, 87 ఉపయార్డులు ఉన్నాయి. వీటిలో వ్యవసాయ పంటల మార్కెటింగ్ సీజన్ సమయంలో ప్రతీ రోజూ దాదాపు 10 వేల మంది వస్తుంటారు. తమ పంటలు అమ్ముకునేందుకు రైతులు, వాటిని కొనుగోలు చేసేందుకు వ్యాపారులు వ్యవసాయ మార్కెట్ యార్డులకు వస్తుంటారు. అయితే ఈ యార్డుల్లో ఎక్కడా భోజన సౌకర్యాలు లేవు. ఈ నేపథ్యంలో రాయితీపై 5 రూపాయలకే భోజన సౌకర్యం కల్పించాలని మార్కెటింగ్ శాఖ ప్రతిపాదించింది.

## బిసి గురుకులాల్లో 6, 7,8 తరగతులు ఇంటర్, డిగ్రీల్లో సీట్లు ఖాళీ

### ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల అహ్వానం

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** తెలంగాణలోని వెనుకబడిన తరగతుల గురుకులాల్లో 6, 7, 8, ఇంటర్, డిగ్రీలో సీట్లు ఖాళీగా ఉన్నాయి. వీటి భర్తీకి ప్రవేశ పరీక్ష నిమిత్తం దరఖాస్తులను అహ్వానిస్తోంది. 6, 7, 8 తరగతుల్లో ప్రవేశానికి గాను దరఖాస్తు చేసుకునేందుకు ఏప్రిల్ 20 చివరి తేదీ కాగా, దీనికి సంబంధించిన ప్రవేశ పరీక్ష మే 10వ తేదీన నిర్వహించనున్నారు. అలాగే ఇంటర్, డిగ్రీలకు ఏప్రిల్ 16 గడువు తేదీ కాగా, ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 29న నిర్వహించాలని నిర్ణయించింది. అగస్టు 31 నాటికి అన్ని తరగతుల్లోనూ ప్రవేశాల ప్రక్రియను పూర్తి చేయనుంది.

## నేడు టిఎస్ సెట్ పరీక్ష

### సభ్య కార్యదర్శి మురళీ కృష్ణ

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** నేడు(మంగళవారం) రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ స్టేట్- స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్(టీఎస్-సెట్)-2023 పరీక్ష జరగనుంది. ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్‌లలో పరీక్షను నిర్వహించనున్నట్టు సెట్-2023 సభ్య కార్యదర్శి ప్రొఫెసర్ మురళీ కృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు.

ఉదయం 29 కేంద్రాల్లో 8185 మందికి.. మధ్యాహ్నం 30 కేంద్రాల్లో 8548 మందికి పరీక్షను నిర్వహించనున్నారు. రేపు(బుధవారం) ఉదయం 29 కేంద్రాల్లో 8458 మందికి.. మధ్యాహ్నం 29 కేంద్రాల్లో 8030 మందికి పరీక్షను నిర్వహించనున్నారు.

తరువాత ఈ నెల 17న ఉదయం 26 కేంద్రాల్లో 8449 మందికి.. మధ్యాహ్నం 27 కేంద్రాల్లో 8588 మందికి పరీక్షను నిర్వహించనున్నారు. ఉదయం సెషన్‌ను 9 గంటల నుంచి 12 గంటల వరకు.. మధ్యాహ్నం సెషన్‌ను 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నారు.

# బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ భారత్ కైవసం




## చివరిటెస్ట్ మ్యాచ్ డ్రా
## 2:1 తేడాతో భారత్ విజయం

**అహ్మదాబాద్:** బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీలో చివరి మ్యాచ్ డ్రాగా ముగియడంతో అప్పటికే అగ్రగామిగా ఉన్న టీమిండియా ట్రోఫీని గెలుచుకుంది. చివరి టెస్టు డ్రాగా ముగిసింది. 3/0తో ఐదోరోజు ఆట ప్రారంభించిన ఆస్ట్రేలియా చివరిరోజుఆటను 175/2 వద్ద ముగించింది. చివరి టెస్టు డ్రాగా ముగిసినప్పటికీ టీమిండియా 2:1 తేడాతో బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీని గెలుపొందింది. స్పిన్ ద్వయం అశ్విన్ జడేజా ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్‌గా నిలవగా విరాట్ కోహ్లీ ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు. 2017 నుంచి ఇప్పటివరకూ నాలుగు బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీలను టీమిండియా వరుసగా 2:1 తేడాతో గెలుచుకోవడం గమనార్హం. భారత్‌కు సొంత గడ్డపై వరుసగా 16వ టెస్టు సిరీస్ విజయం కావడం గమనార్హం. శ్రీలంకతోజరిగిన టెస్టులో న్యూజిలాండ్ విజయం సాధించడంతో రోహిత్‌సేన వరల్డ్‌టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరింది. జూన్ ఏడో తేదీ జరిగే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో ఆస్ట్రేలియాతో భారత్ తలపడనుంది. అహ్మదాబాద్ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో ఉస్మాన్ ఖవాజా 180, కామెరాన్‌గ్రీన్ 114 సెంచరీలు చేయడంతో ఆస్ట్రేలియా 480 పరుగులుచేసింది. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ 571 పరుగులకు ఆలౌట్ అయింది. శుభ్‌మన్‌గిల్ 128 సెంచరీచేయగా కోహ్లీ 186పరుగులుచేసి కొద్దిలో డబుల్ సెంచరీచేసే ఛాన్స్ కోల్పోయాడు. అక్షర్ పటేల్ 113 బంతుల్లో 79 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. నాలుగోరోజు మరికాసేపట్లో ముగుస్తుందనగా భారత్ ఆలౌట్ కావడంతో బ్యాటింగ్‌ప్రారంభించిన ఆసీస్ వికెట్ నష్టపోకుండా ఆరోజు ఆటను ముగించింది.

నైట్‌వాచ్‌మెన్‌గా క్రీజ్‌లోకి వచ్చిన కునేమాన్ ఆరుపరుగులుచేసి చివరిరోజు ఉదయాన్నే అశ్విన్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. ట్రావిస్ హెడ్ 90, మార్నస్ లబుషేన్ 213 బంతుల్లో 63 పరుగులుచేసి నాటౌట్‌గా కొనసాగాడు. రెండో వికెట్‌కు వీరు 139 పరుగులు జోడించారు. లబుషేన్ భారత బౌలర్లను తీవ్రంగా విసిగించాడు. చివరకు ఆస్ట్రేలియా స్కోరు 173/2 వద్ద మ్యాచ్ డ్రాగా ముగిసినట్లుప్రకటించారు. నాగ్‌పూర్‌వేదికగా జరిగిన తొలి టెస్టులో భారత్ ఇన్నింగ్స్ 132 పరుగుల తేడాతో విజయం సాధిం చింది. తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్ 177 పరుగులకు ఆలౌట్‌కాగా 400 పరుగులుచేసిన టీమిండియాకు 223 పరుగుల ఆధిక్యం లభించింది. రెండో ఇన్నింగ్స్‌లో ఆసీస్ 91పరుగులకే ఆలౌట్ అయింది. ఢిల్లీ వేదికగా జరిగిన రెండో టెస్ట్‌లో భారత్ ఆరువికెట్ల తేడాతో గెలిచింది. ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 263 పరుగులకు ఆలౌట్‌కాగా ఓదశలో 125 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయిన అక్షర్‌పటేల్ 74 పోరాటంతో 262 పరుగులకు ఆలౌట్ అయింది. రెండో ఇన్నింగ్స్‌లో జడేజా ఏడు వికెట్లతో చెలరేగడంతో ఆసీస్ 113 పరుగులకే ఆలౌట్ అయి భారత్ ఆరువికెట్ల తేడాతో గెలిచింది. ఇక ఇండోర్ వేదికగా జరిగిన మూడో టెస్టులో ఆసీస్ తొమ్మిది వికెట్ల తేడాతో విజయంసాధించింది. మొదటి ఇన్నింగ్స్‌లో భారత్ 109 పరుగులకే ఆలౌట్ అయింది. బదులుగా ఆస్ట్రేలియా 197 పరుగులుచేసింది. సెకండ్ ఇన్నింగ్స్‌లో టీమిండియా 163 పరుగులే చేయగా 78/1తో ఆసీస్ తొమ్మిది వికెట్ల తేడాతో విజయం సాధించింది. రెండో ఇన్నింగ్స్‌లో లియాన్ ఏకంగా ఎనిమిది వికెట్లు తీసాడు.




## రెండోసారి ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు భారత్

**న్యూఢిల్లీ:** రెండోసారి వరుసగా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌ఫైనల్‌చేరిన తొలి జట్టుగా భారత్ చరిత్రసృష్టించింది. క్రైస్ట్‌చర్చ్ వేదికగా శ్రీలంకతో జరిగిన టెస్టులోన్యూజిలాండ్ థ్రిల్లింగ్‌విక్టరీ అందుకోగానే టీమిండియా అనుకోకుండా డబ్ల్యుటిసి ఫైనల్‌కు అర్హత సాధించింది. గత సైకిల్‌లోనూ డబ్ల్యుటిసి ఫైనల్‌కు చేరిన భారత్ తుదిసమరంలో న్యూజిలాండ్‌చేతిలో ఓడింది. ఇపుడు అదే న్యూజిలాండ్ సాయంతో వరుసగా రెండోసారి టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో అదృష్టం పరీక్షించుకోనుంది. రెండోసారి భారత్ డబ్ల్యుటిసి ఫైనల్‌కు చేరడానికి అనేక సమీకరణాలుకలిసి వచ్చాయి. గత ఏడాదిచివరిలో పాకిస్థాన్ గడ్డపై ఇంగ్లండ్ టెస్టుసిరీస్‌ను క్వీన్‌స్వీప్ చేయడంతోపాటు భారత పర్యటనకు రావడానికిముందు ఆస్ట్రేలియా తమ సొంత గడ్డపై దక్షిణాఫ్రికాను కూడా ఓటమి పాలుచేయడం టీమిండియాకు కలిసి వచ్చింది. బంగ్లాదేశ్‌తోజరిగిన ఏకైక టెస్టులో గెలిచిన భారత్ బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియాలపై కచ్చితంగా గెలిస్తేనే డబ్ల్యుటిసికి అర్హత సాధించే విధంగా ఉంది. తొలిరెండు టెస్టుల్లో ఆస్ట్రేలియాను ఓడించిన రోహిత్‌సేన డబ్ల్యుటిసి ఫైనల్‌దిశగాముందడుగు వేసింది కానీ ఇండోర్‌టెస్టులో ఆస్ట్రేలియా గెలిచింది. అప్పటికే దక్షిణాఫ్రికా రేసునుంచి దాదాపు విరమించగా శ్రీలంకమాత్రమే ఫైనల్‌రేసులో ఉంది. శ్రీలంక డబ్ల్యుటిసి ఫైనల్‌చేరాలంటేన్యూజిలాండ్‌ను ఓడించాలి. కానీ తొలిటెస్టులో న్యూజిలాండ్ గెలవడంతో భారత్‌కు అడ్డంకులు తొలగిపోయాయి. జూన్ ఏడో తేదీ లండన్‌లోని ఓవల్ వేదికగా భారత్ ఆస్ట్రేలియా మధ్య డబ్ల్యుటిసి జరుగుతుంది. 2021లో తొలిసారి జరిగిన ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో న్యూజిలాండ్‌చేతుల్లో ఓడిన భారత్‌ముందు ఇపుడు మరోసారి ఐసిసిట్రోఫీని గెలుచుకునే అవకాశం ఉంది. 2003 వన్డే వరల్డ్‌కప్ ఫైనల్ తర్వాత భారత్ ఆస్ట్రేలియా ఐసిసి ఫైనల్‌లో తలపడనుండటం ఇదే తొలిసారి.

## చివరి బంతికి కివీస్‌ను గెలిపించిన కేన్‌విలియమ్సన్!

**క్రైస్ట్‌చర్చ్:** శ్రీలంకతోజరిగిన తొలిటెస్టులో న్యూజిలాండ్ నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించడంతో అహ్మదాబాద్‌టెస్టు విక్టరీతో సంబంధం లేకుండానే భారత్‌ప్రపంచ టెస్టుఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరింది. ఐదోరోజు న్యూజిలాండ్ విజయానికి 257 పరుగులు అవసరం కాగా శ్రీలంక విజయానికి తొమ్మిది వికెట్లదూరంలో నిలిచింది. కేన్ విలియమ్సన్ అజేయ సెంచరీకి డారెల్‌మిచెల్ 81 పరుగులతో తోడు కావడంతో కివీస్ విజయం సాధించింది. ముందు బ్యాటింగ్‌చేసిన ఎలంక 355 పరుగులకు ఆలౌట్ అయింది. కెప్టెన్ కుణరత్నే 50, కుశాల్‌మెండిస్ 87, అర్ధసెంచరీలుచేసారు. మాథ్యూస్ 47, ధనుంజయ డిసిల్వా 46 పరుగులతో రాణించారు. బదులుగా న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 373 పరుగులుచేసింది. కివీస్ ఓదశలో 260 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయింది. కానీ డారెల్‌మిచెల్ 102, మ్యాట్‌హెన్రీ 72పరుగులతోరాణించడంతో శ్రీలంకపై తొలి ఇన్నింగ్స్‌లో ఆధిక్యం సాధించారు. మాథ్యూస్ సెంచరీతో శ్రీలంక రెండో ఇన్నింగ్స్‌లో 302 పరుగులకు ఆలౌట్ అయింది. నాలుగోరోజు ఆటముగిసేసమయానికి డెవాన్ కాన్వే వికెట్ కోల్పోయి 28/1వద్ద ఆటముగించింది. ఐదోరోజు ఉదయం లాథమ్ 24, నికొలస్ 20 వికెట్లనుకోల్పోయిన కివీస్ 90 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లోపడింది. ఈదశలో కేన్ విలియమ్సన్ 194 బంతుల్లో 121పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచారు. డారెల్‌మిచెల్ 86బంతుల్లో 81 పరుగులుచేసి న్యూజిలాండ్‌నుఆదుకున్నారు. వర్షం కారణంగా మ్యాచ్‌కు కాసేపు అంతరాయం కలిగింది. మ్యాచ్ తిరిగిప్రారంభం అయ్యాక కేన్, మిచెల్ శ్రీలంక బౌలర్లతో ఆడుకున్నారు. జట్టుస్కోరు 266 పరుగులవద్ద ఆరోవికెట్‌గా మిచెల్ ఔట్ అయ్యాడు. ఓ ఎండ్‌లో వికెట్లుపడుతున్నా మరోఎండ్‌లోనిలిచిన విలియన్సన్ కివీస్‌ను రెండువికెట్ల తేడాతో గెలిపించాడు.

## డబ్ల్యుటిసి ఫైనల్‌కు రోహిత్‌ప్లాన్!



**అహ్మదాబాద్:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియాను ఓడించిన టీమిండియా సిరీస్ గెలవడంతోపాటు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు అర్హతసాధించింది. జూన్‌ఏడో తేదీ లండన్‌వేదికగా భారత్ ఆస్ట్రేలియాలమధ్య ప్రపంచ టెస్ట్‌ఫైనల్స్ జరుగుతుంది. ఈలోపే ఇరుజట్లమధ్య వన్డేసిరీస్‌తోపాటు ఐపిఎల్‌జరుగుతుంది. ఐపిఎల్ ఫైనల్‌ముగిసిన తొమ్మిదిరోజులకే భారత ఆటగాల్లు డబ్ల్యుటిసి ఫైనల్‌లో ఆసీస్‌తో తలపడాల్సి ఉంది. వేర్వేరు ఫ్రాంచైజీల తరపున ఆడుతున్న ఆటగాళ్లు అంతాకలిసి ఓచోట చేరి లండన్ వెళ్లడం, బలమైన ఆస్ట్రేలియా జట్టును ఓడించడం అంత తేలికేమీ కాదు. టీమిండియా హెడ్‌కోచ్ రాహుల్‌ద్రావిడ్‌సైతం ఇదే అన్నాడు. కానీ డబ్ల్యుటిసి ఫైనల్‌కోసం ఆటగాళ్ల సన్నద్ధతను పెంచడంకోసం కెప్టెన్‌రోహిత్ ఓప్లాన్ వేసాడు. ఐపిఎల్‌లో పది ఫ్రాంచైజీలు ఆడుతున్నాయని,మే 21నాటికి ఆరుజట్లు ప్లే ఆఫ్‌రేసునుంచి విరమిస్తాయని,ప్లేఆఫ్స్ చేరలేని జట్లకు ఆటగాల్లను త్వరగా లండన్ విమానం ఎక్కించి అక్కడిపరిస్థితులను అలవాటుపడేలాచూస్తామని అక్కడ వాళ్లు వీలనంతగా ఎక్కువ ప్రాక్టీస్‌చేసేలాచూస్తామని అహ్మదబాద్ టెస్టుముగిసిన అనంతరం రోహిత్‌శర్మ అన్నాడు. అయితేప్రాక్టికల్‌గా అమలుచేయలేమని చెపుతున్నారు. ముంబయి జట్టులో రోహిత్, బుమ్రా, ఆర్సీబీలో కోహ్లీసిరాజ్, చెన్నైలో జడేజా,రాజస్థాన్‌రాయల్స్‌లో అశ్విన్ గుజరాత్ టైటాన్స్‌లో శుభ్‌మన్‌గిల్, లక్నోలో కెఎల్‌రాహుల్ ఇలా వేరువేరు ఫ్రాంచైజీలకు ఆడుతున్నారు. ఐపిఎల్‌తోపాటు ఐసిసిట్రోఫీ గెలవడంకూడా ప్రతిష్టాత్మకమే టీమిండియాకు తొలిప్రాధాన్యంయిచ్చి డబ్ల్యుటిసికి ఎంపికయని ఆటగాళ్లంతా ఐపిఎల్‌ను పక్కనపెట్టి ముందుగానే లండన్ విమానం ఎక్కడం మంచిదనిక్రికెట్ పండితులు చెపుతున్నారు. అటు ఐపిఎల్, ఇటు డబ్ల్యుటిసి ఫైనల్ బిసిసిఐ ముందు పెద్ద సవాలే. ఎలా డీల్‌చేస్తారో చూడాలి. మొదటిసారి ఫైనల్‌లో ఓడినా లక్కీగా రెండోసారి ఫైనల్‌లో తలపడే అవకాశాన్ని బిసిసిఐ రెండు చేతులా ఒడిసిపట్టుకోవాల్సిందే.


## అఫ్ఘాన్‌తో టి20 సిరీస్‌కు పాక్ కెప్టెన్ షాదాబ్ !




**కరాచి:** పాకిస్థాన్ జట్టుకు కొత్త కెప్టెన్ వచ్చాడు. అఫ్ఘనిస్తాన్‌తోజరిగే టి20 సిరీస్‌కోసం పాక్‌జట్టు కీలక ఆటగాళ్లకు విశ్రాంతికల్పించడంతో కొత్త కెప్టెన్‌ను ఎంపికచేసింది. గత రెండేల్లుగా పరిమిత ఓవర్లలో క్రికెట్‌లోవైస్‌కెప్టెన్‌గా కొనసాగుతున్న ఆల్‌రౌండర్ షాదాబ్‌ఖాన్‌కు పిసిబి కెప్టెన్సీ పగ్గాలు అప్పగించింది. ఈనెల 24న ప్రారంభం కానున్న మూడు టి20 సిరీస్‌లో ఆతడి నాయకత్వంలోనే పాక్‌జట్టు బరిలోకి దిగనుంది. రెగ్యులర్‌కెప్టెన్ బాబర్ ఆజమ్ ఓపెనర్ ఫకార్ జమాన్‌పేసర్లు హారిస్ రవూఫ్ షాహీన్ అఫ్రదిఈలతోపాటు వికెట్‌కీపర్ బ్యాటర్ మహ్మద్‌రిజ్వాన్‌కు పాకిస్థాన్‌మేనేజ్‌మెంట్‌విశ్రాంతి కల్పించింది. 2024 టి20 ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని ఆటగాళ్లపై పనిభారం తగ్గించడానికి కొత్త ఆటగాళ్లనుపరీక్షించడానికి పిసిబి ఈ నిర్ణయం తీసుకుంది. ఆసిఫ్ ఆలీ, హైదర్ ఆలీ, మహ్మద్ హస్నైన్, ఖుష్దిల్‌షా లాంటి ఆటగాళ్ల పాక్ జట్టులో చోటు దక్కించుకోలేకపోయారు. గత ఏడాది చిరవిలో ఆసీస్ గడ్డపై జరిగిన టి20 ప్రపంచకప్‌లో పేలవమైన ఫామ్ రావడంతో పిసిబి వీరిపై వేటువేసింది. ఈ నలుగురి స్థానంలో ఆన్‌క్యాప్డ్ ఆటగాల్లు ఇహ్సనుల్లా సయిమ్ ఆయుబ్ తయ్యాబ్ తాహిర్ జమాన్‌ఖాన్‌లను 15 మంద ఇసభ్యులున్న జట్టులోకి తీసుకుంది. అబ్దుల్లా షఫీక్, ఆజమ్‌ఖాన్,ఫహీమ్ అష్రాఫ్, ఇమాద్ వసీమ్‌లకు సైతం పిలుపునిచ్చింది. అఫ్ఘనిస్తాన్‌తో టి20 సిరీస్‌కె షాహీన్‌అఫ్రిదిని కెప్టెన్‌గా ఎంపికచేయాలని పిసిబి భావించింది. అయితేచివరకు షాదాబ్‌ఖాన్‌పేరును కెప్టెన్‌గా తెరపైకి తెచ్చారు. పూర్తిఫిట్‌గా ఉన్న బాబర్‌కు విశ్రాంతికల్పించి వేలిగాయంతో ఇబ్బందిపడుతున్న షాదాబ్‌ఖాన్‌ఖు కెప్టెన్ చేయడం ఏంటని పాకిస్థానీ నెటిజన్లు దుమ్మెత్తిపోస్తున్నారు. ఇక పాక్‌జట్టులోకెప్టెన్ షాదాబ్‌ఖాన్‌తోపాటు అబ్దుల్లా షఫీక్, ఆజమ్‌ఖాన్,ఫహీమ్ అస్రాఫ్, ఇఫ్తికార్ అహ్మద్, ఇహ్సనుల్లాహ్, ఇమాద్ వసీమ్, మహ్మద్ హ్యారిస్, మహ్మద్‌నవాజ్ మహ్మద్ వసీం జూనియర్, నసీమ్‌షా, జమాన్‌ఖాన్, తయ్యాబ్ తాహిర్, షాన్ మసూద్, నయిమ్ ఆయూబ్‌లు ఉంటారు.

## బంగారం ధరలు పైపైకి

**ముంబై, మార్చి 13:** బంగారం ధరలు మళ్లీ పెరుగుతున్నాయి. వరుసగా నాలుగు రోజులుగా బంగారం ధరలు పెరిగాయి. నాలుగు రోజుల్లో దాదాపు రూ.1500కుపైనే పెరిగింది. సోమవారం హైదరాబాద్‌లో బంగారం ధరలు చూస్తే ఆభరణాల తయారీకి ఉపయోగించే బంగారం 10 గ్రాముల ధర రూ.290 పెరిగి రూ.52,160 నుంచి రూ.51,450 ధరలకు చేరుకుంది. ఇక గతవారం స్వచ్ఛమైన బంగారం ధర రూ.56వేలలోపు ఉండగా, ఇప్పుడు రూ.57 వేల మార్క్ దాటేసింది. హైదరాబాద్‌లో స్వచ్ఛమైన బంగారం ధర 10 గ్రాముల ధర రూ.330 పెరిగి రూ.56,890 నుంచి రూ.57,220 ధరకు చేరుకుంది. మరోవైపు వెండి ధర కూడా రూ.800 పెరిగి రూ.69,500లుగా ఉంది. గత మూడు రోజుల్లో కిలో వెండిపై రూ.2,200 ధర పెరిగింది. మార్చి 10 నుంచి మార్చి 13 వరకు 22



క్యారెట్ల గోల్డ్ ధర రూ.1,550 పెరగ్గా, 24 క్యారెట్ల ధర రూ.1,690 పెరిగింది. మల్టీ కమోడిటీ ఎక్ఛేంజ్‌లో కూడా బంగారం, వెండి ధరలు భారీగాపెరిగాయి. గోల్డ్ 2023 ఏప్రిల్‌ఫ్యూచర్స్ 0.79శాతం అంటే రూ.445 పెరిగి రూ.56,595 వద్ద ట్రేడవుతోంది. ఎంసిఎక్స్‌లో సిల్వర్ 2023మే ఫ్యూచర్స్ 1.03శాతం అంటే రూ.645 పెరిగి రూ.63,535 వద్ద ట్రేడవుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో కూడా బంగారం ధర భారీగా పెరిగింది. ప్రస్తుతం ఔన్స్ బంగారం ధర 1,880.20 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో వెండి ధర స్వల్పంగా పెరిగింది. ఔన్స్ సిల్వర్ ధర 21.00 డాలర్ల దిగువలోనేఉంది. ప్రస్తుతం 20.82 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## యుఎస్ సిగ్నేచర్ బ్యాంకు క్లోజ్

**వాషింగ్టన్, మార్చి 13:** సిలికాన్ వ్యాలీ బ్యాంకు ఉదంతం ఇంకాప్రకంపనలు సృష్టిస్తుండగానే, అమెరికాలో మరో బ్యాంకు మూతపడింది. క్రిప్టో పరిశ్రమతో ఎక్కువగా సంబంధాలున్న సిగ్నేచర్ బ్యాంకును మూసివేస్తున్నట్లు అక్కడి నియంత్రణ సంస్థలు ఆదివారం సాయంత్రం ప్రకటించాయి. కేవలం రెండురోజుల వ్యవధిలోనే అమెరికాలో ఇలా కీలక బ్యాంకులు మూతపడడంతో బ్యాంకింగ్ రంగంలో తీవ్ర ఆందోళన వ్యక్తమవు తోంది. సిగ్నేచర్ బ్యాంకును 'ది ఫెడరల్ డిపాజిట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎఫ్‌డిఐసి)' తన నియంత్రణలోకి తీసుకుంది. సిగ్నేచర్‌కు గత యేడాది ముగిసే నాటికి 110.36 బిలియన్‌డాలర్ల ఆస్తులు, 88.59 బిలియన్ డాలర్ల డిపాజిట్లున్నాయి. అయితే ప్రస్తుతం బ్యాంకు డిపాజిటర్లు తమ నిధులను ఉపసంహరించు కునేందుకు అనుమతి ఉంటుందని ఎఫ్‌డిఐసి పేర్కొంది. అందుకోసం తాత్కాలికంగా ఓ 'బ్రిడ్జ్ బ్యాంకు'ను ఏర్పాటు చేశామని తెలిపింది. దీని ద్వారా సిగ్నేచర్ కస్టమర్లు, డిపాజిటర్లు తమ నిధులకు యాక్సెస్ పొందవచ్చని పేర్కొంది. ఈ తాత్కాలిక బ్యాంకు గ్రెగ్ కార్మికేల్ అనే బ్యాంకింగ్ నిపుణుడిని సిఇఒగా నియమించింది. సిగ్నేచర్ బ్యాంకు న్యూయార్క్ కేంద్రంగా పనిచేస్తున్న ఓ వాణిజ్య బ్యాంకు. స్థిరాస్తి, డిజిటల్ అసెట్స్ బ్యాంకింగ్ సహా మొత్తం తొమ్మిది విభాగాల్లో ఈ బ్యాంకు సేవలందిస్తోంది. గత యేడాది సెప్టెంబరు నాటికి ఈ బ్యాంకు డిపాజిట్లలో మూడో వంతు క్రిప్టో రంగం నుంచి వచ్చినవే. అయితే తమ క్రిప్టో ఆధారిత డిపాజిట్లను త్వరలోనే 8 బిలియన్ డాలర్లకు కుదించుకుంటామని డిసెంబరులో బ్యాంకు ప్రకటించింది. మరోవైపు తమ సిఇఒ జోసెఫ్ డీపావోలో సీనియర్ సలహాదారుగా మారనున్నారని ఫిబ్రవరిలోనే తెలిపింది. ఆయన స్థానంలో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఎరిక్ హోవెల్ బాధ్యతలు స్వీకరిస్తారని పేర్కొంది. బ్యాంకు ప్రారంభమైన 2001 నుంచి డీపావోలో సిఇఒ, అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు. ఎస్‌విబి, సిగ్నేచర్ బ్యాంకు పతనానికి కారణమైన వారిపై కచ్చితంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రకటించారు. అలాగే డిపాజిట్లు సురక్షితంగా ఉంటాయని హామీ ఇచ్చారు. ఉద్యోగులు, చిన్న వ్యాపారులు, పన్ను చెల్లింపుదారులు సహా మొత్తం ఆర్థిక వ్యవస్థను రక్షించేలా నియంత్రణ సంస్థలు ఒక పరిష్కారాన్ని కనుగొన్నాయని, అందుకు తాను హర్షిస్తున్నానని తెలిపారు.




## వాణిజ్యం

### స్టాక్‌సూచీలపై ఎస్వీబి ఎఫెక్ట్
### బ్యాంకు సూచీలు భారీ పతనం

**ముంబై, మార్చి 13:** దేశీయ స్టాక్ మార్కెట్లలో సూచీలు సోమవారం భారీ నష్టాలు మూటగట్టుకున్నాయి. మూడోరోజు కూడా మార్కెట్లు నష్టాల్లోనే ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూల సంకేతాల్లో సూచీలు లాభాలతో ట్రేడింగ్ ప్రారంభించిన కొద్దిసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. మార్కెట్ల సమయం గడిచేకొద్దీ దిగజారుతూనే ఉన్నాయి. ఇంట్రాడే గరిష్టాల నుంచి సెన్సెక్స్ ఏకంగా 1200 పాయింట్లకుపైగా నష్టపోయింది. నిఫ్టీ ఫిబ్రవరి నెల కనిష్టం కంటే కిందకు దిగజారింది. సిలికాన్‌వ్యాలీ బ్యాంక్ పతనం, సిగ్నేచర్ బ్యాంక్ మూసివేతతో ప్రపంచ మార్కెట్ల సెంటిమెంట్ బలహీనపడింది. ఈ సంక్షోభం తీవ్రత ఇంకా ఏస్థాయిలో ఉంటుందోనన్న అందోళనలున్నాయి. సెన్సెక్స్ 59.033.77వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో 58,094.55 వద్ద కనిష్టాన్ని నమోదుచేసింది. చివరకు 897.28 పాయింట్ల నష్టంతో 58,237.85 వద్దస్థిరపడితే నిఫ్టీ 17,421.90 వద్దప్రారంభం అయి 17,113.45 వద్ద కనిష్టానికి చేరింది. చివరకు 258.60 పాయింట్లు నష్టపోయి 17,154.30 వద్ద ముగిసింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువలు 82.11 రూపాయల వద్ద నిలిచింది. సెన్సెక్స్‌లో టెక్ మహీంద్రా మినహా అన్ని షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఇండస్ ఇండ్ బ్యాంక్, ఎస్‌బిఐ, టాటామోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్, యాక్సిస్ బ్యాంకు, ఇన్ఫోసిస్ అల్ట్రాటెక్ సిమెంట్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు ఎక్కువ నష్టపోయాయి. బ్యాంకు నిఫ్టీ సుమారుగా 850 పాయింట్లు నష్టపోయింది. ఇండస్ ఇండ్ బ్యాంకు 7.33శాతం, ఎస్‌బిఐ 3.15శాతం, యాక్సిస్ బ్యాంకు 2.11 శాతం నష్టపోయాయి. సిఎస్ ఇండస్ట్రియల్ సర్వీసెస్‌లో వాటాను కొనుగోలు చేసేందుకు ఎల్గీ ఎక్విప్‌మెంట్స్ అమెరికా యూనిట్ ఒప్పందం కుదుర్చుకుంది. దీనితో ఎల్గీ షేరు 1.81శాతం లాభపడి 477.50 వద్ద ముగిసింది. అదానీగ్రూప్‌లోని పది కంపెనీల్లో ఐదు షేర్లు ఎగువకు చేరాయి. మిగిలినవన్నీ నష్టపోయాయి. బలహీన మార్కెట్‌లోనూ అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీ పవర్, అదానీ టోటల్‌గ్యాస్, అదానీ ట్రాన్స్‌మిషన్ అప్పర్ సర్క్యూట్‌ని తాకడం గమనార్హం. అదానీ ఎంటర్‌ప్రైజెస్ 1.49శాతం నష్టపోయింది. రిలయన్స్ షేర్లు ఇంట్రాడేలో 1.8శాతం నష్టపోయి 2281వద్ద 52 వారాల కనిష్టానికి చేరింది. చివరకు 1.65శాతం నష్టపోయింది.

## ఎస్ బ్యాంకు షేర్లు పతనం




**ముంబై, మార్చి 13:** ఎస్ బ్యాంకు షేర్లు సోమవారం నష్టాల్లో కొనసాగాయి. ఉదయం దాదాపు 12శాతం క్షీణించి రూ.14.40 వద్ద ఇంట్రాడే కనిష్టానికి చేరింది. కొనుగోళ్ల మద్దతుతో తర్వాత కనిష్టాల నుంచి పుంజుకుంది. ఇంట్రాడేలో 3.94శాతం క్షీణించి రూ.15.85 వద్ద ట్రేడయింది. ఆర్‌బిఐవిధించిన మూడేళ్ల లాకిన్ గడువు సోమ వారం ముగియనుంది. దీంతో వ్యక్తిగత ఇన్వెస్టర్లతో పాటు ఎక్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ల నుంచి ఎస్ బ్యాంకు షేర్లకు అమ్మకాలు వెల్లువెత్తొచ్చని విశ్లేషకులు అంచనా వేశారు. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా నేతృత్వంలోని 9 బ్యాంకుల కన్సార్టియం 2020 మార్చిలో ఎస్ బ్యాంకులో సుమారు 49శాతం వాటాను కొనుగోలు చేసింది. రూ.2 ముఖ విలువ కలిగిన ఒక్కో షేరును రూ.8 ప్రీమియంతో కలిపి రూ.10కి కొనుగోలు చేసింది. ఆర్‌బిఐ ఉద్దీపన ప్రణాళికలో భాగంగా, ఈ వాటా కొనుగోలుకు ఎస్‌బిఐ ముందుకొచ్చిన విషయం విదితమే. ఎక్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్లు కూడా ఈ షేర్లను విక్రయించే అవకాశం ఉన్నట్లు సమాచారం. మొత్తం మీద రిటైల్, హెచ్‌ఎన్‌ఐలు, ఎన్‌ఆర్‌ఐలు వంటి వ్యక్తిగత ఇన్వెస్టర్ల వద్ద 135 కోట్ల ఎస్ బ్యాంకు షేర్లు లాకిన్ గడువులో ఉన్నాయి. మరో 6.7 కోట్ల షేర్లు ఈటిఎఫ్‌ల వద్ద ఉన్నాయి.

## జనరల్ మోటార్స్‌తో హ్యుండాయ్ డీల్

**న్యూఢిల్లీ, మార్చి 13:** మహారాష్ట్రలో ఉన్న తలెగావ్‌లోని జనరల్ మోటార్స్ తయారీ కేంద్రాన్ని కొనుగోలు చేసేందుకు 'టర్మ్ షీట్'పై సంతకం చేసినట్లు హ్యుండాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ సోమవారం ప్రకటించింది. భూమి, భవనాలు, యంత్రాలు, ఇతర సామగ్రి కొనుగోలు ఒప్పందంలో ఉన్నట్లు వెల్లడించింది. ఈ ఒప్పందం విలువ ఎంత అనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. ఈ ఒప్పందం ఇంకా ప్రాథమిక దశ మాత్రమేనని పేర్కొంది. నియంత్రణా సంస్థల అనుమతికి ముందే ఇంకా కొన్ని అంశాలపై స్పష్టత రావాల్సి ఉందని తెలిపింది. అవన్నీ ఖరారైతేనే కొనుగోలు ప్రక్రియ పూర్తవుతుందని స్పష్టం చేసింది. హ్యుండాయ్ మోటార్ ఇండియా గత 26యేళ్లుగా చెన్నై ప్లాంట్‌లోనే



వాహనాల తయారీ చేపడుతోంది. ఆ ప్లాంట్ వార్షిక సామర్థ్యం 7.50 లక్షల యూనిట్లు. గిరాకీ పెరుగుతున్న నేపథ్యంలో తయారీ సామర్థ్యాన్ని కూడా పెంచుకోవాలని కంపెనీ భావిస్తోంది. పైగా హ్యుండాయ్ మోటార్ కార్పొరేషన్‌కు హెచ్‌ఎంఐఎల్ ప్రధాన ఎగుమతి వనరుగా ఉంది. ప్రస్తుతం ఇక్కడి నుంచే ఆఫ్రికా, పశ్చిమాసియా, లాటిన్ అమెరికా, ఆస్ట్రేలియా, ఆసియా-పసిఫిక్ ప్రాంతాలకు వాహనాలు ఎగుమతి అవుతున్నాయి.

## టాప్‌గేర్‌లో బాలెనో సేల్స్

**ముంబై, మార్చి 13:** భారతదేశంలో అతిపెద్ద కార్ల తయారీ సంస్థ 'మారుతి సుజుకి' గత నెలలో మంచి అమ్మకాలను సాధించింది. అమ్మకాలపరంగా కంపెనీ 2022 ఫిబ్రవరి కంటే 10శాతం పెరుగుదలను నమోదు చేసింది. మారుతి సుజుకీ అమ్మకాల్లో బాలెనో 18,592 యూనిట్లను విక్రయించి క్రితం యేడాది ఇదే నెలకంటే 47.91 శాతం వృద్ధిని నమోదుచేసింది. 2022 ఫిబ్రవరిలో దీని అమ్మకాలు 12,570 యూనిట్లు. తర్వాత వరుసలో 18,114 యూనిట్ల అమ్మకాలతో స్విఫ్ట్ నిలిచింది. అయితే స్విఫ్ట్ అమ్మకాలు మునుపటి సంవత్సరం కంటే 4.11శాతం తగ్గాయి. 56.82శాతం పెరుగుదలతో మారుతి ఆల్టో మూడవ స్థానంలో నిలిచింది. ఆల్టో అమ్మకాలు గత నెలలో 18,114 యూనిట్లు. వ్యాగన్-ఆర్ అమ్మకాలు 16,889 యూనిట్లు కాగా, డిజైర్ సేల్స్ 16,798 యూనిట్లతో ఐదవ స్థానంలో నిలిచింది. డిజైర్ అమ్మకాలు 2022లో 3.67శాతం తగ్గాయి. బ్రెజ్జా, ఈకో అమ్మకాలు వరుసగా 15,787, 11,352 యూనిట్లు. ఈ యేడాది దేశీయ మార్కెట్లో విడుదలైన గ్రాండ్ విటారా ఏకంగా 9,183 యూనిట్ల అమ్మకాలతో టాప్10లో ఒకటిగా నిలిచింది. ఎర్టిగా, ఇగ్నిస్ రెండూ 6,472 యూనిట్లు, 4,749యూనిట్లను విక్రయించి తొమ్మిది, పదవ స్థానాల్లో నిలిచాయి. ఎస్‌విబి, సిగ్నేచర్ బ్యాంకు పతనానికి కారణమైన వారిపై కచ్చితంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రకటించారు. అలాగే డిపాజిట్లు సురక్షితంగా ఉంటాయని హామీ ఇచ్చారు. ఉద్యోగులు, చిన్నవ్యాపారాలు, పన్నుచెల్లింపుదారులు మొత్తం ఆర్థికవ్యవస్థను రక్షించేలానియంత్రణ సంస్థలు ఒక పరిష్కారాన్ని కనుగొన్నాయని, అందుకు తాను హర్షిస్తున్నానని తెలిపారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.